ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

21-8-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 202, పేజీలు : 10+6 వెల : 6.50


## రష్యా 'లూనా' చంద్రయానం విఫలం

## పాక్ బస్సు ప్రమాదంలో 18 మంది దుర్మరణం

5లో

## కాంగ్రెస్ 'ఎన్నికల' ప్రక్షాళన



- 89 మందితో కొత్త సిడబ్ల్యుసిని ప్రకటించిన ఖర్గే
- 'జి-23'లోని శశిథరూర్, ఆనంద్‌శర్మ, ముకుల్ వాస్నిక్‌కూ చోటు
- జనరల్ జాబితాలో ఏపి నుంచి రఘువీరా ఒక్కరే
- ప్రత్యేక ఆహ్వానితుల్లో దామోదర రాజనర్సింహ, వంశీచందర్ రెడ్డి

**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 20:** ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింతగా పటిష్ఠం అయ్యే ప్రణాళికలు అమలుచేస్తోంది. ఇప్పటి వరకూ కాంగ్రెస్‌లో అత్యంత నిర్ణాయక కమిటీగాను, కీలక విభాగంగాను ఉన్న వర్కింగ్ కమిటీని ఏర్పాటుచేస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే జాబితాను విడుదలచేసారు. ఆదివారం పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కెసివేణు గోపాల్ మొత్తం జాబితాను ప్రకటించారు. మొత్తం 84 మందితో విడుదలయిన జాబి తాలో 39 మందిని సిడబ్ల్యుసి జనరల్ సభ్యులుగాను, 18 మందిని శాశ్వత ఆహ్వా నితులుగా 14మందిని ఇన్‌ఛార్జి లుగా, 9మందిని ప్రత్యేక ఆహ్వానితులు గాను, నలుగురిని ఎక్స్ అఫీషియో సభ్యులుగా పేర్కొంది. ≫2


# మహిళా ఆరోగ్యానికి పెద్దపీట

- సర్వైకల్ కేన్సర్ నియంత్రణకు కృషి
- నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు
- వైఎస్సార్ సంపూర్ణ ప్లస్, పోషణ్ సక్రమంగా అమలు చేయాలి: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు20 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ,అర్బన్ ప్రాంత పేద వర్గాలకు చెందిన స్త్రీల్లో రక్తహీనతతో పాటుగా సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా కన్పిస్తోంది.ఈ ఆరోగ్యసమస్యల నియంత్రణకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని విధాలుగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ అధికారయంత్రాంగం చర్యలు చేపట్టింది. కీలకంగా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహరలోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. వైద్యఆరోగ్యశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహన రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. రాష్ట్రంలో స్త్రీలల్లో, శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీన పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది.ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు ఇస్తున్నారు.

అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత (అనీమియా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన మంచి సమాజాన్ని నిర్మించేక్రమంలో తల్లులు,వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పిల్లలు,తల్లుల్లో ఆహర లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53% మందికి రక్తహీనత ఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో పిల్లలు, తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో ≫2



## ఇక కొన్ని గంటల దూరంలో జాబిల్లి

### చంద్రయాన్-3 చివరి 'డీబూస్టింగ్ ఆపరేషన్' సక్సెస్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 20, ప్రభాతవార్త :** అంతరిక్ష పరిశోధనలో చంద్రుని దక్షిణ ధృవంపై భారత జెండా ఎగరవేయడానికి మరి కొన్ని గంటలే మిగిలింది. జాబిల్లికి 25కి.మీ దూరంలో మన చంద్రయాన్ 3 ప్రవేశించింది. ఒక వైపు అగ్రరాజ్యం రష్యా ప్రయోగించిన లూనా - 25 చంద్రుని దక్షిణ ధృవంపై దిగక ముందే వైఫల్యంచెందిందన్న వార్తలు వస్తున్నాయి. చంద్రయాన్-3లో ≫2



ఆదివారం చంద్రబాబుతో భేటీ అయిన యార్లగడ్డ వెంకట్రావు

## టిడిపిలో చేరికకు యార్లగడ్డ సిద్ధం

### పార్టీ అధినేత చంద్రబాబుతో భేటీ

### గన్నవరం లేదా గుడివాడ నుంచి పోటీ చేస్తానని వెల్లడి

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ వైకాంగ్రెస్ పార్టీ నేత యార్లగడ్డ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ఆదివారం హైదారాబాద్‌లో కలుసుకున్నారు..ఈ రోజును చంద్రబాబును కలుసుకున్న యార్లగడ్డ వెంకట్రావు ఆయనతో దీర్ఘంగా సమయం మాట్లాడారు. ఈ నెల 21న గన్నవరంలో నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో ≫2

## లోయలో పడిన ఆర్టీసీ బస్సు



### పాడేరు ఘాట్‌లో దుర్ఘటన

### ఇద్దరు మృతి, 32 మందికి తీవ్ర గాయాలు

### బైక్‌ను తప్పించబోయి ప్రమాదానికి గురైన బస్సు

**పాడేరు, ఆగస్ట్ 20,ప్రభాతవార్త:** పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ వ్యూ పాయింట్ సమీపంలో స్పీడుగా ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి డ్రైవర్ సడన్‌గా బ్రేకు వేయడంతో పక్కనే ఉన్న రక్షణ గోడను బస్సు ఢీకొని సుమారు వంద అడుగులు లోయలోకి ఆర్టీసి బస్సు ప్రయాణికులతో దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా ≫2






ఆదివారం భోపాల్‌లో 'గరీబ్ కల్యాణ్ మహా అభియాన్' పథకాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. చిత్రంలో మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నారు

# యార్లగడ్డ సిద్ధం

చేరేందుకు తన సుముఖతను చంద్రబాబుకు వెంకట్రావు తెలిపారు.19 యేళ్లపాటు అమెరికాలో ఉన్నప్పటి సంగతులు, అనంతరం రాజకీయాలపై గన్నవరం వచ్చిన విషయాన్ని వివరించారు.సుస్థిర ప్రజాస్వామిక విధానాలపై మక్కువతో తాను రాజకీయాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపినట్లు వివరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ వెంక ట్రావు తెలిపారు. తనకు సాదర స్వాగతం పలుకుతున్నట్లు చంద్రబాబు తెలిపారన్నారు.పార్టీలో అందరు కలిసి పనిచేద్దామని చంద్రబాబు అన్నారన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉంటే తప్ప రాజకీయాల్లో మనుగడ సాధించలేమని భావించి వైఎస్సార్సీలో చేరిన తను 2019లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడా ఓటమి పాలయ్యాయన్నారు.ఐనా పార్టీని వదిలిపెట్టక పనిచేసాన్నారు. టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి వైకాంగ్రెస్‌కు మద్దతు తెలపడంతో తనను పక్కన పెట్టారు.దీంతో గత మూడున్న సంవత్సరాలుగా పార్టీలో ఇమడలేక తాను పడుతున్న ఇబ్బందులను చంద్రబాబుకు వివరించానన్నారు.ఉమ్మడి ఎపిలో అతి చిన్న వయస్సులోనే సిఎం అయిన రెండో వ్యక్తి చంద్రబాబు అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలపైనే ఆయన ఎప్పుడు ఆలోచిస్తుంటారన్నారు.రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధిపథంలోకి తీసుకుని వెళ్లార న్నది ఏ పార్టీ వారైనా అంగీకరించాల్సిందేన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకు న్నందున ఇకపై పార్టీ ఏంచెబితే అది చేస్తామ న్నారు. గన్నవరం నుంచి పోటీ చేయాలనే ఆసక్తిని చంద్రబాబు ఎదుటవ్యక్తం చేసానన్నారు.పార్టీ ఎక్కడపోటీ చేయంటే అక్కడనుంచి పోటీ చేస్తానని చంద్రబాబుకు చెప్పినట్లు యార్లగడ్డ తెలిపారు. ఆయన పోటీ చేయమంటే గుడివాడ నుంచి పోటీ చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు.

# ఇక కొన్ని గంటల దూరంలో జాబిల్లి

చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం అయినట్లు ఇస్రో ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ ద్వారా చంద్ర కక్ష్య నుండి చంద్రునికి దగ్గరగా కేవలం 25 కి.మీ దూరం చంద్రునికి దూరంగా 134కి.మీ కక్ష్యలో ప్రవేశపెట్టారు.

దీనితో ఈ నెల 23న సాయంత్రం 5:47 గంటలకు చంద్రయాన్ 3 చంద్రుని దక్షిణ ధృవంపై సాఫ్ట్ లాండింగ్‌కు మార్గం ఏర్పడింది. రష్యా ప్రయోగించిన ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధృవంపైకి తక్కువ రోజుల్లోనే దిగుతుంది అని అక్కడ పరిశోధనలు తొలిసారిగా చేసిన దేశంగా రష్యా నిలుస్తుంది అని ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు భావించారు.

అయితే లూనా వైఫల్యం చంద్రయాన్ 3 ఆఖరి ఘట్టం చేరుకోవడం కారణంగా ఇక దక్షిణ ధృవంపై చంద్రయాన్ 3 సాఫ్ట్ లాండింగ్ జరిగితే ఆ రికార్డు మనకే దక్కుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు, 140 కోట్ల మంది భారతీయులు గట్టిగా నమ్ముతున్నారు.

# మహిళా ఆరోగ్యానికి పెద్దపీట

వున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు,.తల్లిదండ్రులకు తగ్గట్లుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్ని తెలిసినా కుడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. ఆ దిశలోనే పిల్లలు,గర్భిణీలు,బాలింతల కోసం పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పిపి-1,పిపి-2లను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు..పిపి-1.,పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీషు మీడియంలో గట్టి పునాది వేసే విధంగా అంగన్‌వాడీల్లో మార్పు చేస్తున్నామన్నారు.వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం రూ.500కోట్లుకుడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించ నున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు.

టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించా లన్నారు. ఎక్కువ ఖర్చయినా పర్వాలేదు,తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్దిదారునికి గతంలో రూ.రెండువందలు కుడా ఖర్చుచేసిన పరిస్థితులేవన్నారు.అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోందన్నారు. ఆరోగ్యవంతమై సమాజం ఏర్పడాలంటే తల్లుల, పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు. తల్లులకు,పిల్లలకు పౌష్టికాహరం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టికాహారం అందచేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సార్‌సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు.వారికి నిర్దేశించిన పౌష్టికాహారం,గుడ్లు అన్ని వారి చేతికి అందాలన్నారు.బాలింతలు,చూలింతల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామన్నారు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సిఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.



ఇరుగుపొరుగు దేశాలతో సౌహార్ద్ర యాత్రలో భాగంగా 'ఐఎన్ఎస్ త్రిఖండ్'ను ఇరాన్‌కు పంపిన దృశ్యం

# కాంగ్రెస్ 'ఎన్నికల' ప్రక్షాళన

కాంగ్రెస్‌లో అసమ్మతి వర్గంగా పేరొందిన జీ23 నేతలైన శశిథరూర్, ఆనంద్‌శర్మ, ముకుల్‌వాస్నిక్ వంటి నేతలకు ఈకమిటీలోచోటుకల్పించారు. సచిన్ పైలట్‌తోపాటు దీపాదాస్‌మున్షి, సయ్యద్ నసీర్ హుస్సేన్‌లను కొత్తగా సిడబ్ల్యుసిలోకి తీసుకు న్నారు. సభ్యులుగా మొత్తం 39 మందిని ఎంపిక చేసారు. ఈ జాబితాలో మల్లిఖర్జున్‌ఖర్గే, సోనియా గాంధీ, మన్మోహన్‌సింగ్; రాహుల్‌గాంధీ, ఆధిర్ రంజన ్చౌదరి, ఎకె ఆంటోని, అంబికా సోనీ, మీరాకుమార్, దిగ్విజయ్‌సింగ్; పి.చిదంబరం తారిక్ అన్వర్, లాల్ తన్హవాలా, ముకుల్ వాస్నిక్, ఆనంద్‌శర్మ,అశోక్‌చవాన్, అజయ్‌మాకెన్, చరణ్ జిత్‌సింగ్ చన్నీ, ప్రియాంక గాంధీ వాద్రా, కుమారి సెల్జా,గైఖంగం, ఎన్ రఘువీరారెడ్డి,శశిథరూర్, తమ్రాద్వాజ్ సాహు, అభిషేక్ మనుసింఘ్వి, సల్మాన్ ఖుర్షీద్, జైరామ్‌రమేష్,జితేంద్రసింగ్; రణ్‌దీప్ సూర్జేవాలా, సచిన్‌పైలట్, దీపక్ బబా రియా, జగదీశ్‌ఠాకూర్, జి.ఎమీర్ అవినాష్‌పాండే, దీపాదాస్‌మున్షి, మహేంద్రజిత్‌సింగ్ మాలవీయ, గౌరవ్ గగోయ్, సయ్యద్‌నసీర్ హుస్సేన్, కమలేశ్వర్, పలేట్; కెసి వేణుగోపాల్‌లు ఉన్నారు. ఎఐసిసి అధ్యక్షుడిగా గత ఏడాది బాధ్యతలుచేపట్టిన ఖర్గే ఆనాడు 47 మందితో వర్కింగ్‌కమిటీ స్టీరింగ్:కమిటీని ఏర్పాటుచేసారు. తాజాగా మళ్లి వర్కింగ్‌కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ ఆదివారం జాబితా విడుదలచేసారు. ఎక్స్ అఫీషియోసభ్యులుగా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నీరజ్‌కుందన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయిలు ఎన్నికయ్యారు. జి23 గ్రూప్‌గా ముద్రపడిన నాయకుల్లో ముకుల్ వాస్నిక్, శశిథరూర్‌లతోపాటు రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన కాంగ్రెస్ మాజీ చీఫ్ సచిన్‌పైలట్‌కు కూడా సిడబ్ల్యుసిలో స్థానం కల్పిం చారు. అంతకుముందు కాంగ్రెస్ మీడియా విభాగంలో ఉన్నారు. ఇక సిడబ్ల్యుసిలోకి తీసుకున్న పైలట్‌ను ఏదో ఒక పెద్ద రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా నియమిస్తారని అంచనా. శశిథరూర్‌తో పాటు ఆనంద్‌శర్మలు గత జి23 గ్రూప్ లేఖపై సంతకాలుచేసిన నాయకులే. అంతకుముందు ఈ ఏడాదిలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాలప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ కార్యవర్గంలో 50ఏళ్లలోపువారే ఉంటారని, మొత్తం 39 మంది సభ్యుల్లో ముగ్గురు మాత్రమే 50 ఏళ్లలోపు వారున్నారు.ఇక వర్కింగ్‌కమిటీలో సభ్యు రాలిగా ఎంపికచేసిన ప్రియాంక గాంధీని ఇకపై ఏరాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా నియమించబోరని తెలుస్తోంది. వర్కింగ్ కమిటీ సభ్యులను ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖర్జున్‌ఖర్గే నేరుగా నామినేట్ చేసారు. పార్టీఛీఫ్ మల్లిఖర్జున్‌కే అందరు సభ్యుల నియామకాల అధికారాలను దఖలుపరుస్తూ ఫిబ్రవరిలో జరిగిన స్టీరింగ్‌కమిటీ సమావేశం నిర్ణ యించింది.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి జనరల్ జాబితాలో ఏపి నుంచి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక్కరికే అవకాశం లభించింది. శాశ్వత ఆహ్వా నితులుగా టి.సుబ్బరామిరెడ్డి, కె.రాజు, దామోదర రాజనర్సింహాకు అవకాశం దక్కింది. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా పల్లంరాజు, వంశీచంద్‌రెడ్డిలను ఎంపిక చేశారు. గత ఏడాది అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మల్లి కార్జున కార్గే 47మందితో స్టీరింగ్ కమిటీని తాత్కా లికంగావేశారు. తాజాగాఆదివారం ప్రకటించారు.

**రాజనర్సింహకు వంశీలకు రేవంత్ శుభాకాంక్షలు**

కాంగ్రెస్ అత్యున్నత స్థాయి కమిటీలో అవకాశం లభించిచన దామోదర రాజనర్సింహకు వంశీచందర్‌రెడ్డిలకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుభకాంక్షలు తెలిపారు. వారికి అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:20/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 783557
2nd Prize Rs.7000/- 70201
3rd Prize Rs.3500/-
05059 40593 44284 49892 56039
57955 68349 71380 80396 80631
4th Prize Rs.200/-
1052 3558 5028 5401 6211 7479 7802
7826 8242 8693
5th Prize Rs.100/-
0283 1047 1117 1637 2028 2490 4212
4791 5293 5953
6th Prize Rs.50/-
0118 1911 3305 4439 5477 7635 9079
0384 2025 3471 4502 5828 7646 9223
0393 2048 3625 4556 5966 7752 9341
0514 2214 3640 4626 6060 7806 9425
0634 2235 3707 4629 6092 7837 9660
0738 2291 3735 4775 6145 7891 9699
0855 2309 3858 4884 6473 7950 9805
0921 2358 3894 4977 6596 8023 9817
1051 2464 3911 5016 6671 8044 9920
1130 2620 3945 5042 6753 8107 9999
1183 2622 4002 5088 6910 8320
1241 2741 4017 5289 6935 8361
1613 2944 4082 5338 6967 8611
1731 2975 4150 5360 7043 8640
1884 2979 4434 5426 7272 8773

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 321650
2nd Prize Rs.7000/- 09653
3rd Prize Rs.3500/-
06797 09377 25979 35805 47033
78748 79515 87727 90888 94640
4th Prize Rs.200/-
2478 3075 4191 4768 6039 7084 7492
8474 8599 9101
5th Prize Rs.100/-
0952 2826 2865 3924 5422 5491 6445
8056 8385 9176
6th Prize Rs.50/-
0129 1883 2873 4340 5707 7462 8976
0478 1943 3046 4356 5830 7534 9068
0481 1986 3072 4375 5952 7576 9084
0860 2060 3142 4382 6246 7718 9187
0934 2074 3226 4410 6316 7821 9200
1038 2083 3282 4447 6450 7845 9220
1133 2088 3401 4744 6646 7901 9277
1297 2108 3514 4788 6925 7988 9292
1408 2139 3527 5046 6969 8024 9587
1460 2169 3602 5099 6989 8137 9737
1499 2258 3854 5218 7138 8148
1532 2440 4007 5268 7152 8557
1546 2539 4089 5513 7169 8610
1783 2695 4092 5597 7177 8702
1820 2703 4318 5656 7361 8863

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:20/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 517735
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
00410 00769 05461 17819 23356
23605 36900 59191 76747 86717
4th Prize Rs.200/-
1368 1752 1805 1890 1912 2415 6891
8050 8123 9057
5th Prize Rs.100/-
0173 3495 3572 6430 6469 7511 7811
8107 9568 9652
6th Prize Rs.50/-
0985 1802 2876 4027 5371 7788 8948
0987 1921 2912 4145 5450 7969 9091
1025 1939 3073 4234 5467 7975 9280
1228 1963 3267 4281 5637 8063 9292
1234 1967 3293 4359 5653 8080 9325
1350 2045 3344 4418 6232 8221 9327
1415 2056 3418 4516 6300 8225 9457
1428 2114 3457 4649 6307 8258 9672
1441 2122 3473 4658 6669 8425 9864
1521 2209 3576 4803 6785 8463 9930
1527 2392 3587 4837 7077 8491
1552 2498 3630 5052 7592 8536
1641 2721 3689 5074 7623 8537
1659 2760 3778 5106 7721 8647
1782 2802 3845 5181 7737 8762

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 265779
2nd Prize Rs.7000/- 51382
3rd Prize Rs.3500/-
12874 15592 32084 33527 51435
53792 56941 82536 89311 93092
4th Prize Rs.200/-
0171 0955 1060 3782 7244 8302 8364
8735 9170 9638
5th Prize Rs.100/-
0092 1582 1928 2137 2610 3754 4776
4896 5670 9958
6th Prize Rs.50/-
0388 1202 2495 4060 6159 7841 9290
0517 1264 2534 4343 6223 8011 9358
0557 1326 2592 4354 6455 8134 9397
0719 1353 2682 4383 6669 8142 9437
0743 1595 2683 4392 7107 8228 9560
0845 1597 2790 4467 7118 8286 9578
0877 1598 2793 4600 7233 8339 9736
0937 1730 2993 4699 7245 8349 9828
0954 1745 3012 4967 7407 8410 9835
1031 1934 3626 5481 7438 8580 9940
1048 1939 3730 5778 7450 8597
1101 2127 3737 5907 7525 8685
1121 2213 3890 6038 7700 8714
1159 2262 3921 6061 7761 9229
1199 2428 3931 6140 7782 9275

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:20/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 149867
2nd Prize Rs.7000/- 89497
3rd Prize Rs.3500/-
06862 17733 23485 31006 50096
50531 60108 63058 77752 81168
4th Prize Rs.200/-
2623 2963 3184 4168 4596 4705 6342
6892 7073 9547
5th Prize Rs.100/-
1020 1121 1313 1581 4981 5100 5320
5416 6711 8285
6th Prize Rs.50/-
0020 1642 3090 4342 5737 7402 8971
0151 1650 3159 4488 5755 7447 9105
0401 1735 3240 4819 5860 7701 9111
0439 1794 3316 4868 6031 7716 9175
0556 1920 3375 4869 6084 7725 9197
0576 2061 3458 4959 6196 7877 9291
0691 2118 3477 5121 6225 7933 9607
0772 2119 3540 5131 6448 8106 9819
0863 2180 3586 5183 6731 8176 9881
0919 2433 3589 5198 6759 8187 9902
1134 2441 3698 5208 6831 8568
1432 2653 3719 5243 6854 8771
1464 2761 3992 5307 6909 8896
1474 2842 4147 5314 7085 8953
1484 3044 4339 5347 7394 8963

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 417553
2nd Prize Rs.7000/- 68612
3rd Prize Rs.3500/-
10165 14467 29608 30926 40578
80522 80680 85733 95985 98779
4th Prize Rs.200/-
0460 1395 1666 2060 3748 4167 5751
6503 7177 8622
5th Prize Rs.100/-
1169 1727 1846 1957 2584 3941 5293
8769 8919 9859
6th Prize Rs.50/-
0065 1043 2581 4280 5466 6490 8613
0093 1341 2582 4323 5476 6827 8813
0180 1371 2586 4436 5498 6950 8947
0342 1495 2881 4448 5616 7025 9018
0343 1556 2999 4580 5625 7062 9046
0483 1609 3043 4662 5701 7188 9213
0509 1737 3078 4835 5706 7666 9504
0510 1757 3313 4839 5798 7691 9513
0548 1777 3387 4840 5811 8028 9588
0725 1834 3716 5184 5989 8185 9596
0778 1985 3726 5191 6052 8211
0795 2041 4000 5224 6063 8378
0846 2176 4073 5270 6285 8381
0868 2365 4154 5433 6335 8418
0970 2391 4216 5449 6449 8439

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:20/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 759331
2nd Prize Rs.7000/- 51099
3rd Prize Rs.3500/-
10476 23093 29878 34761 36227
53314 67552 69271 75642 77093
4th Prize Rs.200/-
1241 2380 4280 4301 5093 5181 5504
6598 7480 9683
5th Prize Rs.100/-
0283 3347 5418 5481 7034 7244 7949
9146 9276 9921
6th Prize Rs.50/-
0171 1930 3561 5221 6685 7944 9112
0259 1947 3608 5293 6705 7996 9118
0479 2058 3768 5430 6800 8084 9136
0583 2284 4015 5436 6819 8104 9306
0634 2308 4096 5859 6935 8266 9436
0640 2449 4167 6074 6951 8306 9543
0732 2682 4213 6103 6960 8384 9615
0927 2773 4346 6135 7031 8428 9660
0947 2892 4383 6219 7033 8431 9815
0982 3042 4491 6252 7110 8624 9963
1216 3105 4739 6430 7345 8870
1531 3212 4745 6475 7693 8902
1684 3223 5007 6479 7790 8983
1784 3288 5189 6484 7806 9041
1889 3420 5218 6486 7859 9076

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 863598
2nd Prize Rs.7000/- 28601
3rd Prize Rs.3500/-
09911 10223 11550 17060 27392
54320 55008 63320 63879 78177
4th Prize Rs.200/-
0052 1293 1728 2182 2791 3149 5136
8189 8209 9351
5th Prize Rs.100/-
1771 4546 5175 5577 6311 6530 6612
6972 8196 9544
6th Prize Rs.50/-
0014 0952 3030 3927 6519 7562 8781
0228 1009 3166 4123 6625 7712 8810
0255 1060 3226 4182 6632 7727 9342
0370 1342 3297 4254 6790 7784 9628
0418 1437 3361 4378 6852 7826 9669
0431 1551 3512 4575 6870 7870 9802
0627 1572 3542 4772 6907 7871 9811
0656 1751 3654 4778 6941 7957 9819
0663 1874 3734 4832 6945 8009 9875
0678 2457 3743 4847 7113 8013 9920
0721 2777 3765 4939 7188 8059
0745 2779 3781 5605 7232 8112
0842 2820 3830 5607 7271 8242
0851 2906 3853 5873 7382 8422
0888 2962 3923 5951 7502 8701

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:20/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 536949
2nd Prize Rs.7000/- 67224
3rd Prize Rs.3500/-
19399 20833 22766 23806 29178
60841 67934 74540 95010 99653
4th Prize Rs.200/-
0128 1527 3354 4703 6939 8168 8688
8837 9201 9394
5th Prize Rs.100/-
0611 1046 1990 2380 3660 5435 5508
6148 7954 9529
6th Prize Rs.50/-
0008 1636 2730 4284 5474 6876 8356
0160 1719 2993 4373 5915 6974 8596
0291 1925 3091 4377 5939 7048 8643
0347 2006 3171 4420 5950 7202 8676
0364 2059 3242 4450 6059 7208 8849
0469 2305 3255 4544 6065 7322 9146
0504 2397 3345 4573 6267 7359 9250
0551 2399 3550 4574 6409 7379 9410
0767 2421 3577 4586 6566 7703 9421
0929 2554 3584 4919 6678 7757 9803
1141 2606 3713 5038 6739 7806
1234 2623 3805 5167 6795 8122
1408 2656 3951 5275 6797 8226
1434 2668 4024 5311 6802 8246
1473 2683 4142 5462 6861 8312

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 942611
2nd Prize Rs.7000/- 56741
3rd Prize Rs.3500/-
05474 06010 18529 41328 76332
78363 78615 80087 82505 90937
4th Prize Rs.200/-
0244 0776 1869 3774 4582 5017 6706
8255 8979 9239
5th Prize Rs.100/-
1586 1818 2764 3637 3796 4409 4791
6211 7905 8899
6th Prize Rs.50/-
0226 1519 2949 3840 5883 7516 9185
0331 1697 2997 3855 5943 7737 9327
0428 1745 3035 3868 6110 7824 9421
0631 1880 3051 3963 6149 7978 9534
0681 1899 3052 4267 6246 8093 9547
0686 2130 3217 4324 6408 8114 9630
0713 2205 3380 4422 6611 8153 9688
0744 2380 3433 4434 6701 8260 9797
0828 2504 3438 4645 6819 8341 9835
0982 2597 3472 4692 6824 8639 9918
0992 2666 3585 4828 6981 8901
1069 2726 3651 4984 7024 8907
1370 2767 3672 5055 7220 8951
1477 2780 3723 5103 7280 8993
1483 2907 3814 5658 7348 9071

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:20/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 153440
2nd Prize Rs.7000/- 75171
3rd Prize Rs.3500/-
18924 29105 31425 42647 53707
64308 75500 75700 86805 97426
4th Prize Rs.200/-
0590 2349 4262 6632 7492 7496 7999
8017 8385 9579
5th Prize Rs.100/-
1430 1624 2503 4106 4548 5014 8302
8672 8962 9041
6th Prize Rs.50/-
0126 2060 3195 4147 5530 6938 8537
0482 2102 3230 4159 5762 7262 8647
0554 2226 3366 4269 5816 7388 8661
0623 2234 3457 4340 5937 7454 8666
0666 2251 3508 4465 6070 7645 8806
0710 2307 3520 4498 6131 7693 8823
0758 2397 3572 4513 6366 7737 8937
0876 2466 3638 4798 6393 7780 9032
0931 2539 3657 5073 6489 7871 9357
1113 2605 3745 5263 6580 8025 9748
1247 2648 3984 5277 6700 8066
1392 2653 4031 5304 6701 8179
1721 2662 4067 5385 6801 8204
1896 2685 4120 5452 6906 8227
2044 2989 4131 5485 6915 8277

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 728626
2nd Prize Rs.7000/- 96779
3rd Prize Rs.3500/-
17448 28841 39587 41377 52289
52837 63609 74258 85801 96378
4th Prize Rs.200/-
0361 0697 2297 2573 3271 5380 7941
8734 8871 9291
5th Prize Rs.100/-
1008 4176 5035 5060 6212 6540 6934
8627 9233 9840
6th Prize Rs.50/-
0035 1265 2257 3980 6381 8414 9301
0052 1328 2404 4197 6503 8431 9353
0067 1389 2437 4254 6522 8455 9355
0136 1468 2444 4300 6624 8580 9365
0216 1484 2523 4333 6837 8584 9366
0397 1594 2680 4650 7191 8622 9420
0506 1650 2687 4756 7272 8666 9473
0555 1960 2733 5034 7310 8788 9750
0620 1979 2736 5160 7350 8906 9780
0734 2013 2795 5165 7482 9047 9792
0742 2050 3100 5269 7643 9101
0953 2096 3194 5758 7849 9103
0992 2128 3524 5905 8108 9107
1207 2135 3731 5963 8138 9217
1260 2225 3744 5971 8398 9234

# లోయలో పడిన ఆర్టీసీ బస్సు

32 మంది ప్రయాణికులు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదంలో ప్రతీ ఒక్కరూ గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదం నుంచి నెల రోజులు పాప సురక్షితంగా ప్రాణాలతో బయట పడింది. పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన ఆర్టీసి బస్సు ప్రమాద సంఘటనా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన ఎపి 31 జెడ్ 0285 నెబర్ గల త్రీస్టాప్ బస్సు విశాఖపట్నం నుంచి పాడేరు వస్తుండగా పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ వ్యూపాయింట్ సమీ పంలో పాడేరునుంచి మైదాన ప్రాంతానికి వెళ్లేం దుకు ద్వీచక్రవాహనంలో ఎదురుగా వస్తుండగా ఆ ప్రదేశంలో కొండపై నుంచి ఒక చెట్టు కొమ్మ రోడ్డుకు ఆనుకొని పొడవుగా ఉంది. దీంతో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనే అవకాశం ఉండ టంతో బైక్‌ను తప్పించినా చెట్టు కొమ్మను బస్సు ఢీ కొనే అవకాశం ఉండటంతో బస్సు డ్రైవర్ కిముడు సత్తిబాబు సడన్‌గా బ్రేకు వేయడంతో రోడ్డు ప్రక్కనే ఉన్న రక్షణ గోడవరకూ బస్సు వెళ్లిపోయింది.దీంతో రన్నింగ్‌లో ఉన్న బస్సు రక్షణ గోడను ఢీకొనడంతో వంద అడుగులు లోయలో దూసుకుపోయింది. విశాఖపట్నం, చోడవరంతదితర మైదాన ప్రాంతాల నుంచి పాడేరు వస్తున్న సుమారు 40 మందికి పైగా ప్రయాణికులు బస్సులో పాడేరు వస్తున్నారు. దీంతో బస్సు లోయలోకి వెళ్లిపోవడంతో ఈ ప్రామాద సంఘటనలో సబ్బవరం గ్రామానికి చెందిన నరవ నారాయణమ్మ(55) అలాగే పాడేరు మండలం బర్సింగి కొత్తూ గ్రామానికి చెందిన సీసా కొండన్న(57) అక్కడి క్కడే దుర్మరణం చెందారు. బస్సు లోయలోకి దూసుకువెళ్లిన సంఘటనా సమయంలో బస్సులో ఉన్న ప్రాయాణికులు ఆర్తనాదాలతో పాడేరు ఘాట్ అంతా మారోమోగి పోయిందనే చెప్పాలి.

సరిగ్గా ఆదివారం రోజుకు నెల రోజులు పూర్తయిన తాంగుల జ్యోతి కుమార్తె ఈ ప్రమాదంలో ప్రాణాలతో సురక్షితంగా బయటపడింది. ఈ ప్రమాదంలో మాత్రం తల్లి జ్యోతి తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. బస్సు ప్రమాద సంఘటన వార్త సమాచారం తెలుసుకున్న పాడేరు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాడేరు పోలీసులను సంఘటనా స్థలానికి హుటాహుటిన పంపించి గాయాలు పాలైన క్షతగాత్రులను పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి 108 అంబులెన్స్‌ల్లో హుటాహుటిన తరలించి అత్యవసర వైద్యపరీక్షలు అందజేశారు. బస్సు లోయలో పడి మృతి చెందిన నారా యణమ్మ, కొండన్న మృతదేహాలను పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సిబ్బంది,ఆర్టీసి సిబ్బంది సహాయంతో మృతదేహాలను రోడ్డుమీదకు తీసుకువచ్చి పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ఆస్పత్రికి తరలించారు.బస్సు ప్రమాద సంఘటనా ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, తదితరులు సందర్శించి ప్రమాదం ఏవిధంగా జరిగిందే పరిశీ లించారు.

ఇదిలా ఉండగా బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలై పరిస్థితి విషమంగా ఉన్న డ్రైవర్ కిముడు సత్తిబాబును,కిల్లోబోడంరాజు,బుట్టా చిన్నమ్మలను 108 అంబులెన్స్‌లో విశాఖ కెజిహెచ్‌కు హుటాహుటిన తరలించారు.బస్సు ప్రామాదంలో పి.తాతబాబు, (40)వి.కోటి(26), కె.పద్మ (23), జి.వరహలమ్మ(40), లక్ష్మి(44), జె.సాయిమాధవి(26), బాబురావు(50), గాసన్న (60), వెంకటరమణ(42), సత్తిబాబు(38), రవిబాబు(19), ఎ.అప్పాజీ(52),పి.రఘునాథ్(38), బి.నాగేశ్వరరావు (45), ఎస్.బాబురావు(54), పెంటమ్మ (50), బి.రమణ(8), బి.చిన్నమ్మలు (45), జ్యోతి(1),కె,బోడిరాజు(39), బొంజుబాబు (52),కె.కొండబాబు(26),జిజనాగేష్(23),పి.చిట్టిబా బు(30),బి.రఘునాథ్(35),పి.సింహాద్రి(23),పద్మ( 25),పి.దుర్గాభవానీ(14),సుభలక్ష్మణరావు(50),జి. జ్యోతి(28),ఎ.ప్రభ(30),కిముడు చిట్టిబాబు డ్రైవర్ 38) తీవ్ర గాయాలు పాలయ్యారు.దీంతో వీరం దరినీ పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి అత్య వసర చికిత్సలు అందజేసారు.క్షతగాత్రులకు అత్యవసర పరిక్షలు అందించే సహయ కార్యక్ర మంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ట్రైకార్ చైర్మన్ సతకముల్లి బాబు, టిడిపి నాయకులు పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అత్యవసర సేవలు అందించారు.ఆస్పత్రి ప్రాంగణం అంతా క్షతగాత్రుల ఆర్తనాధాలు చేశారు. క్షత గాత్రులకు అత్యవసర సేవలలపై జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆరా తీశారు.

క్షతగాత్రులకు వైద్య సేవలను అందించే కార్యక్ర మాలు పర్యవేక్షణ గిరిజన సంక్షే శాఖ ఉపసంచా లకులు ఐ.కొండలరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాడేరు ఘాట్‌లో లోయలోకి బస్సు దూసుకువెళ్లిన సంఘటన ఇదే తొలిసారిగా చెప్పవచ్చు.బస్సు ప్రామాదానికి కారణమైన చెట్టు కొమ్మను అగ్ని మాపక లారీతో సిఐ సుధాకర్,ఎస్ఐ రంజిత్,లక్ష్మణరావు,పోలీస్ సిబ్బంది తొలగించారు.

## పాడేరు ఘాట్‌రోడ్డు ప్రమాదంపై
# చంద్రబాబు దిగ్భ్రాంతి

**అమరావతి, ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.. బస్సులో లోయలో పడిపోయిన ఘటనలో ఇద్దరు చనిపోవటంపై విచారం వ్యక్తంచేశారు. పలువురు తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోందని, బాధితులకు మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.. సత్వర చర్యలు ద్వారా బాధితులకు సాయం చేయాలని చంద్రబాబు కోరారు.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రమాద ఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్‌చేశారు.

## వారం - వర్జ్యం

**21-8-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
పంచమి రా.09-24; చిత్త తె.03-21
వర్జ్యం ఉ.10-21 ల 12-02
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. బంధువులను కలుసుకుంటారు.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** దేశాంతర ప్రయాణం చేస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణం చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుం టుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలని, హైదరాబాద్

# వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ గత ప్రభుత్వం దారిలోనే!




ఆంధ్ర యూనివర్సిటీ



నాగార్జున యూనివర్సిటీ

## స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణపై తకరారు

### ఈ వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. ఈ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చూపిన మార్గం కాకుండా గత తెలుగుదేశం ప్రభుత్వం నడిచిన దారిలోనే ప్రస్తుత వైఎస్సార్సీ ప్రభుత్వంకూడా నడుస్తున్నట్లుతెలుస్తుంది. 2009/10 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ జరగలేదు. 2013లో కొన్ని యూనివర్సిటీలు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చినా అవి స్క్రూటినీ స్థాయిలోనే ఆగిపోయాయి. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలుచేపట్టింది. తొలి మూడు సంవత్సరాలు పోస్టుల భర్తీపై ఆసక్తి చూపని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2018లో ఏకంగా వెయ్యికి పైగా పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేన్లు జారీ చేసింది. ఈ క్రమంలో ఏపిపిఎస్సీ ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించింది. ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికా రూపొందించింది. స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ, ఫలితాలు విడుదల వరకు మాత్రమే ప్రభుత్వం ముందుకు వెళ్లింది. అయితే పోస్టుల భర్తీ విషయంలో కొన్ని వివాదాలు రావడంతో అవి కోర్టులకుఎక్కాయి. అప్పటినుంచి ఈ పోస్టుల విషయంలో చాలామంది అర్హులైన నిరుద్యోగులు ప్రభుత్వాన్ని సంప్రదించినా, ధర్నాలు చేసినా, కోర్టులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయింది. అయితే స్క్రీనింగ్ టెస్ట్ క్వాలిఫై అయిన కొందరు సుప్రీంకోర్టును ఆ శ్రయించారు. ప్రస్తుతం ఆ కేసు వివరాలు కోర్టు పరిధిలో ఉన్నట్లు సమాచారం. యూనివర్సిటీలో స్క్రీనింగ్ టెస్ట్ అర్హత పరీక్షపై యూనివర్సిటీ వర్గాలు భగ్గుమంటున్నాయి. పిహెచ్‌డి, యూజీసీ నెట్, సెట్, బోధనలో అనుభవం ఉన్నాకూడా మళ్లీ అర్హతపరీక్ష రాయడంపై వర్సిటీల స్థాయిలో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హతలు సాధించిన తర్వాత తమకు పిహెచ్‌డి వచ్చిందంటూ పేర్కొంటున్నారు. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండు పర్యాయాలు పోస్టులు భర్తీని చేపట్టారు. ఆయన హాయాంలో 2006, 2009/10లలో పోస్టుల భర్తీకి సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. యూనివర్సిటీ నియమ నిబంధన లకు అనుగుణంగా అప్పట్లో ఎటువంటి అర్హత పరీక్ష నిర్వహించకుండానే పారదర్శకంగా పోస్టులను భర్తీ చేశారు. ఇప్పటికి యూనివర్సిటీలు మనగలుగుతున్నాయంటే ఆయన పుణ్యంగానే భావించాలి. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి అవసరమైన పిహెచ్‌డి అర్హత, నెట్ లేదా సెట్ అర్హతను పరిగణనలోనికి తీసుకుంటారు. నాటి వైఎస్సార్ చేపట్టిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులభర్తీని నేడు స్క్రీనింగ్‌టెస్ట్ పేరుతో వైఎస్సార్ ఆలోచనను వెనక్కి నెట్టినట్లు అర్థమవుతుంది.

**యూజిసి నిబంధనలు కూడా**

యూనివర్సిటీల్లో పోస్టుల భర్తీపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ కూడా కనీస అర్హత పిహెచ్‌డి ఉండాలని యూజిసి నెట్, పరీక్షలు అర్హత కలిగితే అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఎలిజిబిలిటి ఉంటుందంటూ నిరుద్యోగులు పేర్కొంటున్నారు. అన్ని రకాల అనుమతులను యూజిసి ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్క్రీనింగ్ టెస్ట్ పేరుతో అభ్యర్థులను ఇరుకును పెట్టేలా చేస్తుందని వాపోతున్నారు. దాదాపు 20ఏళ్ల అనుభవం ఉన్నవారు స్క్రీనింగ్ టెస్ట్ విషయంలో ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మరో వారం రోజుల్లో వర్సిటీలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్_కి సంబంధించి ఆయా యూనివర్సిటీలు వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేయనున్నాయి. వీటికి ఏపిపిఎస్సీ ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని నిబంధన పెట్టనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే అన్ని యూనివర్సిటీల్లో వందల సంఖ్యలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, టిచింగ్ అసిస్టెంట్లు, గెస్ట్ ఫ్యాకల్టీలు ఎంతోమంది విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఆయా సబ్జెక్టులకే పరిమితం కావడంతో బోధనలో వారికి అనుభవం ఉంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారిలో ఆందోళన వ్యక్తమవుతుంది. స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ జరిగితే తాము నష్టపోతామంటూ వాపోతున్నారు.

**సిఎం తన నిర్ణయంపై పునరాలోచన చేయాలి**

యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో సీఎం జగన్మోహనరెడ్డి తన నిర్ణయంపై పునఃపరిశీలన చేయాలని నిరుద్యోగులు వేడుకుంటున్నారు. స్క్రీనింగ్ టెస్ట్ కాకుండా ఇంటర్వ్యుల ద్వారా చేపట్టాలని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు విన్నవిస్తున్నారు. ఎక్కువమంది నిరుద్యోగులు యూనివర్సిటీలో పోస్టుల కోసం ఎదురుచూస్తుండగా ప్రభుత్వం పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తంచేసినా స్క్రీనింగ్ టెస్ట్ పేరుతో అలజడిని నింపినట్లు వారు పేర్కొంటున్నారు. సీఎం జగన్మోహనరెడ్డి తన తండ్రి మార్గాన్ని అనుసరించి యూజిసి నిబంధనలకు అనుగుణంగా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించి స్క్రీనింగ్ టెస్ట్‌ని నిలిపివేసి పోస్టుల భర్తీని చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన పిహెచ్‌డి డాక్టరేట్ హోల్డర్స్ వేడుకుంటున్నారు.





# భక్తుల భద్రతకు అన్ని జాగ్రత్తలు!

### చిరుత, ఎలుగుబంటి సంచారంపై పుకార్లు వద్దు:అటవీశాఖ డిఎఫ్ఓ శ్రీనివాస్

**తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి:** దట్టమైన శేషాచలం అటవీప్రాంతంలో ఉన్న తిరుమలకు వచ్చే నడకదారులు, ఘాట్‌రోడ్లు ఇటీవల కొద్ది రోజులుగా చిరుతపులుల, ఎలుగుబంట్లు సంచారంతో భక్తులు హడలిపోయారు. నడకమార్గంలో ఇద్దరు చిన్నారులపై చిరుత దాడి చేయడం, ఓ బాలికను చంపి తినేయడం విషాదఘటన జరిగింది. దీంతో అప్రమతనతమైన టిటిడి అధికారులు, పోలీసు, అటవీశాఖ అధికారులు స్పందించి నడకమార్గంలో చిరుతల కదలికలను గమనిస్తూ సిసికెమెరాల ట్రాఫ్ చేస్తూ బోనుల్లో బందీచేస్తున్నారు. ఇప్పటి వరకు నడకమార్గాల్లో సంచరిస్తున్న మూడు చిరుత పులులను బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ఇక ఎలుగుబంట్లు సంచారంపై ఫోకస్ పెట్టి వాటి కదలికలను గమనిస్తూ పట్టుకునేందుకు ప్రత్యేకంగా మహారాష్ట్ర నుండి తెప్పించిన అధునాతన 6బోనులు ఏర్పాటు చేశారు. తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులకు పూర్తి రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, కెమెరాలతో నిఘా ఉంచామని టిటిడి అటవీ శాఖ డిఎఫ్ఓ శ్రీనివాస్ తెలిపారు.

నడకమార్గంలో భక్తులకు సూచనలు చేస్తూ, గుంపులుగా వెళ్లేలా చూస్తూ, భద్రత సిబ్బందిని వారితో బాటు నడిచేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు మెట్ల మార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. రక్షణవలయంగా భద్రత సిబ్బందిని, వారిచేతుల్లో ఊతకర్రలు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. కాలిబాటలో వదంతులు ప్రచారం చేయొద్దని కోరారు.

# జగ్గయ్యపేట ఊర చెరువు ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఊరచెర్వు ఆయకట్టు సాగు భూములకు నీటి కొరతలేదని, రైతులందరికి సమృద్ధిగా పంటలకు సాగునీరు అందిస్తున్నామని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం ఊర చెరువు ఆయకట్టులో సాగులోవున్న వరి మాగాణులను ఆయన పరిశీలించారు. జిల్లాలో మేటి పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట ఊర చెర్వును అభివృద్ధి పరుస్తున్నామని, ఇలాంటి మంచి పనులు జరుగుతుంటే అభినందించాల్సిన ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ విమర్శలు, ఆరోపణలు ఎగదోయటం సమంజసం కాదన్నారు. చెర్వు ఆధునీకరణ వలన ఆయకట్టు రైతులకు సాగునీటి సమస్య వస్తుందని ఆరోపణలు చేయటంలో నిజం లేదని, వెయ్యి ఎకరాల సాగుకు అవసరమైన నీరు ఊర చెర్వులో ఉంటుందని, ఆయకట్టు కింద కేవలం 3 వందల ఎకరాలు మాత్రమే సాగులోవున్న విషయాన్ని ప్రతిపక్షాలు గ్రహించాలని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని నిష్పక్షపాతంగా ప్రతిపక్షాలు మాట్లాడాలే గాని నోటికివచ్చినట్లు అబద్ధాలు ప్రచారం చేయబూనటం మంచిది కాదన్నారు.

అనంతరం యర్రకాల్వ, వేపల వాగు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ శాఖద్వారా యర్రకాల్వలో పేరుకు పోయిన గుర్రపుడెక్క (తూటు కాడ) తొలగింపుకు రూ.40 లక్షల నిధులతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లు వివరించారు. చెరువు పక్కన వాకర్స్ నిర్మాణాల విషయమై కాంట్రాక్టర్‌కు పలు సూచనలిచ్చారు. కాగా 7వ సచివాలయం పరిధిలో గడప గడపకు మీ ప్రభుత్వం కార క్రమంలో భాగంగాకొత్తబంగారుపేటలో ఆయన పర్యటించారు. స్థానికుల వినతి మేరకు రూ.2 లక్షలతో నూతన డ్రైనేజీ నిర్మాణం, లక్ష రూపాయలతో వీధి బోరు పంపు నిర్మాణం చేపడుతూ పనులకు శంకుస్థాపనచేశారు.



ఊరచెర్వు ఆయకట్టు సాగు భూములు పరిశీలిస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

# సిడబ్ల్యూసి మెంబర్‌గా రఘువీరాకు భారీ బాధ్యత

## పెద్దగుర్తింపును ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టాన వర్గం

### ఇక క్రియాశీలక రాజకీయాల్లోకి

**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని సిడబ్ల్యూసి మెంబర్‌గా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నియమించింది. కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రఘువీరారెడ్డికి పెద్ద బాధ్యతలు అప్పగించింది. సిడబ్ల్యూసి మెంబర్‌గా నియమించి మంచి గుర్తింపు ఇచ్చిందని చెప్పవచ్చు. రఘువీరారెడ్డి ఇక కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ రాజకీయాల్లోనే కాక ఏపి రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున రాబోయే రోజుల్లో క్రియాశీలకం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గతఎన్నికల సమయంలో పని చేశారు. గత శాసనసభ, ఎంపి ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ స్థానంకానీ, లోక్ సభ స్థానం కానీ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేక పోయింది. ఆ ఎన్నికల్లో వైఎస్సార్సీ హవాతో, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి కూడా కోలుకోలేని స్థితిలో దెబ్బతినింది. ఈ నేపథ్యంలో ఏడాదిపాటు పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. ఆ తర్వాత డాక్టర్ శైలజానాథ్‌కు పిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ స్వగ్రామమైన నీలకంఠాపురంలోనే వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతూ, మరోవైపు నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను అద్భుతంగా నిర్మించారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను నిర్మించి రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చే విధంగా చేశారు. పూర్తి ఆధ్యాత్మిక భావాలతో నీలకంఠాపురంలో సామాన్య జీవితాన్ని గడుపుతూ వచ్చారు. ఇటీవల జరిగిన జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరిశీలకునిగా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రఘువీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కొంత రఘువీరారెడ్డి కృషి కూడా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యునిగా రఘువీరారెడ్డిని నియమిస్తుందని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తువచ్చారు. ఈ పరిస్థితుల్లో సిడబ్ల్యూసి మెంబర్‌గా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. నీలకంఠాపురం రఘువీరారెడ్డి అనంతపురం జిల్లాలోని మడకశిర, పెనుకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానాల్లో వివిధ సందర్భాల్లో గతంలో పోటీ చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత ఆప్తులైన వారిలో రఘువీరారెడ్డి ఒకరు. 1989 ఎన్నికల్లో మడకశిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నరయ్యగౌడ్‌ను ఓడించారు. 1994 ఎన్నికల్లో అదే మడకశిర స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగాపోటీ చేసి టిడిపి అభ్యర్థి వైటి ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.రఘువీరారెడ్డి మడకశిర నుంచి టిడిపి వీరేగౌడ్‌ను ఓడించి గెలుపొందారు. 2004లో కూడా రఘువీరారెడ్డి ఎమ్మెల్యేగా మడకశిర నుంచి గెలుపొందారు. 2009 ఎన్నికల నాటికి మడకశిర ఎస్సీ నియోజకవర్గం రావడంతో కళ్యాణదుర్గం శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. 2004, 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో క్రియాశీలకంగా పని చేశారు. 2014లో పెనుకొండ నుంచి, 2019లో కళ్యాణ దుర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్.రఘువీరారెడ్డి పోట చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం సిడబ్ల్యూసీ మెంబర్‌గా ఎన్.రఘువీరారెడ్డిని నియమించడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మళ్లీ చర్యలు తీసుకుంటారని ఆశీస్తున్నారు.



### అవుకు సౌర విద్యుత్తు కేంద్రానికి

# 23న సిఎం శంకుస్థాపన

**విజయవాడ, ఆగస్టు 20,ప్రభాతవార్తప్రతినిధి:** అవుకు సౌర విద్యుత్తు కేంద్రానికి ఈ నెల 23న నంద్యాల జిల్లా అవుకు మండలంలోని కొండ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న సౌర విద్యుత్తు కేంద్ర నిర్మాణ పనులను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి విజయవాడ (తాడేపల్లి)లోని తన క్యాంపు కార్యాలయం నుంచి వరు ్చవల్ విధానంలో ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి పిక్కిళ్ళ పల్లెతండా సమీపంలో ఫైలాన్ ఏర్పాటు చేస్తున్నారు. అవుకు మండలంలోని ఉప్పలపాడు, జూనేఊతల, మారేమడగుల పరిసరాల్లో దాదాపు 8వేల ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. విజయవాడకు చెందిన గ్రీన్‌ఫీల్డు ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టనున్నారు. దాదాపు రూ.800కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారం భించనున్నారు. పలక అమరికకు వీలుగా కొండలను చదును చేయనున్నారు. ఉన్నతాధికార ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ సిబ్బంది ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు.

# నేడు గరుడపంచమి!

## తిరుమలలో గరుడసేవ ఉత్సవం

### భక్తులకు మహద్భాగ్యం



**తిరుమల, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసంలో సోమవారం గరుడ పంచమి ఘడియలు రావడంతో (నేడు) కలియుగ వైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి గరుడసేవ జరగనుంది.

ప్రతి ఏడాది గరుడపంచమి వేడుకలు తిరుమలలో నిర్వహిస్తారు. నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా ఉండేందుకు, స్త్రీలు తమకు పుట్టిన సంతానం గరుడునిగా బలశాలిగా, మంచి వ్యక్తిత్వం గలవాడిగా ఉండేందుకు గరుడ పంచమి పూజ చేస్తారు. ఏడుకొండలవాడికి ఏడాదిలో జరిపించే ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాల్లో గరువసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది. నేటి రాత్రి 7గంటల నుంచి 9 గంటల వరకు గరుడసేవ తిరుమల మాఢవీధుల్లో జరగనుంది. ఇప్పటికే ఈనెల 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరిగింది.

# తండోపతండాలుగా భక్త జనం, నిబంధనలు ప్రశ్నార్థకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

## సామాన్య భక్తుల పరిస్థితి అగమ్యగోచరం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రానికి రోజు రోజుకు వస్తున్న భక్తుల సంఖ్యగణనీయంగా పెరుగుతుంది. వేదికల మీద రాబోవు రోజుల్లో తిరుమల కన్నా శ్రీకాళహస్తి ప్రాశస్త్యం పెరుగుతుందని ఉపన్యాసాలిచ్చే నాయకులు ఆ దిశగావచ్చే భక్తులకు సదుపాయాల కల్పనలో దృష్టి పెట్టడం లేదు. పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థ లేదు. దాంతో విఐపిలు వస్తే సాక్షాత్తు శివయ్యే అల్పాహారం కాని భోజనం(నైవేద్యం) ఆలస్యంగా చేయాల్సిన దుస్థితి చోటు చేసుకుంది. అలా కాకుండా తిరుమల తరహాలో భక్తులు వస్తారని గొప్పలు చెప్పుకోవటం కాదు. దానికి తగిన వ్యవస్థను పాలకులు రూపొందించాలి. ముఖ్యంగా అతిధులు వస్తే దేవునికే భోజనం ఆలస్యంగా పెట్టె విధానం మారాలంటే ఇక్కడ పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థ ఉండాలి. వచ్చే అతిధులకు ఇక్కడ ఆచార వ్యవహారాల గురించి తెలపాలి. సమయ పాలనపై పాలకులకే చిత్తశుద్ది లేకుంటే ఇక భక్తులకు ఎలా ఉంటుంది?

**తండోపతండాలుగా జనం:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు. రూ.200దర్శన టిక్కెట్లు 1293 రూ.50ల టిక్కెట్లు 477 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. ఛైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2202 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 878, రూ.1500ల టిక్కెట్లుతో 260మంది., రూ.2500ల టిక్కెట్లు 206, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 62 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 72 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 26. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

# రైల్వే డీజిల్ షెడ్డు కార్మికుడిని కబళించిన మృత్యువు..



రైల్వే డీజిల్ ఇంజన్‌లో చోటు చేసుకున్న ప్రమాదం (ఇన్‌సెట్ మృతి చెందిన కార్మికుడు శాంతారాం)

## శాంతారాం మృతికి సమన్వయ లోపమే శాపమా?

### రైల్వే వర్గాల్లో తీరని విషాదం..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త:** జీవితమనే రంగస్థలంపై మృత్యువు దేవత రాక మానదు.. తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించక మానదు.. అని మరోసారి నిరూపితమైంది. రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలోని డీజిల్ షెడ్‌లో పని చేస్తున్న డి.శాంతారం (55) అనే కార్మికుడు ఆదివారం విధులు నిర్వహిస్తుండగా సమన్వయ లోపం కారణంగా మృత్యువు కబళించి మృతి చెందాడు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ యాంత్రిక విభాగం, పవర్ ప్యాక్‌సెక్షన్‌లో టెక్నీషియన్-1గా పని చేస్తున్న శాంతారాం తన రోజు వారి విధుల్లో భాగంగా ఆదివారం ఉదయం డీజిల్‌షెడ్‌లో 16603 డీజిల్ ఇంజిన్‌లో యాంత్రిక విభాగంలో పని చేస్తున్న సమయంలో, డీజిల్ ఎల్కట్రికల్ వింగ్‌లో పని చేస్తున్న అనిల్ కంప్లేషర్ ఫ్యాన్‌కు చెందిన బటన్ నొక్కడంతో అప్పటికే ఇంజిన్‌లో పని చేస్తున్న శాంతారం కంప్లేషర్ ఫ్యాన్ వేగానికి తునాతునకలై మృతి చెందాడు. శాంతారంకు భార్య కల్పన భాయి, వేద, శ్రావ్య అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రమాద సమాచారం తెలియగానే రైల్వే వర్గాల్లో విషాధ ఛాయలు అలుముకున్నాయి. అదనపు డీఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి, గజలక్ష్మి, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, అదనపు సిఎంఎస్ డాక్టర్ మురళీ మోహన్, డిఎంఓ డాక్టర్ శశికాంత్‌రెడ్డి, డిఎస్‌సి మురళీకృష్ణ, వన్‌టౌన్ సిఐ రామసుబ్బయ్య, ఐపిఎఫ్ బెనయ్య, స్థానిక వన్‌టౌన్, ఆర్‌పిఎఫ్ దళానికి చెందిన సిబ్బంది, ఎడిఎంఇ నవీన్‌కుమార్, మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ క ఆర్యదర్శి మల్లికార్జున, డీజిల్ షెడ్‌కు చెందిన కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు షెడ్డుకు చేరుకుని ఇంజిన్‌లో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని తీసే చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. ఈ విషాదభరిత దుర్ఘటనకు సంబంధించి అంతర్గతంగా శాఖ పరంగా అంతర్గత విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని రైల్వే అధికార వర్గాలు తెలిపాయి.

# ప్రధాని కనుసన్నల్లో ఎపి ప్రభుత్వం పనిచేస్తోంది

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సిఎం జగన్ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కనుసన్నల్లో పనిచేస్తోందని సిపిఐ నేత డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. కేంద్రం ఎటువంటి బిల్లు ప్రవేశపెట్టినా జగన్ వెనుకా ముందులేకుండా, అధ్యయనం లేకుండా సమర్థిస్తున్నారని తెలిపారు. బిజెపి, వైఎస్సార్సీ పేరు మాత్రమే మార్పు, రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. ఎపికి, తెలంగాణాకు ప్రధాన శత్రువు బిజెపినే అన్నారు. విజయవాడలో ఈ రోజు డాక్టర్ కె.నారాయణ మీడియాతో మట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేసారు. జగన్ సిబిఐ విచారణలో జాప్యానికి కారణం ఇదేనన్నారు. ప్రధానికి అనుకూల రీతిలో వ్యవహరిస్తున్నారు కాబట్టే జగన్‌పై ఎటువంటి చర్యలు లేవన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత సుదీర్ఘకాలం బెయిల్‌పై బయట ఉన్న వ్యక్తి జగన్ అని చురకలు అంటించారు. ఆర్థిక నేరాలు చేసినట్లు ఆధారాలు ఉన్న జగన్ బయటే ఉన్నారన్నారు. సిబిఐ కుడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందన్నారు. విభజన చట్టం అమలు చేయకుండా రాష్ట్రాన్ని నాశనం చేసారని విమర్శించారు. అనుకూలరీతిలో ఉంటే ఒక విధంగాను, వ్యతిరేకంగా ఉంటే మరో విధంగా జగన్ తీరు ఉందని, తెలంగాణాలో ఏపీ ప్రభుత్వాలు బిజెపితోనే ఉన్నాయన్నారు. ఎపిలో టిడిపి, జనసేనలు కుడా



భారతీయ జనతా పార్టీతోనే ఉండటం దురదృష్టమన్నారు. వాళ్ల ఎజెండా ముఖ్యమంత్రి కావడం, తమ ఎజెండా ప్రజల సమస్యల పరిష్కారమన్నారు.

మోడీ శంకుస్థాపన చేసిన రాజధాని అమరావతి ఆగిపోయిందన్నారు,. దగ్గుబాటి పురం దేశ్వరి మంచి నాయకురాలేన్నారు. బిజెపిలో ఉండి ఆమె ఏమీ చేయలేరని నారాయణ అన్నారు. ఎపి బిజెపి అధ్యక్షురాలిగా ఆమె రాష్ట్రానికి ఏమీ చేస్తారని ప్రశ్నించారు. బిజెపి కేంద్ర పెద్దలు జగన్‌తో కలిసి ఉంటారన్నారు. పవన్‌తో పొత్తు అంటార న్నారు. మతోన్మాద భారతీయ జనతాపార్టీకి ఎవరు మద్దతు ఇచ్చినా వాళ్లు తమకు రాజకీయ ప్రత్యర్థులేనన్నారు. సిపిఐ చేపట్టిన బస్సు యాత్రకు మించి స్పందన లభిస్తోందన్నారు.


వార్త

మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.

-బ్లైస్ పాస్కల్


# హింసలేని ఎన్నికలు పాక్‌లో సాధ్యమా?

ఉగ్రకార్యకలాపాలు, ఉగ్రస్థావరాలకు పెట్టిందిపేరుగా ఉన్న పాకిస్థాన్‌లో నెల కొన్న అంతర్గత ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడిందనుకుంటే ఇపుడు రాజకీయ అస్థిరత వెంటాడుతోంది. ప్రస్తుత సంకీర్ణ కూటమి ప్రభుత్వ ప్రధానిషెహబాజ్ షరీఫ్‌ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లారు. దీనితో ఇపుడు ఆపద్ధర్మ ప్రధాని పాక్ పాలనను కొనసాగిస్తున్నారు. అయితే ఈసారైనా గతానికి భిన్నంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరుగుతాయా అనుకుంటే అదిపొరపాటే. 336 స్థానాలున్న నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా దేశాధ్యక్షుడికి ప్రధాని సిఫారసు చేయడంతో ఇపుడు ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతోంది. 2014నుంచి చూస్తే పాక్‌లోజరిగిన ఎన్నికలన్నీ కూడా రక్తసిక్తమే. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో హింస ఎప్పుడూ అక్కడ సాంప్రదాయంగా నమోదవుతోంది. డజన్లకొద్దీ జరిగిన బాంబు పేలుళ్లు, దాడుల్లో 2013 ఎన్నికలపుడు వందలమంది చనిపోయారు. ఖైబర్ ఫక్తూన్‌క్వాలో పేలుళ్ల కారణంగా అవామి నేషనల్‌పార్టీ ఎన్నికల ప్రచారమే నిలిపివేసింది. దక్షిణాసియా ఉగ్రవాద గణాంకాలుసేకరించేపోర్టల్ ప్రకారంచూస్తే ఆకాలంలో మొత్తం రెండువేలకుపైగా కేసులు నమోదయ్యాయి. ఐదువేలమంది చనిపోయారు. ఇక 2018లో కొంతద సజావుగానే జరిగినా ప్రత్యర్థులే లక్ష్యంగా హత్యలు, ఆత్మాహుతి దాడులు జరిగాయి. రాజకీయ పార్టీల సమావేశాలు కాకుండా పోటీచేసే నాయకులపైనే ఉగ్రవాదులు గురిపెట్టారు. మొత్తం 164 భారీ దాడులుజరిగితే 600 మందికిపైగా చనిపోయారు. భద్రతాధికారులు, సాధారణ పౌరులేకాకుండా వివిధ పార్టీల కార్యకర్తలు సైతం మృతిచెందారు. వచ్చే ఏడాదిప్రారంభంలో ఇపుడు మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈకారణంగా చూస్తే ఈ ఏడాది మొదటి ఆరునెలల్లోనే 230 దాడులు జరిగాయి.500 మందికిపైగా చనిపోయారంటే గతంకంటే ఎక్కువేనని చెప్పాలి. ఇక పార్టీలపరంగాచూస్తే అవామి నేషనల్‌పార్టీ ఐదేళ్లకాలంలోనే ఎక్కువగా దాడులు జరిగాయి. ఎన్నికలముందు పార్టీకార్యకలాపాలు నిలిపివేయాలన్న ఒత్తిళ్లకూడా పార్టీ అధినేత ఎదుర్కొన్నారు. ఇపుడు ఐసిస్ ఖొరాసన్, పాకిస్థాన్ తెహ్రీక్ తాలిబన్ సంస్థలు పాక్‌లో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్ర బిందువు అయ్యాయి. ఈ సంస్థల దాడులే ఎక్కువ ఉన్నాయి. అఫ్గానిస్థాన్‌తోసరిహద్దు పంచుకోవడం వల్లకూడా కొంత ఉగ్రవాదం మరింత పెరుగుతున్నదనడానికి కారణం అనే చెప్పాలి. ఇపుడు జరగబోయే ఎన్నికలు కూడా అటు సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి ప్రస్తుతం జైలులో ఉన్న ఇమ్రాన్ పార్టీ పిటిఐకి అగ్నిపరీక్ష వంటివని చెప్పాలి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు పాకిస్థాన్ అఫ్ఘాన్ తాలిబన్ సర్కారుతో కఠిన వైఖరిని సర్దుబాటుచేసుకుని పరిష్కారంచేసుకోవాల్సి ఉంటే పరిస్థితులు కొంత మెరుగుపడతాయని పాక్ మాజీ మంత్రులు, సీనియర్లు చెపుతున్నారు. ఈపరిస్థితుల్లో ప్రస్తుతం షెహబాజ్ హుస్సేన్ సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధాన పార్టీలంటూ ఉంటే నవాజ షరీఫ్ ముస్లింలీగ్, భుట్టో పీపుల్స్ పార్టీ, ఇమ్రాన్ సొంత పార్టీ పిటిఐల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందనడంలో అతిశయోక్తిలేదు. ఏదిఎలా ఉన్నా ఇపుడు ఖైబర్‌ఫక్తూన్ క్వా రాష్ట్రం మొత్తం ఉగ్రచర్యలతో అతలాకుతలం అవుతున్నది. ఈనేపథ్యంలో వచ్చే ఏడాది జరిగే పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జరుగుతాయని భావించలేం. పైగా పాకిస్థాన్‌లో ఏర్పడే ప్రభుత్వాలపై మిలిటరీ ప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ప్రభుత్వాలను దించేయాలన్నా, నిలబెట్టాలన్నా కూడా సైనిక యంత్రాంగం పాత్రం బలంగా ఉంటుంది. గత ప్రభుత్వాధినేత ఇమ్రాన్ పదవీచ్యుతికి ఇదికూడా ఒక కారణం అనే చెప్పాలి. గల్ఫ్‌దేశాల్లోజరిగే సార్వత్రిక ఎన్నికలు ఒక ఎత్తు అయితే పాకిస్థాన్‌లోజరిగే సార్వత్రిక ఎన్నికలు మరో ఎత్తు అనే చెప్పాలి. హింసాత్మక సంఘటనలు లేకుండా ఈదేశంలో ఎన్నికలు జరుగతాయంటే అది ఆశ్చర్యమే. ఒకవిధంగా చెప్పాలంటే పాక్‌లో జరిగే ఎన్నికలు అత్యంత ఘోరమైన ఎన్నికలుగా అంతర్జాతీయ మీడియా కూడా కోడై కూస్తుంది. ఈ అప్రతిష్టనుంచి బయటపడాలంటే ప్రస్తుత ఆపద్ధర్మ ప్రభుత్వం తక్షణ కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. పాకిస్థాన్ సెంట్రల్‌ప్రాంతంతోపాటు ఖైబర్ ఫక్తూన్‌ఖ్వా, పంజాబ్‌లో తాత్కాలిక ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పాకిస్థాన్ రాజ్యాంగం ప్రకారం దేశంలో శాంతిభద్రతలను కాపాడుతూ పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన బాధ్యత ఈ ఆపద్ధర్మ ప్రభుత్వాలదే. ఆత్మాహుతి దాడులు, బాంబుదాడులు,తుపాకీ గుళ్లమోత పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. వీటన్నింటినుంచి అధిగమించి వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీకి పైబడిన సీట్లు ఏ ఒక్క పార్టీ అయినా సాధిస్తుందా అంటే అదికూడా నిక్కచ్చిగా చెప్పలేం. అలాంటి పరిస్థితులే ఇపుడు పాకిస్థాన్‌లో నెలకొన్నాయి. ప్రజలు వివేకవంతులయితే దేశాన్ని ద్రవ్యోల్బణంనుంచి బయటపడేయడం, ఆర్థికసంక్షోభం నుంచి గట్టెక్కించడం, పన్నుభారంలేని ప్రభుత్వం నడిపించే సత్తా ఉన్నవారినే ఎన్నుకుంటే పాకిస్థాన్‌కు ప్రస్తుత పరిస్థితులనుంచి విముక్తి లభిస్తుంది. అన్నింటికంటే పాకిస్థాన్ అనుసరించే విదేశాంగ విధానం కూడా ఈ ఎన్నికల్లోకీలకం అవుతుంది. చైనా,రష్యాలతో అంటకాగడం, గల్ఫ్‌దేశాల మద్దతును మరింతగా కూడగట్టుకోవడంలో విఫలం కావడం వంటి అంశాలు ప్రస్తుత ప్రభుత్వానికి కొంత ప్రతికూలంగా ఉన్నాయి. పార్టీ సిద్ధాంతాలు ఏవయినా, భిన్న సారూప్యతలతో పార్టీలున్నా పాక్ ఆర్థికవృద్ధి ప్రధాన అజెండాగా ఎన్నికలు జరగాలి. ఆదిశగా ఆదేశ ప్రజలు కూడా చైతన్య వంతులు కావాల్సిన అత్యవసర తరుణం ఇదే.



మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.

శామ్యూల్ బట్లర్



చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.

రిచర్డ్ హూకర్

# ప్రజావాక్కు



## బాధ్యతారాహిత్యం

నిత్యావసర సరుకులు వాటితోపాటు కూరగాయలు సమస్త వస్తువుల ధరలు భగ్గుమని మండుతున్నాయి. దేశంలోని కొన్ని రాష్ట్రాలు కూడా ధరల్లానే మండుతున్నాయి. ఆ మంటల్లో పడి ఎంతో మంది మాడి మసవుతున్నారు. ఆ మాటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఆర్పలేకపోతున్నాయి. ప్రజలను కాపాడలేకపోతున్నాయి. అవమానభారంతో కొందరు, తమ ఆప్తులను పోగొట్టుకుని మరికొందరు, నిరాశ్రయులై నడిరోడ్డున నిలబడి రోధిస్తూ ఇంకొందరు ఇలా ఎందరెందరివో హృదయాలు కన్నీటి సంద్రాలు. హృదయ విదాకర దృశ్యాలతో అంధకార బందురమై విలవిల్లాడితే కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. పార్లమెంటు ఉభయ సభల్లో కూడా మణిపూర్ హింసపై చర్చ జరగలేదు. సభలో లేని వారిని లోక్‌సభ సభ్యులు కాని వీరి గురించి బిజెపి ఎమ్పిలు మంత్రులు సభలో ప్రస్తావించారు.వారిని తీవ్ర పదజాలంతో విమర్శించారు. విమర్శలు సరికావు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంటురోగాలు షురూ

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి. వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడం వలన దోమలు, ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మజీవులు, వైరస్‌లు వృద్ధి చెందుతాయి. వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం,ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్‌జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీరి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది.

- జె.మోహన్‌రావు, శ్రీకాకుళం

## వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలో ఖాళీలభర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడుమాసాలకు ఒకసారివస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడంలేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టమవుతున్నది.మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత,వేతనాలు,ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆపైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు.

-కె. రామారావు, నల్గొండజిల్లా

## విస్తరిస్తున్న సికిల్‌సెల్ వ్యాధి

సికిల్‌సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఈ వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరు 22న జరిగిన ఐక్యరాజ్య సమితి 63వ జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశం ప్రత్యేకంగా తీర్మానించింది. ముఖ్యంగా మనదేశంలో గిరిజన ప్రాంతాల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. సికిల్ సెల్ అనీమియాతోపాటు రక్త రుగ్మతలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ధ చూపిస్తున్నాయి. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పిహెచ్‌సి స్థాయిలోనే జరిపే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా తగు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కామన్ స్కూల్ విధానం అమలు చేయాలి

విద్య, ఉద్యోగం కోసం, ఉపాధి కోసమని, ఉన్నత జీవితం కోసమని, తక్కువ శ్రమతో ఎక్కువ సంపాదన అనే ఒక నిరర్థక, అసమంజస, ఆలోచనారహిత,అమానవీయ నిరంతర ప్రచారం నేడు విద్యార్థులు ఉసురుతీస్తున్నది. ప్రతివాడూ చదవడం శాస్త్రీయమైనదే. సమంజసమే కావొచ్చు. కానీ ప్రతి వానికి ఉద్యోగం కల్పించడం అసంభవం,అశాస్త్రీయం. చదువుకొన్న ప్రతి వాడిని ఉత్పత్తిలో భాగస్వామ్యంచేయాలి కదా. చదువుకున్నవాళ్ల ఉత్పత్తిలో భాగస్వామ్యం కావడం నామూషిగా చులకనగా భావించే ధోరణి వల్లే ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. విద్య మనిషి సర్వతోముఖాభివృద్ధికి అనే నినాదాన్ని సామాన్య ప్రజలకుచదువుకుంటున్న ప్రజాసమూహానికి చేరాల్సిన స్ఫూర్తిదాయక అత్యవసరం నేడుఉన్నది. అప్పుడే విద్యార్థుల బలవన్మరణాలకు పరిష్కారం లభిస్తుంది. కామన్ స్కూల్ విధానంతో విద్యార్థులు స్వేచ్ఛగాచదివే ఒరవడికి శ్రీకారం చుట్టాలి.

-గడీల సుధాకర్ రెడ్డి, హైదరాబాద్

## సరిహద్దు వదలొద్దు!

దేశసరిహద్దుల్లో ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి వెనుకాడనిమన సైనికులకు ముందుగా సెల్యూట్. ప్రత్యక్షంగా, పరోక్షంగా కారుకులైన యోధుల దూకుడు వెలకట్టలేనిది. కుటుంబాన్ని బంధుమిత్రులకు దూరంగా శారీర కంగా, మానసికంగా దృఢంగా ఉంటూ దేశప్రతిష్టను ఇనుమ డింప చేస్తున్న పోరాట వీరులకు మరోసారి వందనం. మన ప్రధాని రక్షణ రంగానికి మరింత చేయూత నివ్వాలి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నూతన చట్ట సంస్కరణలు అమలయ్యేనా?

ఈ చట్టాల్లో డిజిటల్ ఎలక్ట్రానిక్ సాక్ష్యానికి 'ఆడియో, వీడియో'లకు కూడా వీలు కల్పించారు.నేరం ఎక్కడ జరిగినా పోలీసుస్టేషన్ పరిధిలోఉన్నా కేసులు రిజిష్టరు చేసుకోవచ్చు.ఎక్కడైనా జీరో ఎఫ్.ఐ.ఆర్‌దాఖలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రజలే ఈ ఎఫ్.ఐ.ఆర్‌ను ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసేందుకు అనుమతించడం వంటి వినూత్న ప్రతిపాదనలు ఈ చట్టాల్లో ఉన్నాయి. అంతేకాదు దర్యాప్తులో భాగంగా సోదాలు నిర్వహించవలసి వస్తే సాక్షాలు బలంగా పారదర్శకంగా ఉండేందుకు ఆ సోదాలను వీడియో రికార్డుచేస్తారు.ఒకవేళ నేరస్తులు దొరుకున్నా లేదా తప్పించుకున్నా, విచారణ ప్రక్రియ ఆగదు.వారి ఆస్తులు జప్తుచేస్తారు. బ్యాంక్ లావాదేవీలు నిలిపివేస్తారు.మాధ్యేట్లో న్యాయం అందించేందుకు నిబంధనలను విధించడం వంటివి న్యాయవ్యవస్థ వేగంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

నూతన చట్టాలతో భారత పౌరులకు సత్వర న్యాయం సిద్ధించాలి. పౌర హక్కులు రక్షించబడాలి అని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుంది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోకసభలో ప్రకటించారు. అందుకు అనుగుణంగా లోకసభలో ప్రవేశపెట్టిన ఈ నూతన బిల్లుల వల్ల భవిష్యత్తులో అనేక మార్పులు రానున్నాయి. 164ఏళ్ల క్రితం బ్రిటీష్ మెకాలే రూపొందించిన ఇండియన్ పీనల్ కోడ్‌నే మనం ఇంత కాలం ఉపయోగిస్తూ వచ్చాం. కాంగ్రెస్ హయాంలో 1973లో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో కొన్ని మార్పులు ప్రవేశపెట్టినా అవి నామమాత్రమే. 1898లో బ్రిటిష్ కాలంలో రూపొందించబడిన క్రిమినల్ చట్టాలనే ఇంతకాలం అనుసరిస్తూ వచ్చాం. కాలానుగుణంగా వాటిని మార్చింది లేదు. ఆనాటి చట్టాలు బ్రిటీష్ వారు, వారి పరిపాలనా సౌలభ్యం కోసం రూపొందించుకొన్నవే. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే మొత్తం న్యాయవ్యవస్థలో పాతచట్టాలను సంస్కరించి, నూతనంగా తిరిగి రాసేందుకు దేశంలోని న్యాయ నిపుణులకు ఈ బాధ్యతలు అప్పగించింది. కొన్నేళ్ల కృషి తర్వాత ఈ న్యాయ సంహితకు సంబంధించిన చట్టాల నమూనా రూపొందించారు. సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక మార్పులకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు తెచ్చారు. ఇంతకాలం నేరస్తులు శిక్షపడకుండా స్వేచ్ఛగా తిరుగుతూ, మరిన్ని నేరాలకు పాల్పడుతున్న సామాజిక అస్థిర స్థితిని మనం ఇంతకాలం చూస్తూనే ఉన్నాం. ఆ ముష్కరులు అశాంతికి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ధోరణులను మనం రోజూ మీడియాలో చూసేదే.వీటిని అరికట్టాలంటే చట్టంలో లోపాలు సవరించి పోలీసు, న్యాయవ్యవస్థలో సంస్కరణలు జరిగితీరాలి. పాతచట్టాల పేర్లలో మార్పు తెచ్చారు. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో చేయబోయే కొత్త చట్టం 'భారతీయ న్యాయ సంహిత'2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానాల్లో కొత్త చట్టం 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత' 2023 బిల్లును తెచ్చింది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానాల్లో కొత్త చట్టం 'భారతీయ సాక్ష్య సంహిత బిల్లు' 2023ను రూపొందించింది. ఈ మూడు బిల్లులను మరింత లోతుగా పరిశీలన జరిపి లోపరహితంగా చూడటం కోసం పార్లమెంటరీ ప్యానల్‌కు పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఇప్పటి వరకు పాతకాలం నాటి చట్టాలు నేరస్తులను శిక్షించడమే తప్ప న్యాయం చేయడంలో విఫలమైనాయి. కేసుల విచారణలో అనవసరమైన, అంతులేని జాప్యాన్ని సత్వరన్యాయం కలిగించే ఉద్దేశంతో ఈ కొత్త చట్టాలను రూపొందించారు. న్యాయ ప్రక్రియలో సరళతర విధానాలను ప్రవేశపెట్టారు. కాలం చెల్లిన వాటిని రద్దుచేశారు. సాక్షాలను సమన్యాయపరంగా శిక్ష పడాల్సిన వారు తప్పించుకోకుండా చూడటం, పిల్లలు, స్త్రీల పట్ల జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించడం దేశ వ్యతిరేక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేయడం, ఈ చట్టాల లక్ష్యంగా ప్రకటించారు. వీటిల్లో చట్టపరమైన అంశాలు, వ్యవస్థ పనితీరు, నిర్వాహణా అంశాలు చర్చకు వస్తాయి. రాజ్యాంగాన్ని పలుమార్లు మార్చినా న్యాయవ్యవస్థ తీరుతెన్నులుమాత్రం మార్పులు రాలేదు. ఇప్పటికే దాదాపు ఐదు కోట్ల కేసులు వివిధ



కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. స్త్రీలపై సామూహిక అత్యాచారాలు, ప్రజల ఆస్తుల విధ్వంసాలు, పిల్లల పట్ల క్రూరంగా వ్యవహరించడం వంటి ఘోరమైన నేరాలకు పాల్పడిన వారు సైతం తప్పించుకొని తిరుగుతూ ఉంటే అమాయకులు జైళ్లలో మగ్గుతున్నారు. అమాయకులను కాపాడి నేరస్తులను శిక్షించాల్సిన న్యాయవ్యవస్థ న్యాయమూర్తుల కొరత సిబ్బంది కొరతలతో నత్తనడకన నడుస్తుంది. కేసుల తీరు,కేసుల సంఖ్య ఆధారంగా ఇంకా అనేక ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చేయవలసి ఉంది. కోర్టులు పని చేసే వేళలు,పనిగంటలు నిర్ణయించాలి. కోర్టుల సెలవులపై సమీక్ష జరపాలి. చిన్నచిన్న నేరాలకు పాల్పడిన అభాగ్యులు విచారణ జాప్యంతో దీర్ఘకాలం శిక్షలు అనుభవిస్తున్నారు. ఇక మీదట అలా జరగకుండా చూడాలని మోడీ ప్రభుత్వం భావిస్తుంది. దీనికితోడు ఈ చట్టాల్లో డిజిటల్ ఎలక్ట్రానిక్ సాక్ష్యానికి 'ఆడియో, వీడియో'లకు కూడా వీలు కల్పించారు. నేరం ఎక్కడ జరిగినా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నా కేసులు రిజిష్టరు చేసుకోవచ్చు. ఎక్కడైనా జీరో ఎఫ్.ఐ.ఆర్‌దాఖలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రజలే ఈ ఎఫ్.ఐ.ఆర్‌ను ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసేందుకు అనుమతించడం వంటి వినూత్న ప్రతిపాదనలు ఈ చట్టాల్లో ఉన్నాయి. అంతేకాదు దర్యాప్తులో భాగంగా సోదాలు నిర్వహించవలసి వస్తే సాక్షాలు బలంగా పారదర్శకంగా ఉండేందుకు ఆ సోదాలను వీడియో రికార్డు చేస్తారు. ఒకవేళ నేరస్తులు దొరుకున్నా లేదా తప్పించుకున్నా,విచారణ ప్రక్రియ ఆగదు.వారి ఆస్తులు జప్తు చేస్తారు. బ్యాంక్ లావాదేవీలు నిలిపివేస్తారు. మాధ్యేట్లో న్యాయం అందించేందుకు నిబంధనలను విధించడం వంటివి న్యాయ వ్యవస్థ వేగంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి. డిజిటల్ సాంకేతికత వల్ల కేసుల ఫైల్ ట్యాంపరింగ్ జరిగే అవకాశం ఉండదు. సాక్షాలు నిర్ధారించడం సులభతరం అవుతుంది. లైంగిక హింసకు గురైనటువంటి ఒక స్త్రీ వాంగ్మూలాన్ని ఆమె నివాసంలోనే మహిళా మెజిస్ట్రేట్ రికార్డు చేయడమే గాక, ఆమె పేరు బయటపెట్టడాన్ని శిక్షార్హంగా చేశారు. మైనర్లపై లైంగికదాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తారు. మరణశిక్షలు విధించవచ్చు. మూడు సంవత్సరాల కంటే తక్కువ శిక్షపడే నేరాలకు పాల్పడిన వారిని డియస్పీస్థాయి అధికారి అనుమతి లేకుండా అరెస్టు చేయడానికి ఇకపై అవకాశం ఉండదు.దీనివల్ల అభాగ్యులను ఇష్టానుసారం అరెస్ట్ చేయడానికి వీలు ఉండదు. అరెస్ట్ అయిన సమాచారాన్ని ఇకపై దాచిపెట్టకుండా సరైనటువంటి వ్యవస్థను ఏర్పాటుచేయవలసి ఉంటుంది. ప్రతిజిల్లాలో ప్రతి పోలీసుస్టేషన్‌లో అరెస్టుకు బాధ్యత వహించేందుకు, అరెస్టు అయిన వారి వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలియచేసేందు కు ప్రభుత్వాలు ఒక అధికారాని నియమించాల్సి ఉంటుంది. ఏ బాధితుడికైనా దర్యాప్తు ప్రగతిని 90రోజుల్లోపు చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుంది.ఒక కేసులో దర్యాప్తు 140 రోజుల్లోపూర్తిచేసి, చార్జిషీటును 90రోజుల్లోపు దాఖలు చేయవలసి ఉంటుంది.న్యాయాధికారులు చార్జిషీట్ దాఖలైన వెంటనే 60 రోజుల్లో కోర్టు ఆరోపణలను నిర్ధారించి,విచారణ జరిపి 30 రోజుల్లో తీర్పును వెలువరించాల్సి ఉంటుంది.ఏడురోజుల్లో తీర్పు కాపీని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సిఉంటుంది. తమ గరిష్ట శిక్షలో సగానికిపైగా శిక్ష అనుభవించినా విచారణలో ఉన్న ఖైదీలకు ఎవరి ప్రమేయం లేకుండానే బెయిలు లభిస్తుంది.ఇక తరచూ వాయిదాలు కోరకుండా వాయిదాల సంఖ్య పరిమితంచేశారు. వేరే కోర్టులో విచారణ ఉన్నదని వాయిదా కోరి, కేసును ఆలస్యం చేయడానికి ఇకమీదట వీలుండదు. సాక్షుల భద్రతకు కూడా కొత్తచట్టాల్లో కట్టు దిట్టమైన ఏర్పాటు చేశారు.ఎఫ్.ఐ.ఆర్. ఛార్జిషీట్ నుంచి కోర్టు తీర్పులవరకు అన్నీ ఇక డిజిటల్ రూపంలోనే డాక్యు మెంట్లు ఉంటాయి. వాద, ప్రతివాదాల వివరాలు పొందేందుకు ఇరు పక్షాలకూ వీలుకల్పించారు.ఈ కొత్త చట్టాలను పార్లమెంట్ సెలక్ట్‌కమిటీ పరిశీలించి అభ్యుదయలక్షణాలు తీసుకురావడంలో మేధావులు,న్యాయ నిపుణులు, సామాజిక,ఆర్థిక,శాస్త్రవేత్తల సలహాలు కోరవచ్చు.ఈ నూతన చట్టాలతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలని ఆశిద్దాం.ఈనూతన చట్టాల్లో ప్రజలు స్వాగతించవలసిన అనేక అంశాలు ఇమిడి ఉన్నాయి. ●

# సమష్టి కృషే భక్తుల భద్రతకు భరోసా!

కైలాసాని శివప్రసాద్

తిరుమల నడకదారిలో గత శుక్రవారం ఆరేళ్ల చిన్నారిని చిరుత బలి తీసుకోవడం బాధాకరం. జూన్ 23వ తేదీన అయిదు సంవత్సరాల బాలుడు చిరుత దాడిలో గాయపడ్డాడు. వరుస ఘటనలతో కాలిబాటన శ్రీవారి దర్శనానికి భక్తులు బెంబేలెత్తుతున్నారు. భక్తులలో నెలకొన్న భయాందోళనలు తొలగించి వారిలో ధైర్యం నింపవలసిన బాధ్యత ఆలయ అధికారులపై ఉంది. అందులో భాగంగా టిటిడి పాలకమండలి నూతన అధ్యక్షులు టిటిడి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశమై అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం. కాలినడకన తిరుమలకు వెళ్లే ప్రతి భక్తునికి చేతికర్ర ఇవ్వడం, అలిపిరి నుండి తిరుమల వరకు వన్యప్రాణుల కదలికలు గుర్తించేందుకు అయిదు వందల కెమరా ట్రూప్స్, డ్రోన్‌లు ఏర్పాటు, కీలక ప్రాంతాల్లో ఇరువైపులా ముప్పై అడుగుల వరకు ఫోకస్ లైట్ల ఏర్పాటు, అలిపిరి, గాలిగోపురం, ఏడవ మైలురాయి వంద సూచికలు, లఘుచిత్రాలు ప్రదర్శించి స్వీయ రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి భక్తులకు తెలియచేయడం, పన్నెండు సంవత్సరాల లోపు పిల్లలను ఉదయం అయిదు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలలోపు మాత్రమే నడక దారిలో శేషాచలవాసుని దర్శనానికి అనుమతించడం, ఉదయం ఆరుగంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలను అనుమతించడం, జంతువుల సంచార పర్యవేక్షణ కొరకు వైల్డ్ లైఫ్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసి దానిలో 24 గంటలు వైద్యులను అందుబాటులో ఉంచడం, తర్ఫీదు పొందిన ఫారెస్ట్ సిబ్బందిని అడుగడుగునా భక్తుల భద్రత కొరకు నియమించడం, నడక మార్గంలో వ్యర్థ పదార్థాలను వేసే హోటళ్ల, దుకాణాదారుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి ముఖ్యమైనవి. అదే విధంగా భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న వారిని ఇతర మార్గాలలో కూడా వెళ్లేందుకు టిటిడి అనుమతిని ఇచ్చింది. నడక దారిలో గుంపులు గుంపులుగా వెళ్లమని, సాదు జంతువులకు ఆహార పదార్థాలు పెట్టవద్దని భక్తులకు టిటిడి సూచించింది. కేంద్ర అటవీశాఖాధికారుల సూచనలకు అనుగుణం




గా నడక మార్గంలో కంచె ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని టిటిడి నిర్ణయించింది. నడక దారిలో కంచె ఏర్పాటు చేయమని దశాబ్దాల తరబడి భక్తులు ప్రభుత్వాన్ని టిటిడి అధికారులను కోరుతున్నారు. ఆ ప్రదేశంలో కంచె నిర్మించాలంటే కేంద్ర అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. భక్తుల భద్రతకు టిటిడి ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో! అటవీ శాఖ వారు కూడా వన్యప్రాణుల ప్రాణాలు, భద్రతకుఅంతే ప్రాముఖ్యత ఇస్తారు. ఈ పరిణామం వల్లే టిటిడి అధికారులు, అటవీశాఖ అధికారులమధ్య సమన్వయం లోపించిందనే వార్తలు చాలా కాలంగా ప్రజలలో బలంగా ఉన్నాయి. పర్యవసానంగా భక్తుల భద్రతను గాలికి వదిలేశారనే అపవాదు టిటిడి, ఫారెస్ట్ అధికారులు మూటగట్టుకోవడం శోచనీయం. అటవీశాఖ సంపద, వన్యప్రాణుల భద్రత విషయంలో అటవీశాఖ నియమాలు చాలా కఠినమైనవి అనడంలో ఎటువంటి సందేహంలేదు. సుమారు పదిహేను వందల సంవత్సరాల క్రితం తిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల ఆధ్యాత్మిక మనోభావాలకు నిలువుటద్దం అనడంలో ఎటువంటి సందేహంలేదు. ప్రతిరోజు ఎనభై వేల నుంచి ఒక లక్ష వరకు భక్తులు ఆపదమొక్కుల వాని దర్శన భాగ్యం కొరకు తిరుమలకు వస్తూ ఉంటారు. వారిలో ఇరవైవేలనుంచి ముప్పైవేల వరకు అలిపిరి నడక మార్గంలో వస్తూ ఉండడం గమనార్హం. అదేవిధంగా గతంలో కూడా అటవీ ప్రాంతం దాటి జనావాసాలైన తిరుపతిలోని రుయా ఆస్పత్రి, స్విమ్స్,పద్మావతీ ఆస్పత్రి ప్రాంగణాలలో చిరుత సంచరించి కలకలం సృష్టించింది. ఈ పరిణామాలు అన్నీ అటవీశాఖ పనితీరుపై ప్రజలలో తీవ్ర అసంతృప్తిని కలిగేటట్లు చేస్తున్నాయి. కనుక అటవీశాఖాధికారులు ఇప్పటికైనా మేల్కొని భక్తులు, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించే చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి భక్తులు,ప్రజలలో నెలకొన్న భయాందోళనలు తొలగించాలి. అదే సమయంలో అటవీశాఖకు అన్నివిధాలా సహకారం అందించాల్సిన బాధ్యత ఆర్థికంగా,అన్ని విధాలుగా బలీయమైన స్థితిలోఉన్న టిటిడిపై కూడా ఉందనేది నిర్వివాదాంశం. అదేవిధంగా భక్తులు కూడా చిన్నపాటి స్వీయ జాగ్రత్తలతో నడక మార్గంలో క్రూరమృగాల వలన ఎదురయ్యే ప్రమాదాల నుంచి పూర్తిగా బయటపడవచ్చు. భక్తులు ప్రతిఒక్కరూ భయాన్ని వదలి సంబంధిత అధికారుల సూచనలు తూచతప్పక పాటిస్తూ భద్రతా సిబ్బందికి సహకరించినప్పుడే అది సాధ్యమవుతుంది. టిటిడి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించినప్పుడే భక్తుల భద్రతకు భరోసా ఏర్పడుతుందని ఈ పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. ●

# ఆర్థికవ్యవస్థపై వినియోగ ధరల సూచి ప్రభావం

జి.కిషోర్‌కుమార్

నిర్ణీత ప్రాంతాలలో నిర్దిష్ట జన సమూహం వినియోగించే వస్తుసేవల రిటైల్ ధరలలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు కొలమానంగా వినియోగించే ధరల సూచీ కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ). అనేది నిర్ణీత సమయంలో నిర్దేశిత ప్రాంతాలలో ప్రజలు వినియోగించే వివిధ వస్తుసేవల ధరలలో వచ్చే మార్పులను నిర్ధారించే ప్రామాణికంగా పరిగణించినప్పుడు క్షేత్రస్థాయి మార్కెట్‌లో వస్తు సేవల వాస్తవ ధరల ప్రభావం ఈ ప్రక్రియలో ప్రతిబింబించడం లేదనేది గమనార్హం. ద్రవ్యోల్బణ గణనకు, వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) సహకారిగా ఉంటూ సగటు మనిషికి ధరల పెరుగుదల తీరుతెన్నులను తెలియచేసే ప్రధాన కొలమానంగా నిలిచి ప్రజల జీవన వ్యయాన్ని నిర్ధారించవలసిన ఈ సూచి దీనికి భిన్నంగా నియంత్రణా సంస్థలు నిర్దేశించిన పరిమితులకు లోబడి నివేదికలను విడుదల చేయడంతో ప్రభుత్వ ద్రవ్యోల్బణ గణాంకాలకు, ఆకాశాన్ని తాకుతున్న వస్తూత్పత్తుల వాస్తవ ధరలకు సారూప్యత ఉండడం లేదు. రిజర్వ్‌బ్యాంకు ద్రవ్య పరపతి విధాన సమీక్షలకు కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కీలక భూమి పోషించటం తోపాటుగా, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలన్న రిజర్వ్‌బ్యాంకు ప్రాథమిక లక్ష్యానికి సిపిఐ గణాంకాలు అత్యంత ఉపయుక్తం. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం స్థాయిని బట్టి రిజర్వ్‌బ్యాంకు మానిటరీ పాలసీ, రెపోరేటు వంటి అంశాల మీద నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ లెక్కింపు ప్రక్రియ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం, నియంత్రణా సంస్థలు తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. ఆర్థిక వ్యవస్థలో పొంచివున్న సవాళ్లను, సంక్షోభ ప్రభావాన్ని ఎదుర్కొవాలంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన సమాచారం, డేటాలో ఖచ్చితత్వం అనివార్యం. వస్తుసేవల విలువ, గణన, వివిధ బాస్కెట్‌లుగా పరిగణించడంతోపాటుగా బాస్కెట్‌లో ఉన్న ప్రతి ఐటమ్‌కు వినియోగదారుల అభిరుచులలో మార్పులకనుగుణంగా, వాటిని ఉపయోగించే తీరునుబట్టి వెయిటేజ్ ఇవ్వడం జరుగుతుంది. విద్య, కమ్యూనికేషన్, రవాణా, వినోదం, దుస్తు లు, ఆహారం, పానీయాలు, గృహ, వైద్య సౌకర్యాలు వంటి వివిధ కేటగిరిలుగా విభజించి వినియోగదారుల ధరల సూచీని గణనచేస్తారు. వివిధ గ్రూపులు, సబ్ గ్రూపుల కూర్పుతో వెయి టేజీపరంగా చూసినప్పుడు ఆహారం, పానీయాలకు 45.86 శాతం, పాన్ తొబాకో ఉత్పత్తులు2.38 శాతం, దుస్తులు, పాద రక్షలు 6.53 శాతం, హౌసింగ్ 10.07 శాతం,ఇంధనం,విద్యుత్ 6.84 శాతం ఇతరాలు 28.32 శాతంగా కన్జ్యూమర్ ప్రైజ్ ఇండెక్స్ నిర్మాణం ఇమిడి ఉంది. నిత్యావసారాలైన బియ్యం కిలో రూ.60కి చేరి 26 కిలోల బస్తా రూ. 1550 మేరకు, కందిపప్పు వంటివి అతిస్వల్ప కాలంలోనే కిలో 100 నుంచి 150కి, వెల్లుల్లి 80 నుంచి 170కి, అల్లం 80 నుంచి 200 రూపాయల స్థాయికి చేరి, సామాన్యుడికి కొనుగోలు శక్తిని హరించివేస్తున్నాయి. మరొక పక్క గతంలో వాడిన విద్యుత్‌కు కూడా సర్దుబాటు ఛార్జీల పేరు తో అదనపు భారాలు, నియంత్రణ లేని పాఠశాలల ఫీజులు వంటి భారాలు, సామాన్యుడికి అందు బాటులో లేని కార్పొరేట్ వైద్యం, ప్రజల జీవన ప్రమాణస్థాయిని దిగజారుస్తున్నాయి. వాస్తవ ధరల భారాల తీరుకు భిన్నంగా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కూర్పులో అంశాలుగా ఇమిడివున్న వెజి టబుల్స్ 6.04 శాతం, వంటనూనె లు 3.56 శాతం, ఫ్రూట్స్ 2.89 శాతం, రవాణా, కమ్యూనికే షన్ 8.59 శాతం విద్య, 4.46 శాతంగా మాత్రమే వెయిటేజ్ ఇవ్వడం అంతరాలకు అద్దం పడుతుంది. కన్జ్యూమర్ ప్రైస్‌ఇండెక్స్ బాస్కెట్ పరిమాణంలోని అంశాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల నుండి 448ఐటమ్స్, పట్టణ ప్రాంతాల నుండి 460 ఐటమ్స్ ప్రాతిపదికగా సర్వేను నిర్వహిస్తారు. రిటైలర్స్, సర్వీస్ ప్రొవైడర్స్, ప్రభుత్వ విభాగాల వంటి వివిధ మూలాల నుంచి స్టాటిస్టికల్ ఏజెన్సీలు ఈ సమాచారాన్ని రాబడతాయి. అయితే బాస్కెట్‌లోని వస్తువులకు ఇచ్చే వెయిటేజ వినియోగదారుల అభిరుచులు, ఖర్చుల తీరుతెన్నులలో వచ్చే మార్పుల ఆధారంగా సర్వే ప్రామాణికంగా నిర్ణయించ బడుతుంది. దేశంలోని 1114 పట్టణ, 1181 గ్రామీణ ప్రాంతాల మార్కెట్ల నుంచి వివరాలను నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ నెలవారీ ప్రాతిపదికన సమాచారం సేకరిస్తుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో వంటనూనెల దిగుమతుల ప్రభావంతో ఏర్పడిన ధరల పెరుగుదల పరిస్థితులు, ఇటీవల కాలంలో సంభవించిన తీవ్ర వరదలు, వానల వలన కూరగాయలు, పండ్ల సరఫరాలో కొరత వల్ల ఏర్పడిన ధరల పెరుగుదల వంటి వాస్తవ పరిస్థితుల నేపథ్యాన్ని వినియోగదారుల సూచీ విస్మరిస్తోంది. ప్రపంచీకరణ పేరుతో అంతర్జాతీయంగా మార్కెట్లు అనుసంధానమైన నేపథ్యం లో వివిధ వస్తూత్పత్తులు డిమాండ్- సప్లయ్ సూత్రీకరణలకు భిన్నంగా, వ్యవసాయ సరుకులను ఫూచర్, ఫార్వార్డ్ ట్రేడింగ్‌లకు అనుమతించడం వలన స్పెక్యులేషన్ వ్యాపార ప్రక్రియ ద్వారా పెరుగుతున్న ధరలు జన బాహుళ్యంలోపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో మార్పులను అంచనా వేసి వ్యాపార వ్యూహాలకు, రిజర్వ్‌బ్యాంకు ద్రవ్యపరపతి విధాన నిర్ణయ ప్రామాణికతకు, ఉద్యోగుల, పెన్షనర్ల కరవు భత్యం గణనకు కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కొలమానం. ఈ నేపథ్యంలో కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ రూపకల్పనలో లోపభూయిష్ఠత కారణంగానే పెరుగుతున్న ధరల కనుగుణంగా కరవుభత్యం పెరగకపోవడానికి కారణమని వేతన జీవులు పెన్షనర్ల ప్రధాన ఆరోపణ. ఈనేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రమాణాలకు అనుగుణంగా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ బేస్ ఇయర్‌ను పది సంవత్సరాలకొకసారి మార్పుచేయడం, సాంకేతికత, టెక్నాలజీలో వస్తున్న మార్పులను అంచనా వేయడం, మారుతున్న జన బాహుళ్యం ప్రాముఖ్యతలు, అభిరుచులకు అనుగుణంగా పరిస్థితులను అధ్యయనం చేయడం, భారంగా మారిన విద్య, వైద్యం, చమురు, విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలను ఖచ్చితత్వంతో కూర్పు చేయడంతోపాటు వినియోగదారుల ధరల సూచీ ప్రజల జీవన ప్రమాణస్థాయి, కొనుగోలు శక్తి ప్రతిబింబించేలా ప్రాధాన్యతలతో రూపొందించడం అనివార్యం. ●

# రష్యా 'లూనా చంద్రయానం' విఫలం



## జాబిల్లి ఉపరితలం తాకే క్రమంలో కూలిపోయిన వైనం

**మాస్కో,ఆగస్టు 20:** చంద్రునిపై ప్రయోగాలకోసం రష్యా చేపట్టిన మూన్‌మిషన్ లూనా 25 విఫలం అయింది. చంద్రుడి ఉపరితలం మీద అడుగు పెట్టేక్రమంలో లూనా 25 కూలిపోయింది. దీనితో జాబిల్లి దక్షిణధృవానికి చేరువగా అడుగుపెట్టిన తొలిదేశంగా నిలవాలన్న మాస్కో ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. భారత్ చేపట్టిన చంద్రయాన్ ప్రయోగానికి పోటీగా రష్యాకు చెందిన రోస కాస్మోస్ లూనా 25 ప్రయోగాన్ని చేపట్టింది. ఇస్రో జులై 14న చంద్రయాన్3 ప్రయోగం చేపట్టగా మాస్కో ఆగస్టు 10న ఈ ప్రయోగం కొనసాగించింది. చందమామను చేరుకోడానికి చంద్రయాన్‌కు 42 రోజులు అవసరం కాగా లూనా కేవలం 12రోజుల్లోనే చంద్రుడిని చేరేలా రష్యా డిజైన్ చేసింది. ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్‌త్రీ ఈనెల 23న చంద్రడి ఉపరిత లంపై అడుగుపెట్టేలా ఇస్రో ప్లాన్ చేసింది. అంతకు ఒక్క రోజు ముందే లూనా- 25 చంద్రుడిపై దిగేలా మాస్కో ప్రణాళిక వేసింది. సుమారు 59 యేళ్ల తర్వాత రష్యా చంద్ర యాన్ చేపట్టడంతో అం దరూ ఆసక్తి చూపిం చారు. కానీ చివరి మెట్టుమీద రష్యా స్పేస్‌క్రాఫ్ట్ బోల్తా పడింది. ఇప్పుడు అందరి చూపి చంద్ర యాన్3పైనే ఉంది. చంద్రయాన్3 వేగాన్ని నియంత్రించే చివరిప్రక్రియను కూడా ఆదివారం ఉదయం విజయవంతంగా చేపట్టినట్లు ఇస్రో వెల్లడించింది. ఇక మిగిలింది చంద్రడిమీద సూర్యోదయం అయ్యాక పరిస్థితులు చూసుకుని ల్యాండర్‌ను ఉపరితలంమీదకు దింపడే. షెడ్యూలు ప్రకారమే ఇస్రో ఈప్రక్రియను చేపడుతున్నది. భారత కాలమానం ప్రకారం ఈనెల 23న సాయంత్రం 6.04 గంటలకు జాబిల్లిమీద చంద్రయాన్‌త్రీ దిగుతుందని ఇస్రో వెల్లడించింది. ఇక రష్యాపరంగా చూస్తే ల్యాండర్ వేగాన్ని నియంత్రించే క్రమంలో సాంకేతిక సమస్య వచ్చిందని అందువల్లనే కూలిపోయినట్లు మాస్కో ప్రకటించింది. 2019లో ఇస్రో చేపట్టిన చంద్రాయన్-2 కూడా దాదాపు ఇదేరీతిలో కూలిపోయింది. వాస్తవానికి ఇస్రోతో పోలిస్తే అంతరిక్షప్రయోగాల్లో రష్యా స్పేస్‌ఏజెన్సీకి మంచి అను భవం ఉంది. అద్భుతమైన టెక్నాలజీ కూడా వారి సొంతం. చంద్రయాన్3 బడ్జెట్‌తో పోలిస్తే లూనా 25 బడ్జెట్ ఎక్కువ. రష్యా అధికారికంగా వెల్లడిం చకపోయినా లూనా-25ప్రయోగం కోసం ఆదేశం రూ.1600 కోట్లు ఖర్చు చేసినట్లు అంచనా. అదే సమయంలో మూన్‌మిషన్‌కోసం ఇస్రో 600 కోట్లు ఖర్చుచేసింది. కరోనా మహమ్మారి కాలంలో కూడా కొవిడ్ వ్యాక్సిన్ కోసం తీవ్రస్థాయి పరిశోధనలు జరుగుతున్న తరుణంలో స్పుత్నిక్‌విని ప్రపంచానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ పరిచయం చేసాడు. కొవిడ్‌కు తొలి టీకాను తామే కనిపెట్టినట్లు ప్రకటించారు.ఇపుడు అదేతరహాలో చంద్రుడి దక్షిణధృవం మీద దిగిన తొలిదేశంగా ఇస్రోను వెనక్కినెట్టి ఖ్యాతిని సొంతంచేసుకునే తహతహలో పుతిన్ సర్కారుకు షాక్ తగిలింది. చంద్రుడిపై ల్యాండర్‌ను విజయవంతంగా దించితే భారత ఖ్యాతి,ఇస్రోకీర్తి విశ్వవ్యాప్తం కానుంది. చంద్రుడిపై ప్రయోగంలో ఇస్రోను వెనక్కినెట్టి ముందుకెళ్లే క్రమంలో రష్యావిఫలం కావడం ఆదేశ ప్రతిష్టకు కొంత మచ్చతెస్తున్నదనడంలో సందేహంలేదు. కాగా లూనా-25ని రష్యాలోని వోస్తోక్నీ కాస్మోడ్రోమ్‌నుంచి ఈనెల 11వ తేదీ ప్రయోగించారు. సుమారుపదిరోజులపాటు ప్రయాణించిన ల్యాండర్ కొన్నిగంటలక్రితమే చంద్రుడి ఫోటోలు కూడా పంపించింది.

మరికొన్ని గంటల్లోనే అక్కడ దిగేం దుకు సిద్ధమైన సమయంలో అదిక్రాష్ అయింది. మరోవైపు భారత్ ప్రయోగించిన చంద్రయాన్-3 ఈనెల23న సాయంత్రం చంద్రుని దక్షిణధృవానికి చేరువలోని ప్రదేశంలో దిగుతుంది.

# రష్యా క్షిపణులదాడికి ప్రతీకారం తప్పదు

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**క్యీవ్, ఆగస్టు 20:** ఉక్రెయిన్‌లోని చెర్నిహైవ్‌పై రష్యా ప్రయోగించిన క్షిపణుల దాడిలో ఏడుగురు పౌరులు మృతిచెందారు. ఈ దాడి ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. తాజా పరిణామాలకు ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. రష్యా జరిపిన ఈ ఉగ్రదాడిపై మా సైనికులు కచ్చితంగా స్పందిస్తారన్నారు. జవాబు స్పష్టంగా ఉంటుందని స్వీడన్ పర్యటన ముగింపు సందర్భంగా అన్నారు. గతనెలలో లిథువేనియాలో నిర్వహించిన నాటో శిఖరాగ్ర సమావేశానికి జెలెన్‌స్కీ హాజరయ్యారు. తర్వాత తొలిసారి విదేశీపర్యటనలో భాగంగా జెలెన్‌స్కీ స్వీడన్ వెళ్లారు. క్షిపణిదాడిలో ఆరేళ్ల పాప సోఫియా కన్నుమూసిందని, మొత్తం 15 మంది చిన్నారులు గాయపడినట్లు తెలిపారు. చెర్నిహైవ్‌క్షిపణి దాడిపై స్థానిక గవర్నర్ వ్యాచెస్లావ్ చూజ్ మాట్లాడుతూ గాయపడిన వారి సంఖ్య 148కి పెరిగిందన్నారు. రష్యా సేనలు ఆదివారం ఉదయం కుపియాన్స్క్‌పై జరిపిన బాంబు దాడుల్లో



ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు ఖర్కివ్ గవర్నర్ ఒలేహ్ సినీహుబోవ్‌చెప్పారు. మరోవైపు రష్యా కుర్స్క్ నగరంలోని రైల్వేస్టేషన్‌పై ఉక్రెయిన్‌ఝరిపిన డ్రోన్ దాడిలో ఐదుగురు గాయపడినట్లుప్రాంతీయ గవర్నర్ రోమన్ స్టార్వోయిట్ తెలిపారు. ఈ నగరం ఉక్రెయిన్‌శరిహద్దుల్లో ఉంటుంది. స్టార్వోయిట్ తెలిపిన వివరాలప్రకారం డ్రోన్‌దాడిలో రైల్వేస్టేషన్ భవనం పైకప్పు తీవ్రంగాధ్వంసమైంది. తర్వాత అక్కడ మంటలు చెలరేగాయి. కాగా ఆదివారం తెల్లవారు జామున మాస్కోవైపు దూసుకొస్తున్న మరో డ్రోన్‌ను రష్యా వైమానికదళం నిలువరించింది. ముందుగానే కూల్చివేసింది. డ్రోన్‌దాడులు పెరగడంతో మాస్కో రెండు ముఖ్య విమానాశ్రయాల్లో సేవలను నిలిపివేసింది. రష్యా భూభాగంలో డ్రోన్‌దాడులు ఎప్పుడు జరిగినా తమపనేనని వ్యాఖ్యనించేందుకు ఉక్రెయిన్ అధికారులు వెనుకంజ వేస్తారని, తాము ఆ తరహా దాడులు చేస్తున్నామో లేదో ఇప్పటివరకూ ఉక్రెయిన్ స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇటీవలికాలంలో రష్యా సరిహద్దులపై డ్రోన్‌దాడులుజరగడం సర్వసాధారణమైపోయింది. గతమేనెలలోక్రెమ్లిన్‌పై డ్రోన్‌దూసుకెళ్లినప్పటినుంచి రష్యా భూభాగంలో దాడులు క్రమంగా పెరుగుతున్నాయి. అవి విజయం కావడంతో రష్యా వైమానికదళ రక్షణ వ్యవస్థలోని లోపాలు వెలుగులోకి వచ్చాయి.

# పాకిస్థాన్‌లో బస్సు ప్రమాదం:18మంది మృతి

**ఇస్లామాబాద్, ఆగస్టు 20:** పాకిస్థాన్‌లో ఘోరరోడ్డుప్రమాదంచోటుచేసుకుంది. బస్సువాను ఢీకొడంతో 18 మంది దుర్మరణం చెందారు.పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున పంజాబ్‌రాష్ట్రంలో ఈ దుర్ఘటన జరిగింది. 40 మందిప్రయాణీకులతో కరాచి నుంచి ఇస్లామాబాద్‌కువెళుతున్న ఒక బస్సు ఇందన ట్యాంక్‌తోముందు వెళుతున్న వ్యాన్‌ను ఢీకొట్టింది.దీనితో ట్యాంక్ పేలి మంటలు చెలరేగాయి. బస్సులోకి మంటలు వేగంగా వ్యాపించడంతో 18 మంది అక్కడికక్కడే మరణించారు. 16మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలో మహిళలు, చిన్నారులున్నారు. కొందరు బస్సు కిటికీలనుంచి దూకి ప్రాణాలతో బయటపడ్డారు.మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉంది. మృతదేహాలకు డిఎన్ఎ పరీక్షనిర్వహించి వారి కుటుంబీకులకు అందచేస్తామని పోలీసులు తెలిపారు.



# కావేరి జలవివాదంపై 23న కర్ణాటకలో అఖిలపక్ష సమావేశం

## డిప్యూటీ సిఎం డికె శివకుమార్



**బెంగళూరు, ఆగస్టు 23:** కావేరి జలాల వివాదంపై ఈనెల 23వ తేదీ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్ తెలిపారు. అంతేకాకుండా కొందరు సీనియర్ పార్లమెంటుసభ్యులను కూడా ఈ సమావేశానికి రావాలని ఆహ్వానించామని, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వివాదానికి పరిష్కారం కనుగొనేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలమధ్య సుదీర్ఘకాలంగా కావేరి జలాల వివాదం నడుస్తున్న సంగతితెలిసిందే. అంతేకుండా కావేరి జల యాజమాన్య అతారిటీని కూడా ఇందుకు సంబంధించి సమావేశానికి రావాలని కోరామని, అలాగే తమిళనాడుతో జలాల పంపకానికి సంబంధించి తమ నిర్ణయాన్ని మరోసారి సమీక్షచేయాలనికోరామన్నారు. కావేరి జలయాజమాన్య బోర్డు కర్ణాటకప్రభుత్వాన్ని పదివేల క్యూసెక్కుల జలాలను తమిళనాడుకు వదిలిపెట్టాలని వచ్చే 15రోజుల్లోనే విడుదల చేయాలని తమిళనాడులో తీవ్రమంచినీటికొరత ఎదురవుతున్నందున తక్షణమే పదివేలక్యూ సెక్కులు విడుదలచేయాలని ఆదేశించింది. పదివేల క్యూసెక్కులు విడుదలచేయాలని తమకు మార్గదర్శకాలు అందాయని, కర్ణాటకలో కూడా తీవ్ర నీటి ఎద్దడి ఉందని, కొన్ని ప్రాంతాల్లో నీటికొరత కారణంగా కరవు పరిస్థితులున్నాయని అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలప్రకారం కర్ణాటకనుంచి గడచిన ఐదురోజులుగా నీటిని విడుదలచేసా మన్నారు. అంతేకాకుండా తమిళనాడుకు నీటి విడుదలపై బోర్డు జారీచేసిన నిర్ణయాన్ని మరోసారి పరిశీలన చేయాలని కోరామని డికె శివకుమార్ తెలి పారు. ఈ నీటిసరఫరా వల్ల కర్ణాటకలో సురక్షిత తాగునీటిసరఫరాకు కొరత ఏర్పడుతుందని డిప్యూటి సిఎం అన్నారు. మాజీ సీఎం బసవరాజ్‌బొమ్మై మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రైతుల బాధనలను నీటి అవసరాలను కావేరి వాటర్‌మేనేజ్‌మెంట్ అథారిటీ ముందు ఉంచలేకపోయిందన్నారు. ఇపుడు మేం సుప్రీంకోర్టులో అప్పీలు చేసి రైతుల తరపున వాదిస్తామని అన్నారు. ప్రస్తుతకాంగ్రెస ప్రభుత్వం అథారిటీ ముందు మోకరిల్లిందని, రైతులకు ద్రోహంచేసిందని అన్నారు. కావేరి నది జలాలు కర్ణాటకనుంచి తమిళనాడు పుదుచ్చేరి రాష్ట్రాలమీదుగా ప్రవహించి చివరికి బంగాళా ఖాతంలో కలుస్తుంది. కావేరి బేసిన్ మొత్తం 81,155 చదరపు కిలోమీటర్లుకాగా నదీ పరీవాహకప్రాంతం 34,273 చదరపు కిలోమీటర్లు కర్ణాటకలోను, 2866 చదరపు కిలోమీటర్లు కేరళ, మిగిలిన 44,016 కిలోమీటర్లు తమిళనాడు, పాండిచ్చేరిల్లో ఉంది.

# అమెరికాలో కర్ణాటక దంపతుల అనుమానాస్పద మృతి



**ధావణగేరె(కర్ణాటక),ఆగస్టు 20:** అమెరికాల నివసిస్తున్న దావనగెరెకి చెందిన దంపతులు కొడుకు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. జిల్లాలోని జగళూరు తాలూకా హలేకల్లు గ్రామానికిచెందినయ ఓగేశ్ హొన్నాళ(37), ప్రతిభా(35) వారి కొడుకు యశ్(6) అమెరికాలోని మేరీ ల్యాండ్‌లోని బాల్టిమోర్ నగరంలో నివసిస్తున్నారు. తొమ్మిదేళ్లనుంచి యోగేశ్ దంపతులు అమెరికాలోనే ఐటి ఇంజనీర్లుగా ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. అప్పుడప్పుడూ సొంతూరికి వచ్చి బంధుమిత్రులను కలిసేవారు. ఈవారంలోనే యోగేశ్ దావణగేరెలోని తల్లి శోభతోఫోన్‌లో మాట్లాడారు. ఏం జరిగిందో కానీ శనివారమే కుటుంబసభ్యులకు ముగ్గురి మరణవార్త అం దింది. వారు ఆత్మహత్య చేసుకున్నారని బాల్టిమోర్ పోలీసులు ప్రకటించారు. ఎందుకు ఇంత తీవ్రనిర్ణయం తీసుకున్నారో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను త్వరగా తరలించి సాయం చేయాలని ఇరువురి కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరాయి.

# పొలాల్లో కుప్పకూలిన డిఆర్డీఓ డ్రోన్

**బెంగళూరు, ఆగస్టు 20:** రక్షణ రంగ పరిశోధన సంస్థ డ్రోన్ ఒకటి ఆదివారం కర్ణాటకలో కుప్పకూలింది. చిత్రదుర్గ జిల్లా హరియూర్ తాలూకాలోని వడ్డికెరె గ్రామంలోని పొలాల్లోడ్రోన్ కూలిపోయినట్లు రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. కూలిన డ్రోన్‌ను చూసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున ప్రమాదస్థలానికి చేరుకున్నారు. గత కొంతకాలంగా డిఆర్‌డీఓ మానవరహిత వాహికలపై అభివృద్ధిపరిశోధనలు చేస్తోంది. తపస్‌పేరుతో రూపొందిస్తున్న ఈడ్రోన్‌ను ఆదివారం ఉదయం డిఆర్డీఓ పరీక్షలు చేస్తుండగానే కూలిపోయినట్లు రక్షణ అధికారులు తెలిపారు. ప్రమాదంపై రక్షణ శాఖకు సమాచారం అందించామని తెలిపారు.డ్రోన్ కూలిపోవడానికి కల కారణాలను అంచనా వేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



# కేంద్ర హోంశాఖపైనే సివిసికి అత్యధిక ఫిర్యాదులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా హోంమంత్రిత్వశాఖలోనే వచ్చాయి. తర్వాత స్థానాల్లో భారతీయ రైల్వే, బ్యాంకులు ఉన్నాయి. గత ఏడాదిలో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి కేంద్ర విజిలెన్స్ కమిషన్ నివేదికలో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి.కేంద్ర ప్రభుత్వంలో అన్ని విభాగాలకు సంబంధించి గత ఏడాది మొత్తం 1.15 లక్షల ఫిర్యాదులు వచ్చినట్లు సివిసి నివేదిక వెల్లడించింద.ఇ వీటిలో 85,437 ఫిర్యాదులు పరిష్కరించగా మరో 29 వేలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. వీటిలో 22 వేల ఫిర్యాదులుమూడునెలలకుపైగా పెండింగ్‌లో ఉన్నాయని సివిసి వెల్లడించింది. గత ఏడాది వచ్చిన మొత్తం ఫిర్యాదుల్లో అత్యధికంగా 46,643 కేంద్ర హోంశాఖ ఉద్యోగులపైనే వచ్చాయి. రైల్వేల్లో 10,850, బ్యాంకులపై 8129 ఫిర్యాదులు వచ్చినట్లు సివిసి తెలిపింది. దేశరాజధాని ఢిల్లీప్రాంతంలో ఉన్న ఉద్యోగులపై 7370 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో ఎక్కువగా ఢిల్లీ డెలప్‌మెంట్ అథారిటీలోనే ఉండగా ఢిల్లీ మెట్రో రైల్‌కార్పొరేషన్ ఢిల్లీ అర్బన్ ఆర్ట్‌కమిషన్ వంటి విభాగాలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఇక బొగ్గుమంత్రిత్వశాఖలోని ఉద్యోగులపై 4304, కార్మిక శాఖలో 4236, పెట్రోలియం శాఖ ఉద్యోగులపై 2617 ఫిర్యాదులు రాగా సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్‌లో 2150, రక్షణశాఖలో 1619 ఫిర్యాదులు వచ్చినట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వివరించింది.

# థాంక్యూ రాహుల్‌జీ..కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కాంగ్రెస్‌పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ కేంద్రపాలితప్రాంతం లడక్‌లోని లేహ్ పర్యటనలోభాగంగా పాంగాంగ్ సరస్సుకు బైక్ ర్యాలీ చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో కూడా షేర్ చేసారు. అయితే రాహుల్ బైక్ యాత్రపై కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు స్పందించారు. లడక్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రహదారులను ప్రమోట్‌చేస్తున్నందుకు రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా కిరణ్‌రిజిజు ఒక విడియోను కూడా షేర్‌చేసారు. 2012లో లడక్ రోడ్లు ఎలా ఉన్నాయి. ప్రస్తుతం అక్కడి రహదారుల పరిస్థితి ఎలా ఉందనేది తెలిపే విధంగా విడియో పోస్టుచేసారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని కేంద్రప్రభుత్వం లడక్‌లో నిర్మించిన రహదారులను ప్రమోట్ చేస్తున్నందుకు రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు. కొద్ది రోజులక్రితం కాశ్మీర్‌వ్యాలీలో పర్యాటకం ఎలా అభివృద్ధి చెందిందో ఆయన చూపించారు. ప్రస్తుతంమన జాతీయ జెండా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో శాంతి యుతంగా రెపరెపలాడుతోందని రిజిజు చెప్పారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను శ్రీనగరంలో ముగించిన సంగతిని కూడా ఆయన గుర్తు చేసారు.

## స్నేహితుడి కుమార్తెపై ప్రభుత్వ అధికారి అత్యాచారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** మహిళలు, చిన్నారులను సంరక్షించాల్సిన బాధ్యతగల పదవిలో ఉండి పశువులా వ్యవహరించాడు ఒక కామాంధుడైన అధికారి. ఢిల్లీ ప్రభుత్వంలోపనిచేస్తున్న ఒక అధికారి తన స్నేహితుడి టీనేజి కూతు రిపై ఎన్నో నెలలుగా అత్యాచారం చేస్తూ చివరికి అడ్డంగా బుక్కయ్యాడు. ఆతనికి సహకరించినందుకు ఆతడి భార్యపైన కూడా కేసు నమోదుచేసారు. ఢిల్లీప్రభుత్వంలో మహిళా శిశుసంక్షేమశాఖాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న ఒక సీనియర్ అధికారి తనస్నేహితుడు 2020లో మరణించడంతో ఆతడి మైనం కుమార్తె 14ను ఇంటికి తీసుకొచ్చాడు. అప్పటినుంచి ఆ బాలిక వారితోనే కలిసి ఉంటోంది. ఈ వ్యవధిలో ప్రభుత్వ అధికారి ఆ అమ్మాయిపైనే అనేక మార్లు అత్యాచారం చేసినట్లు మధ్యలో తాను గర్భం దాల్చగా ఆతడి భార్య కుమారుడు కొన్ని మందులిచ్చి గర్భాన్ని తొలగించారని బాలిక పోలీసుల కిచ్చిన ఫిర్యాదులో తెలిపింది. ప్రభుత్వ అధికారిపై పోక్సో చటక్టంతోపాటు ఇతర సెక్షన్లకింద కేసు నమోదుచేసామని అధికారి భార్యపైనా కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేటినుంచి ఢిల్లీలో సబ్సిడీ ధరలకే ఉల్లి



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు ప్రకటించిన ప్రభుత్వం ఎగుమతిసుంకాన్ని 40 శాతానికి పెంచడంతో ఎగుమతులను సాధ్యమైనంతగా కట్టడి చేసినట్లవుతున్నది. ఇటీవలి కాలంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉల్లిధరలు కూడా టమాటా ధరలకు సమాంతరంగా పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలోనే ఎగుమతులపై ఆంక్షలు విధించడంతోపాటు సుంకాలుపెంచడం, ఆపై దేశీయంగా సరఫరాకు అంతరాయాలు కొరతలేకుండా చూడాలని నిర్ణయించింది. ఇందు కోసం ప్రస్తుతం బఫర్‌స్టాక్‌నవుంచి సబ్సిడీ ధరలకే ఉల్లిని విక్రయించాలని నిర్ణయిం చింది. ఈఏడాది చివరి వరకూ ఉల్లిఎగుమతులపై 40శాతం సుం కం విధించేందుకు నిర్ణయించింది. ఈ ఉత్తర్వులు సోమవారం నుంచే అమలులోకి వస్తున్నాయి. ఎగుమ తులను తగ్గించగలిగితే భారత మార్కెట్‌లో తగినంతగా సరఫరాకు వీలవుతుందని భారత్ భావన. ప్రస్తుతం దేశరాజధానిలో కిలో టమాటా రూ.25కే విక్రయిస్తోంది.

అలాగే అదేస్థాయిలో కేంద్రం వద్ద ఉన్న బఫర్ స్టాక్‌నుంచి ఉల్లిని సబ్సిడీ ధరలకే విక్రయించాలని ప్రయోగాత్మకంగా దేశరాజధానిలో చేపట్టేందుకు నిర్ణయించింది. జాతీయ సహకార వినియోగరంగ సమాఖ్య తరపున ఇప్పటికే ప్రారంభించింది. సోమవారం నుంచి ఎన్‌సిసిఎఫ్ సెంటర్లలో కిలో టమాటా రూ.40, కిలో ఉల్లిపాయిలురూ.25 కే విక్రయిం చేందుకు నిర్ణయించింది. 2023-24 సంవత్స రానికి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఉల్లిని బఫర్‌స్టాక్ ఏర్పాటు చేసింది. ఈ ఏడాది బఫం కోసం అదనంగా రెండు లక్షల టన్నుల ఉల్లిని సేకరించాలని చూస్తోంది. దీనితో బఫర్‌స్టాక్ మొత్తం ఐదు లక్షల టన్నులకు చేరుతుంది. తద్వారా దేశంలో ఉల్లికొరతను సాధ్యమైనంతగా అధిగమించగలమని కేంద్ర వినియోగ వ్యవహారాలు, మార్కెటింగ్ శాఖలు భావిస్తు న్నాయి. బఫర్‌స్టాక్‌నుంచి ఢిల్లీలో ఉల్లిని విక్రయి స్తామని, మొబైల్ వ్యాన్స్, రిటైల్ ఔట్‌లెట్లద్వారా కిలో ఉల్లి 25కే కొనుగోలు చేయ వచ్చని ఎన్సీసి ఎఫ్ఎండి అనీస్‌జోసెఫ్ చంద్ర చెప్పారు.

మహారాష్ట్రలోని పింపాల్‌గావ్, ఆసియా లోనే అతిపెద్ద ఉల్లిమార్కెట అయిన లాసల్‌గావ్ మార్కెట్‌కమిటీ సహా దేశవ్యాప్తంగా ఉన్న కీలక మార్కెట్లలో ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. ఈ వర్షాకాలంలో ఉల్లి విస్తీర్ణం కూడా తగ్గింది. మరోవైపు రబీ నిల్వలు క్షీణిం చాయి. అందువల్లనే ధరలు ఇపుడుపెరుగుతూ పోతున్నాయి.

# పంజాబ్‌ను వరదలు ముంచెత్తుతుంటే పొరుగు రాష్ట్రంలో ఎన్నికల ర్యాలీలా?

## సిఎం భగవంత్‌మాన్‌పై బిజెపి జాతీయ అధికార ప్రతినిధి ధ్వజం

**చండీగఢ్, ఆగస్టు 20:** పంజాబ్ రాష్ట్రం వరదలతో అతలాకుతలం అవుతుంటే ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ అక్కడి ప్రజలను పట్టించుకోవడం లేదని బిజెపి ఆదివారం ఆరోపించారు. అంతకు ముందు రోజే పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, ఆప్‌చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తో కలిసి చత్తీస్‌గఢ్‌లో పర్యటించిన సంగతి విదితమే. పంజాబ్‌లో ప్రకృతి విపత్తుతో కూడిన భారీ విధ్వంసం, మరోవైపు ఆ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తున్నాయని ఇది ఎంతో దురదృష్ట కరమని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్ షెర్గిల్ అన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజల కష్టనష్టాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో రాజకీయ ర్యాలీలు నిర్వ హిస్తూ చాలా బిజిబిజీగా ఉన్నారని జైవీర్ షెర్గిల్ ఒక ప్రకటనలో అన్నారు. తన రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ పొరుగు రాష్ట్రమైన చత్తీస్‌గఢ్‌లోని రాయిపూర్‌లో శనివారం పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారని జైవీర్ ధ్వజమెత్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంజాబ్‌కు కావాల్సింది ఇతరరాష్ట్రాల్లో జరిగే ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనే ప్రచార మంత్రి కాదని, అక్కడ ప్రజల బాధలు విని వాటిని తీర్చే ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. అయితే పంజాబ్ ముఖ్యమంత్రి మాత్రం ఆ రాష్ట్ర అవసరాలను, ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ అభీష్టాలను నెరవేర్చడమే తన ఎజెండాగా భగంత్‌మాన్ వ్యవహరించడం ఆయనకే చెల్లిందన్నారు. దానికి తగ్గట్టుగానే అరవింద్‌కేజ్రీవాల్ కూడా మాన్‌ను వెంటేసుకుని ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారని జైవీర్ అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ మార్చి 5న చత్తీస్‌గఢ్‌లోని రాయిపూర్‌లో, జూన్18న రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో, జూలై 1న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో, జూలై 2న చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే జూలై 17న పంజాబ్‌లోని 23జిల్లాల్లో 19 జిల్లాలు వరదలు ముంచెత్తాయని, అదే సమయంలో బాధిత ప్రజలను పట్టించుకోకుండా వారి మానాన వారిని వదిలేసి ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ బెంగళూరులో జరిగిన విపక్ష నేతల విందులో పాల్గొన్నారని



ఆయన అన్నారు. అంతేకాకుండా ఆ తర్వాతి రోజు బెంగళూరులో నిర్వహించిన ప్రతిపక్ష పార్టీల సమావేశంలో ఆయన పాల్గొన్నారని, పంజాబ్ సిఎం చర్యలు అంత్యంత బాధ్యతారాహితమని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్ అన్నారు. బిజెపి నిండా మాటల మరాటీలే ఉన్నారని వారంతా మాటలతోనే మాయలు చేస్తారని అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఓ సమావేశంలో భగవంత్‌మాన్ మాట్లాడుతూ బిజెపిపై విరుచుకుపడ్డారు.

# డిజిటల్ భారత్ రూపశిల్పి రాజీవ్‌గాంధీ

**జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి**

**లడక్‌లోని ప్యాంగాంగ్ సరస్సు వద్ద రాహుల్ నివాళి**

**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** భారత్‌ను 21వ శతాబ్దంలో ఆధునిక యుగంవైపు నడిపించిన నిజమయిన దేశభక్తుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నేతలు నివాళులర్పించారు. దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పించిన నాయకులు మాట్లాడుతూ భరత మాత ముద్దుబిడ్డ అని దేశాన్ని అన్నివైపులనుంచి సమర్ధవంతంగా నడిపించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ డిజిటల్ ఇండియా రూపశిల్పి రాజీవ్ అన్నారు. ప్రపంచస్థాయి నాయకుల్లో రాజీవ్ ప్రతిష్ట ఎప్పటికీ తగ్గదని ఆయన అన్నారు. లక్షలాదిభారతీయులకు స్ఫూర్తిప్రదాతగా నిలిచారని కొనియాడారు. ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు ఆయన్ను ప్రపంచస్థాయి నేతల్లో ఒకరిగా నిలిపాయన్నారు. 21వశతాబ్దాన్ని ఆధునిక యుగంగా మలచడంలో రాజీవ్ కీలక కృషి చేసారన్నారు. ఏఐసిసి కార్యాలయంలోను, వీరభూమి వద్ద కూడా నివాళులర్పించారు. ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ ఇతర కాంగ్రెస్ పెద్దలు వీరభూమి వద్దమాజీ ప్రధానికి నివాళులర్పించారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో నివాళులర్పించిన వారిలో ఎంపి కపిల్ సిబాల్, బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి తదితరులున్నారు. జయంతి



రోజుననే సద్భావనదివస్ నిర్వహిస్తున్నారు.

**పాంగాంగ్ సరస్సువద్ద రాహుల్ నివాళి:** లడక్‌పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ ప్యాంగాంగ్ సరస్సుకు బైక్‌మీదుగా వెళ్లిన సంగతి తెలిసిందే. ఆదివారం తన తండ్రి రాజీవ్ వర్ధంతి సందర్భంగా పాంగాంగ్ సరస్సువద్దనే ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేస్తూ మీ అడుగుజాడలే నాకు మార్గదర్శకం అయ్యాయని, ప్రతిభారతీయుని సమస్యలు, ఇబ్బందులు తెలుసుకోగలుగుతున్నానని అన్నారు. భరతమాత నిజమైన వాణిని వినగలుగుతున్నట్లు చెప్పారు. పాంగాంగ్ సరస్సువద్ద ఉన్న టూరిస్టు హోటల్‌లోనే రాహుల్ బసచేసారు. అక్కడే తన తండ్రి దివంగ రాజీవ్‌కు నివాళి అర్పించారు. భారత్‌కోసం మీరు కన్న కలలను వెలకట్టలేని ఈజ్ఞాపకాలు వివరిస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు.

25వ తేదీవరకూ లేహ్‌లో పర్యటిస్తున్న రాహుల్ అక్కడ జరిగే ఫుట్‌బాల మ్యాచ్‌ను కూడా వీక్షిస్తారు. లడ్డాక్ ఆటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కార్గిల్ ప్రాంతంలో మండలి ఎన్నికలు వచ్చేనెల 10న జరుగుతాయి. ఈ నేపథ్యంలో పలువురితో రాహుల్ భేటీ కానున్నారు.

# శరవేగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల పరుగు

## చెన్నై-విశాఖ కారిడార్‌కు మహర్దశ, వేలాది మందికి ఉపాధి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** శరవేగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల పరుగు సాగుతుంది.చెన్నై-విశాఖ కారిడార్‌కు సంబంధించి నాడు కేంద్రమంత్రిగా వెంకయ్యనాయుడు వేసిన బీజాలు నేడు వృక్షాలుగా ఎదుగు తున్నాయి.2014లోఆయన ప్రయత్నంలో భాగంగా ఏర్పేడుమండలంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలు వెలయగా విద్యాపరంగా దివ్యక్షేత్రం శ్రీకాళహస్తికి గుర్తింపు వచ్చింది.నాడు వెంకయ్యనాయుడు వరాలలో భాగంగా అప్పటి ప్రభు త్వం శ్రీకాళహస్తినియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో పలు పరిశ్రమలు వచ్చాయి.

**ఆర్థికాభివృద్ధిలో భాగంగా :** ఆర్థికాభివృద్ధిలో భాగంగా నాడు కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు తీర ప్రాంతం ఎక్కువగా ఉన్న చెన్నై-విశాఖ కారిడార్‌ను రూపొందించుటకు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును ఆదేశించారు.ఈ నేపథ్యంలోనే శ్రీసిటి శరవేగంగా అభివృద్ధి చెందింది.దాంతో అక్కడ పారిశ్రామికులకు భూమి ధరలకు రెక్కలొచ్చాయి.అయితే ఇక్కడ నేడు పరిశ్రమలు స్థాపించుటకు భూముల ధరలు అందుబాటులో లేనందువల్ల సమీపంలోని బుచ్చినాయుడు కండ్రిగ,తొట్టంబేడు మండలాల్లో భూములకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే బుచ్చినాయుడుకండ్రిగలో 2500 ఎకరాల భూమిని సేకరించారు.కానీ అప్పటి ప్రభుత్వం లాండ్‌పూల్‌లో పారిశ్రామిక వేత్తలకు అందించాలని భావించారు.




హిండాల్కో పరిశ్రమ అల్యూమినియం ఉత్పత్తులు(ఫైల్)

**నేడు పారిశ్రామిక వేత్తలకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం:** పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వటానికి నిర్ణయించిన జగనన్న ప్రభుత్వం పరిశ్రమల శాఖ అధికారులను పరుగులు తీయిస్తుంది.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలంలో ఆపాచి పరిశ్రమకు 315 ఎకరాలు,ఎపిఐఐసికి 148 ఎకరాలు, అలాగే గుంటకిందపల్లి గ్రామంలో మరో 62 ఎకరాల భూమిని సేకరించి అప్ప గించారు. ఇటీవల కార్బన్ రూ.3వేల కోట్ల పెట్టుబడులతో ముందుకు వచ్చింది. ఈ పరిశ్రమకు శ్రీకాళహస్తికి 20కిలో మీటర్ల దూరంలోని మేనకూర్‌సెజ్‌లో అవకాశం కల్పించాలని వ్యవస్థాపకులు కోరారు.ఈ మేరకు అక్కడ కేటాయించారు. నాడు సేకరించిన భూములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సొమ్ములు చెల్లించి పారిశ్రామికవేత్తలకు అప్పగిస్తున్నారు. శ్రీసిటిలో భూముల ధరలకు రెక్కలు రావటంతో పారిశ్రామికవేత్తలు సమీపంలోని బుచ్చినాయుడు కండ్రిగకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

**తొట్టంబేడు మండలంలో మరో భారీ పరిశ్రమ:** తొట్టంబేడు మండలం పరిశ్రమల కేంద్రంగా మారనుంది. ఇప్పటికే తొట్టంబేడు మండలంలో కజారియా, గ్రీన్‌ప్యానల్ పరిశ్రమలు ఉండగా ప్రభుత్వం కొత్తగా మండలంలోని తాటిపర్తి గ్రామసమీపంలో రూ.1,620కోట్లతో హిండెల్కో ఇండ్రస్ట్రీస్ తమ పరిశ్రమ ఉత్పత్తులను నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే తాటిపర్తి గ్రామ సమీపంలో కజారియా టైల్స్ పరిశ్రమ ఉండగా తాజాగా ఆదిత్య బిర్లా అనుబంధ విభాగమైన హిండెల్కో ఇండ్రస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ అండ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారం అందించాల్సిందిగా కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా తొలిదశలో రూ.1,620 కోట్ల పెట్టుబడితో 165మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పేర్కొనగా ప్రభుత్వంనుంచి అనుమతి లభించింది.ఏది ఏమైనా తొట్టంబేడు మండలంలో భారీ పరిశ్రమ రావడంసంతోషంగా ఉంది. పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే రౌతుసూరమాల సమీపంలో సుమారు 6వేల ఎకరాలు ఎపిఐఐసి సిద్ధం చేసింది.

# ఒక్కరోజులో నలుగురు రైతల ఆత్మహత్యలా?

## రాష్ట్రంలో రైతాంగ సంక్షోభం: చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతాంగం తీవ్ర సంక్షో భంలో ఉందని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో పర్యటనకు వెళ్లినా రైతు కష్టాలు, రైతాంగ సమస్యలు కన్పిస్తున్నాయని అన్నారు.. నిన్న ఒక్కరోజే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4గురు రైతులు బలవన్మరణాలు పొందటంపై తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.. ఒక్క రోజులో ఒక్క జిల్లాలో నలుగురు రైతన్నలు ప్రాణాలు తీసుకున్నారంటే, రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొ న్నారు. సాగుకు సబ్సిడీలు, పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతుకు అండగా, నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక్కరోజులో నలుగురు అన్నదా లను కోల్పోయిన పరిస్థితి ప్రభుత్వం అత్యంత తీవ్రమైన అంశంగా పరిగణించి తక్షణచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తననిర్ణ యాలు, చర్యల ద్వారా రైతులు, కౌలు రైతులకు అండగా నిలవాలని చంద్రబాబు కోరారు.

# వికసిత భారత్-2047 కాపీ కొట్టిన చంద్రబాబు

## నిరాశ, నిస్పృహలతో రగులుతున్న చంద్రబాబు

## ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలికి ఎదురులేదు: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఏడాది క్రితమే నీతి ఆయోగ్ వికసిత భారత్-2047 ప్రణాళికను విడుదల చేసిందని దీనినే విజన్-2047 అని పేరు మార్చి చంద్రబాబు కాపీ కొట్టారని, బాబు సొంత బ్రాండింగ్ ఏమి కాదని రాజ్య సభ సభ్యుడు వైఎస్సార్‌సీపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. పలు అంశాలపై ట్విట్టర్‌లో ఆదివారం ఆయన స్పందించారు. 2047 నాటికల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అగ్రస్థానంలో ఉంటుందని అందులో నీతి ఆయోగ్ పేర్కొందని చెప్పారు. దానినే బాబు గారు కాపీ కొట్టి దేశానికి, రాష్ట్రానికి తాను దిశా నిర్దేశం చేస్తున్నట్టు బిల్డప్పులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టొదంటూ హైదరాబాద్‌లో కూర్చొని ఎపి విపక్షనేత చంద్రబాబు పిలుపునివ్వడం బట్టి-వారి నిరాశ, నిస్పృహలను అర్థం చేసుకోవ చ్చన్నారు. 2019లో ఎదురైన ఓటమి వల్ల పగతో వైఎస్సార్ సిపిపై రగలిపో తున్నారని చెప్పారు. 2024లో మళ్ళీ ఓడిస్తే అర్థంలేని మాటలు మానేసి చంద్రబాబు మామూలు మనిషి అవుతారని



ఆలయాన్ని దర్శించుకున్న ఎండోమెంట్ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

# మైనార్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.5400కోట్లు దారి మళ్లించిన ప్రభుత్వం: లోకేష్

## విజయవాడలో కొనసాగుతున్న యువగళం పాదయాత్ర

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** మైనార్టీ ఉప ప్రణాళిక్లననిధులు రూ.5400కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.రాష్ట్ర ఏ ఒక్క ముస్లిం వైకాంగ్రెస్ పార్టీని విశ్వసించే దిశలో లేర న్నారు. నారాలోకేష్ పాదయాత్ర విజయవాడలో ఆదివారం 189 రోజు కుడా కొనసాగింది.విజయవాడ తూర్పు, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో ఆయన పాదయాత్ర సాగిస్తున్నప్పుడు కార్మివర్గాలు,మైనార్టీలు, మహిళా సంఘాలతో సమావేశమయ్యారు.పలువురు నుంచి వినతి పత్రాలను స్వీకరించార,సీఎం జగన్మోహనరెడ్డిఇ ముస్లిముల ఆస్తులను వైకాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా దోచుకున్నారన్నారు.ప్రశ్నిస్తే మైనార్టీల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారన్నారు.మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహింను నర్సరావుపేటలో అత్యంత కిరాతకంగా హత్య చేసారన్నారు.తాము అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో అమలు చేసిన మైనార్టీ సంక్షేమ పథకాలన్ని పునరుద్దరిస్తామన్నారు.వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.దుల్హన్ పథకాన్ని



ఎటువంటి కోర్రీలు లేకుండా పేద ముస్లిములందరికి వర్తింపచేస్తామన్నారు.పేద ముస్లింలకు ఆర్థిక చేయూతనం దిం చేందుకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు,మసీదుల రిపేర్లు, షాదీఖానాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.టీడీపా పాలనలో ప్రవేశపెట్టి న ముస్లిం సంక్షేమ పథకాలను వైకాంగ్రెస్ పార్టీ రద్దు చేసిందన్నారు.విదేశీ విద్య,దుల్హన్ పథకాలు ఇప్పుడు లేవన్నారు.విజయవాడలో రెండవ హజ్‌హౌస్, ఇస్లామిక్ సెంటర్ నిర్మించేందుకుచర్యలు తీసుకుంటామన్నారు.పెరిగిన విద్యత్తు చార్జీలు,నిత్యవపక వస్తువుల ధరలు,పన్నుల మోయలేని విధంగా మారాయని మహిళా సంఘాల నేతలు లోకేష్‌కు వినతిపత్రాలను అందజేసారు.ప్రతి సమస్యను అధికారంలోకి రాగానే తాము పరిష్కరిస్తామని నారాలోకేష్ వారికి హామీనిచ్చారు.ఇండ్లు కట్టుకోవాలంటే పక్కనే కృష్ణా నది ఉన్నా విజయవాడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ వ్యాఖ్యానించారు.అధికార పార్టీనేతలు ఇసుక బొక్కుతున్నారని ఆరోపించారు.మరో ఆరు నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తుందన్నారు.ఈ పాద యాత్రలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ అధికార పార్టీకి చెందిన దేవినేని అవినాష్,వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులు త్రీ ఇడియట్స్‌లా ఉన్నారని ఆరోపించారు.వెల్లంపల్లి శ్రీనివాస్ దుర్గగుడిలో లింగాలు మింగాడు కాబట్టే మంత్రి పదవి పోయిందని విమర్శించారు. విజయవాడలో జరిగిన లోకేష్ పాదయాత్ర చూసి వైకాంగ్రెస్ పార్టీ నాయకులకు మతిపోయిందని ఎద్దేవా చేసారు.వందమంది జగన్‌లు వచి ్చనా చంద్రబాబు విజయాన్ని ఆపలేరని స్పష్టం చేసారు.వైఎస్‌కు భయపడి,కొడాలి నాని,జగన్‌కు భయపడి దేవినేని అవినాష్ పారిపోయారన్నారు.వచ్చే ఆరునెల్లో వైకాంగ్రెస్‌పార్టీ అడ్రస్ గల్లంతవడం ఖాయమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,సీనియర్ నేతలు బొండా ఉమా, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా హెచ్చరించారు. వెల్లంపల్లి శ్రీనివాస్,లోకేష్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచే ్చది తెలుగుదేశం పార్టీనేనన్నారు.అధికారపార్టీ నేతల చేష్టలన్నింటికి తాము అధికారంలోకి రాగానే గట్టిబుద్ధి చెబుతామన్నారు.

# చెత్త డంపింగ్ యార్డులో ఎరువు తయారీ కోసం నూతన భవన నిర్మాణం!?

## కాలుష్య నియంత్రణ, పర్యావరణ శాఖ ఆదేశాల ఉల్లంఘన తప్పదా!

**జగ్గయ్యపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని ముక్త్యా ల రోడ్‌లో ప్రధాన రహదారి పక్కన పాలేటి ఒడ్డున చెత్త డంపింగ్ యార్డులో చెత్త నుండి ఎరువు తయరీ కోసం నూతన భవన నిర్మాణానికి ఈనెల 21వ తేదీన శంకుస్థాపన చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధమైంది. అయితే చాలా కాలంఒగా నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ యంత్రాంగం ఇక్కడ చెత్తను డంప్‌చేస్తోంది. దీంతో పట్టణ ప్రవేశంలో దుర్గంధం వెదజల్లుతున్న చెత్తకుప్పలు రహదారిపైకి విస్తరించి సమస్యలు సృష్టిస్తున్నాయి. గతంలో పుష్కర కాలం క్రితం ఈప్రాంతంలో చెత్త డంపింగ్ చేయటం నిషిద్ధమని కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో రూ.30 లక్షలు వ్యయంచేసి ఏర్పాటుచేసుకున్న క్రిష్టియన్‌పేటలోని చెత్త డంపింగ్ యార్డును కొనుగోలు చేశారు. దశాబ్దం క్రితమే రోజుకు 34 మెట్రిక్ టన్నుల చెత్త విడుదల అవుతుండగా దీని ద్వారా బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుచేసి తద్వారా రోజుకు 15 కిలోవాట్లుల విద్యుత్ ఉత్పత్తిచేసేందుకు చెన్నైకి చెందిన హ్యాండ్ ఇన్ హ్యాండ్ కంపెనీ సన్నాహాలు చేసింది. మున్సిపాలిటీ ఖరీదుచేసి కంపోస్టుయార్డుకు కేటాయించిన స్థలంలో కొంత భాగం తమకు శ్మశానానికి కావాలని వడ్డెరలు, ఎస్‌సిలు చేసిన ప్రతిపాదనపై జరుగుతున్న వివాదం పరిష్కరించేందుకు నాడు సబ్‌కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ చేసిన ప్రయత ్నం ఫలించలేదు. కంపోస్టుయార్డుకు దిగువనవున్న పోరంబోకు డొంక స్థలంలో నీటిజాలు రాకుండా కట్టడిచేసి శ్మశానానికి ఈభూమి దాదాపు 1.62 ఎకరాలు ఇరుపక్షాలకు కేటాయిస్తామని అధికారులు చేసిన ప్రతిపాదనకు రెండు పక్షాల నుండి వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. మున్సిపాలిటీ సేకరించిన స్థలం ఆమోదయోగ్యంగా ఉంటుందంటూ వడ్డెర, ఎస్‌సి నాయకులు ఖరాఖండిగా పేర్కొనటంతో గత్యంతరంలేని పరిస్థితిలో సమస్య గురించి ప్రతిపాదనల గురించి కలెక్టర్‌కు నివేదిక పంపి తదుపరి ఉత్తర్వుల కోసం అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో రూ.30 లక్షలతో కొత్త చెత్త డంపిగ్ ఏర్పాటుచేసుకోవాలనే ప్రయత్నాలకు గండిపడింది.

ప్రస్తుతం నిషిద్ధ ప్రదేశంలోనే చెత్త డంపింగ్ చేస్తున్నారు. ముక్త్యా ల రోడ్‌లోని చెత్త డంపింగ్ యార్డు పాలేటి ఒడ్డునే ఉండటం, దిగువనే మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్ ్స యూనిట్ దాదాపు నాలుగు దశాబ్దాల కాలంగా కొనసాగుతోంది. ఈకారణంగానే గతంలో జిల్లా కలెక్టర్ సూచనలతో పర్యావరణ శాఖ ఇక్కడ సర్వేచేసి పాలేటి ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్త డంప్ చేయకూడదని ఆదేశాలు జారీచేసింది. ఈనెల 21వ తేదీన ఈచెత్త డంపింగ్ యార్డులోనే చెత్త నుండి ఎరువును తయారు చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం నూతన భవన నిర్మాణానికి స్థానిక ఎంఎల్‌ఏతో శంకుస్థాపన చేయించేందుకు పూనుకుంది. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ జగ్గయ్యపేట వారి రూ.1.50 కోట్ల నిధులతో జి టెక్, హైదరాబాద్ వారి ద్వారా డంపింగ్ యార్డులో ఎఫ ఎస్‌టిపి భవన నిర్మాణానికి ఆదివారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర స్థలాన్ని పరిశీలించి నిర్ణయించారు. ప్రజారోగ్యం, కాలుష్య సమస్యలు ఉండగా అధికారులు ఎందుకు అలక్ష ్యం చేస్తున్నారనేది ప్రశ్నగా మారింది. గతంలో గల ప్రభుత్వ ఆదేశాలు ఇప్పుడు వర్తించవా అనేది జవాబు లభించని ప్రశ్నగా ఎదురవుతోంది. అవగాహనలేని అధికార యంత్రాంగం, పట్టించుకోని పరిపాలకుల వైనం వెరసి జగ్గయ్యపేట మున్సిపాల్టీకి చెత్త డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించలేని పరిస్థితికి జారిపోయింది మరి. రూ.30 లక్షలు వెచ్చించి ఖరీదు చేసిన భూమిని ఏమిచేస్తారు, కొత్త డంపింగ్ యార్డు కోసం ఏమైనా ఇతర ప్రయత్నాలు చేస్తారా, నిబంధనలతో పనిలేకుండా పాలేటి ఒడ్డునే చెత్త డంపింగ్ యార్డును కొనసాగిసాగించటమే తప్పదని పాలకులు యోచిస్తారా అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి వుంది మరి !



ముక్త్యాల రోడ్‌లో ప్రధాన రహదారిపక్కనే చెత్త డంపింగ్ యార్డులో చెత్త నుండి ఎరువు తయరీ కోసం నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# ఆకలి సంక్షోభాన్ని చవి చూసినవారే ఉత్తమోత్తమ వాగ్గేయకారులు

## సాహిత్య విమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య



గద్దర్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న గుంటూరు లక్ష్మీనర్సయ్య

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆకలి సంక్షోభాన్ని చవి చూసినవారే ఉత్తమోత్తమ వాగ్గేయకారులుగా నిలిచారని ప్రఖ్యాత సాహిత్య విమర్శకులు, విశ్లేషకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య అన్నారు.అణగారిన వర్గాల ఇబ్బందులను స్వయంగా అనుభవించినందునే మహాగాయకుడు గద్దర్ చరిత్ర మరిచిపోలేని వాగ్గేయకారునిగా నిలిచిపోయారన్నారు.విప్లవ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్న గద్దర్ అణగారిన వర్గాలతో పాటు పీడనకు గురవుతున్న వారిని జాగృతం చేసే పాటలు రాసి పాడరన్నారు.ఆయన భక్తిసాహిత్యం రాసినా, అందులోనే ఆలోచన,ఆర్తి కన్పించిందన్నారు.ఆదివారం నందిగామ ప్రెస్‌క్లబ్‌లో బహుజన రచయిత సంఘం,బహుజన రచయితల సంఘం,దళిత చైతన్యవేదిక,ఏపీ ఇంటలెక్చ్యువల్ ఫోరం(ఎన్‌సీసీ),దిశసామాజిక సేవా సంస్థలు సంయుక్తంగా గద్దర్ సంస్మరణ సభను నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో గుంటూరు లక్ష్మీనర్సయ్య కీలకోపన్యాసం చేస్తూ గద్దర్ ఎక్కడ వున్నా వివక్షను వ్యతిరేకించారన్నారు. విప్లవ ఉద్యమాల్లోను వివక్ష పెరిగిన తరుణంలో ఆయన ఆ దిశ నుంచి బయటకు వచ్చి బహుజన ఉద్యమాలకు బాసటగా నిలిచారన్నారు.గద్దర్‌లో ఆధ్యాతి ్మక కోణం ఉందన్నారు.అలా ఉండటం సైద్దాంతిక విరుద్ధం కాదన్నారు. బరవే ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజికవేత్తలు పెసరమిలి శేఖరరావు,మల్ా్దది దాసు,కన్నెకంటి సజ్జనరావు,కోట రవీంద్రనాథ్ ఎండి ఖాజా,జార్జి ముల్లర్,జి, విజయకుమార్, విజయరావు కవులు,కళాకారులు ప్రసంగించారు.

# ఆలయాభివృద్ధి పనులు పరిశీలించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ప్రతి ఆదివారం నిర్వహించే ఆదిత్యారాధన (సూర్యోపాసన) వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్య భగవానుడికి ప్రీతిపాత్రమైన ఎర్రని పూలు, గోదుమ నూక పాయసం, అన్నపాయసం నైవేద్యాలు సమర్పించి ధూప, దీపార్చనలు నిర్వహించి, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు ప్రసాదంగా అందచేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవలైన శాంతికళ్యాణం, లక్ష కుంకుమార్చన, చండీహో మం, నవగ్రహ హోమం, రుద్రహోమం శ్రీచక్ర నవావర ణార్చన తదితర పూజా క్రతువులకు మరియు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు అత్యధికంగా వచ్చారు. అధికారులు రద్దీ నియంత్రణలో తగు జాగ్రత్తలు పాటించారు.

**నిత్యాన్నదాన విరాళాలు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు కొవ్వూరుకు చెందిన ఎవిబిబి పవన్ కౌశిక్ కుటుంబ సభ్యులతో సహా రూ.1,00,000/-ల విరాళమునుఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానం తరంప్రసాదము,శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా,వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువై యున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పూనమ్ మాలకొండయ్య, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ'లు రాగా, వారిని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవోదర్భముళ్ల భ్రమరాంబ'లు ఆలయ మర్యాదల తో వారిని స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనా నంతరం శ్రీస్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**ఆలయాభివృద్ధి పనులు పర్యవేక్షణ :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము నందు 70 కోట్ల ఆలయాభివృద్ది పనులను పరిశీలించుటకు ఆలయానికి ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడ్డ ఆర్ కొండలరావు మరియు వారి టెక్నికల్ బృందం ఆలయాభివృద్ధి పనులు పరిశీలన నిమిత్తం రాగా ఆలయ ఇంజనీరింగ్ విభాగం ఈఈ'లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు పాల్గొని జరుగుతున్న పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, టెక్నికల్ బృందం రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (పిఆర్) మరియు దేవదాయ శాఖ టెక్నికల్ అడ్వయిజర్ ఆర్ కొండలరావు, ఐఐఎస్‌సి బెంగుళూరు ప్రొఫెసర్ జి.ఎల్.శివ కుమార్ బాబు, ఐఐటి మద్రాస్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా॥జి.అప్పారావు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో క్లీన్‌స్వీప్‌కు ఇదే సంకేతం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ 85 శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించిందని వైసీపీ ఎంపీ వి.విజయ సాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలిదే ప్రభంజనం అని సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికల్లో 85శాతంకి పైగా వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుంది. కుప్పంలో 6 వార్డు స్థానాలకు గాను 5 వశం చేసుకుంది. 2024 ఎన్నికలల్లో క్లీన్‌స్వీప్‌కు ఇదే సాంకేతం అని పేర్కొన్నారు.

# భక్తులతో పోటెత్తిన కాణిపాకం ఆలయం

## దర్శనానికి మూడు, నాలుగు గంటల సమయం

**కాణిపాకం, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అనూహ్యంగా ఆలయ దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు.అలాగే తిరుమల వెళ్ళే భక్తజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100



రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు, నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

# రాంబిల్లి సీతపాలెం సముద్రంలో ఇద్దరు యువకులు గల్లంతు

## గజ ఈతగాళ్ల సహాయంతో బయటకు తీసిన పోలీసులు, ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

**అనకాపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** విశాఖపట్నంకు చెందిన ఆరుగురు యువకులు విహార యాత్రకు రాంబిల్లి సీతపాలెం సముద్రంకు చేరుకున్నారు. సముద్రంలో వీరిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఇద్దర్ని పోలీసులు బయటకు తీశారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. వీరిలో ఒకరు మృతి చెందడంతో స్నేహితుల్లో తీవ్ర విషాదం నెలకొంది. అనకాపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# టి20 సిరీస్ టీమిండియా సొంతం: 33 పరుగులతేడాతో ఐర్లాండ్ ఓటమి

**డబ్లిన్:** భారత్ ఐర్లాండ్ జట్లమధ్యజరుగుతున్న రెండో టి20 మ్యాచ్‌లో 33 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. రీఎంట్రీతోనే బుమ్రా తనదైన మార్కును చూపించుకుంటూ జట్టును ముందుకు నడుపుతున్నాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ ఐదు వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్యఛేదనలో ఐర్లాండ్‌జట్టు 8 వికెట్లు నష్టపోయి 152 పరుగులు మాత్రమేచేయగలిగింది. దీనితో భారత్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌లో టీమిండియా గెలిచి సిరీస్ సొంతంచేసుకుంది. మరోమ్యాచ్‌మిగిలి ఉండగానే సిరీస్‌ను సాధించింది. ఆండిబాల్ బిర్ని 51 బంతుల్లో 72 పరుగులుచేసాడు ఐదు ఫోర్లు నాలుగు సిక్స్‌లుచేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ఆతడు మినహా ఇతర ప్లేయర్లు ఘోరంగా విఫలం అయ్యారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, రవిబిష్ణోయ్‌లు తలా రెండు వికెట్లుసాధించారు. నామమాత్రమైన మూడో టి20 బుధవారం జరుగుతుంది. భారీ టార్గెట్‌తో బ్యాటింగ్‌కు వచ్చి,ఐర్లాండ్‌నుప్రసిద్ ఆరంభంలోనే దెబ్బతీసాడు. కెప్టెన్ పాల్ స్టిర్లింగ్, టక్కర్‌లను ఒకే ఓవర్‌లో ఔట్‌చేసాడు. అనంతరం హ్యారీ టెక్టర్ ఏడుపరుగులకే రవిబిష్ణోయ్‌క్లీన్ బౌల్డ్ చేసాడు. మరో ఎండ్‌లోనిబాల్ బిర్నీ ఓర్పుతో బ్యాటింగ్‌చేసాడు. ఇతర ప్లేయర్లతోకలిసి భాగస్వామ్యాలను చేస్తూ స్కోరుబోర్డునను 100 పరుగులుదాటించాడుఏ. అయితే చేయాల్సిన పరుగులు ఎక్కువ ఉండటంతో హిట్టింగ్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. దాంతో ఐర్లాండ్ ఓటమి ఖరారయింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 185 పరుగులుచేసింది. రుతురాజ్ గైక్వాడ్ 43 బంతుల్లో 58 పరుగులుచేసిఆరుఫోర్లు ఒకసిక్స్‌లతో అర్థసెంచరీతో మెరిసాడు. సంజైశాంసన్ 26 బంతుల్లో 40 పరుగులుచేసాడు. ఐదు ఫోర్లుఒకసిక్స్‌చేసి వేగంచూపించాడు. ఇక చివరిలో రింకూసింగ్ 21 బంతుల్లో 38 పరుగులుచేసి రెండుఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. దాంతో భారత్ భారీ స్కోరును అందుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో మెకార్థీ రెండు వికెట్లుతీసాడు. టాస్ ఓడిన టీమిండియా తొలుత బ్యాటింగ్‌కు దిగిన యశస్వి జైస్వాల్ 18, రుతురాజ్‌గైక్వాడ్‌లు భారత్‌కు బోణీచేసారు. జైస్వాల్ వేగంగా ఆడాడు. దాంతోభారత స్కోరుబోర్డు వేగంగా ముందుకుసాగింది. భారీషాట్‌కువెళ్లి జైస్వాల్‌ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కువచ్చిన తిలక్‌వర్మ ఒక్కపరుగుతోనే వెనుదిరిగాడు.

ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన సంజూశాంసన్ రతురాజ్‌గైక్వాడ్‌తోకలిసి జట్టునున డిపించాడు. జాష్ లిటిల్‌వేసిన ఒక ఓవర్‌లో 18 పరుగులు సాధించి భారత స్కోరుబోర్డు రాకెట్‌వేగంతో కదిలింది. రుతురాజ్,సంజూలు మూడో వికెట్‌కు 71 పరుగులు జోడించారు. తొలి టి20 ద్వారా అరంగేట్రంచేసిన రింకూ సింగ్ ఆ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు 'రెండో టి20లో డె బ్యూ ఇన్నింగ్స్ ఆడాడు. మొదట నెమ్మదిగా ఆడిన ఆతడు అనంతరం రెచ్చిపోయాడు. ఐపిఎల్ రింకూను గుర్తుకు తెచ్చాడు. భారీ షాట్లతో విరుచుకు పడ్డాడు.చివరిఓవర్‌లో దూబేకూడా రెండు సిక్స్‌లు బాదడంతో భారత్ 185 పరుగులకు చేరింది.





## దుమ్మురేపిన కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్
# మూడో మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ విజయం



విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఏపియల్ సీజన్ 2 మూడో మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్‌పై ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాధించినది, టాస్ గెలిచిన వైజాగ్ వారియర్స్ బౌలింగ్ తీసుకోగా ముందుగా కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్ 20వోవర్స్ బ్యాటింగ్ చేసి 6 వికెట్లు కోల్పోయి 206 పరుగులు నమోదు చేసింది. తరువాత వైజాగ్ వారియర్స్ మిగతా 9లో

# పాడేరు ఘాట్‌లో లోయలోకి పడిన ఆర్టీసి బస్సు



**ఇద్దరు ప్రయాణికులు దుర్మరణం -32 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు -ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన నెల రోజుల పాప -ఎదురుగా స్పీడుగా వస్తున్న బైక్‌ను తప్పించ బోయి రక్షణ గోడ ఢీకొని వంద అడుగుల ఉన్న లోయలోకి దూసుకువెళ్లిన పాడేరు ఆర్టీసి డిపో బస్సు-విషమంగా ఉన్న ముగ్గురిని విశాఖ కెజిహెచ్‌కు తరలింపు-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ -ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్**

పాడేరు, ఆగస్ట్ 20,ప్రభాతవార్త

పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ వ్యూ పాయింట్ సమీపంలో స్పీడుగా ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి డ్రైవర్ సడన్‌గా బ్రేకు వేయడంతో పక్కనే ఉన్న రక్షణ గోడను బస్సు ఢీకొని సుమారు వంద అడుగులు లోయలోకి ఆర్టీసి బస్సు ప్రయాణికులతో దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా 32 మంది ప్రయాణికులు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదంలో ప్రతీ ఒక్కరూ గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదం నుంచి నెల రోజులు పాప సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన ఆర్టీసి బస్సు ప్రమాద సంఘటనా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన ఎపి 31 జెడ్ 0285 నెబర్ గల త్రీస్టాప్ బస్సు విశాఖపట్నం నుంచి పాడేరు వస్తుండగా పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ మిగతా 9లో


## పాడేరు ఘాట్‌రోడ్డులో బస్సు ప్రమాద ఘటనపై
# సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనపై సీఎం వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి చెందారు. ఈ సంద ర్భంగా సీఎం పాడేరు ఘాట్ రోడ్డు ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం పరుస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. త్వరితంగా క్షతగాత్రులు కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు చేపట్టాలని అల్లూరి జిల్లా, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్లకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే క్షత్రగాత్రులకు మంచి ఆసుపత్రుల్లో చేర్పించి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయా జిల్లాల పోలీసు యంత్రాంగానికి, ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలకు తోడుగా నిలవాలంటూ అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని సీఎం సూచించారు. ఘటనకు దారితీసిన కారణాలపై అధికారులు దృష్టిసారించాలని సీఎం ఆదేశించారు.

## 2024 ఎన్నికల్లో
# క్లీన్‌స్వీప్‌కు ఇదే సాంకేతం




### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ 85 శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించిందని వైసీపీ ఎంపీ వి.విజయ సాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలిదే ప్రభంజనం అని సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికల్లో 85శాతంకి పైగా వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుంది. కుప్పంలో 6వార్డు స్థానాలకు గాను 5వశం చేసుకుంది. 2024ఎన్నికలల్లో క్లీన్‌స్వీప్‌కు ఇదే సాంకేతం అని పేర్కొన్నారు.


## పాడేరు ఘాట్ రోడ్డులో
# ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి



విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్జీసీ బస్సు ప్రమాదంపై టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో లోయలో పడిపోయిన ఘటనలో ఇద్దరు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోందని బాధితులకు మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిని కోరారు. సత్వర చర్యల ద్వారా బాధితులకు సాయం చేయాలని చంద్రబాబు నాయుడు కోరారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రమాద ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.

## పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు
# ప్రమాద ఘటనపై ఎంపీ విజయసాయిరెడ్డి దిగ్భ్రాంతి



విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనపై పార్లమెంటరీ స్టాడింగ్ కమిటి చైర్మన్, అనుబంధ సంఘాల అధ్యక్షుడు ఎంపీ విజయసాయిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం పరుస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులకు మంచి ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని, చనిపోయిన వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మాటల కందని విషాదం చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు .క్షత్రగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# వికసిత భారత్-2047 కాపీ కొట్టిన చంద్రబాబు

### నిరాశ, నిస్పృహాలతో రగులుతున్న చంద్రబాబు -ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలికి ఎదురులేదు : ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఏడాది క్రితమే నీతి ఆయోగ్ వికసిత భారత్-2047 ప్రణాళికను విడుదల చేసిందని దీనినే విజన్-2047 అని పేరుమార్చి చంద్రబాబు కాపీ కొట్టారని, బాబుగారి సొంత బ్రాండింగ్ ఏమి కాదని రాజ్యసభ సభ్యుడు వైఎస్సార్‌సీపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. పలు అంశాలపై ట్విట్టర్‌లో ఆదివారం ఆయన స్పందించారు. 2047 నాటికల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అగ్రస్థానంలో ఉంటుందని అందులో నీతి ఆయోగ్ పేర్కొందని చెప్పారు. దానినే బాబు గారు కాపీ కొట్టి దేశానికి, రాష్ట్రానికి తాను దిశా నిర్దేశం చేస్తున్నట్లు బిల్డప్పులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టొదంటూ హైద్రాబాద్‌లో కూర్చొని ఎపి విపక్షనేత చంద్రబాబు పిలుపునివ్వడం బట్టి-వారి నిరాశ, నిస్పృహలను అర్థం చేసుకోవచ్చన్నారు. 2019లో ఎదురైన ఓటమి వల్ల పగతో వైఎస్సార్ సిపిపై రగలిపోతున్నారని చెప్పారు. 2024లో మళ్ళీ ఓడిస్తే అర్థంలేని మాటలు మానేసి చంద్రబాబు మామూలు మనిషి అవుతారని తెలిపారు.

# పొత్తులు మా ముందు చిత్తు...

### మళ్ళీ అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ఏతర పార్టీలన్నీ ఒకటైన వచ్చినా అవన్నీ జగన్మోహన్‌రెడ్డి ముందు చిత్తు కాక తప్పదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ నిన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే ఘన విజయాన్ని సాధించినట్టు కొన్ని పత్రికలు బాకా ఊదడాన్ని చూస్తే విడ్డూరంగా కనిపించిందని అన్నారు. అప్పుడప్పుడు గెలిచే పార్టీలు ఇలాగే వార్తలు రాయించుకుంటాయని సంబరాలు చేసుకుంటూ ఉంటాయని వారి ఆనందాన్ని మేము ఎందుకు కాదంటామని అమర్నాధ్ అన్నారు. గల్లి క్రికెట్లో గెలిచిన ఆటగాళ్లు వరల్డ్ కప్ కొట్టామంటే ఏ విధంగా ఉంటుందో తెలుగుదేశం పార్టీ తీరు కూడా అలాగే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. 2020లో పంచాయితీలు, 2021లో ఎంపీటీసీలు, జడ్పిటీసీలను వైసీపీ పూర్తిస్థాయిలో గెలుచుకుందని అమర్నాధ్ గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కొడుకును కూడా గెలిపించుకోలేని చంద్రబాబు నాయుడు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడని అన్నారు. జనసేన, టిడిపి కలిసి పోటీ చేస్తాయి అన్న విషయాన్ని ఏడాది కిందట నుంచే తాము చెబుతున్నామని ఇప్పటికి వారి మధ్య ఉన్న బంధం బయటపడిందని మిగతా 9లో



## ఎమ్మెల్యే గంటాకు శ్రీ షిర్డీ సాయిబాబా
# పదవ వార్షికోత్సవ ఆహ్వానపత్రిక అందజేత



9లో

# ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి అమర్నాధ్

### క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి - మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా





9లో

## రాంబిల్లి సీతపాలెం సముద్రంలో
# ఇద్దరు యువకులు గల్లంతు

### గజ ఈతగాళ్ళ సహాయంతో ఇద్దర్ని బయటకు తీసిన పోలీసులు -ఒకరి మృతి-మరొకరి పరిస్థితి విషమం

అనకాపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త

విశాఖపట్నంకు చెందిన 6గురు యువకులు విహార యాత్రకు రాంబిల్లి సీతపాలెం సముద్రంకు చేరుకున్నారు. అయితే సముద్రంలో వీరిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఇద్దర్ని పోలీసులు బయటకు తీసారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.వీరిలో ఒకరు మృతి చెందడంతో స్నేహితుల్లో తీవ్ర విషాదం నెలకొంది. అనకాపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 93 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన ఉత్తరాంధ్ర లయన్స్

### ఏపీఎల్ సీజన్-2 మ్యాచ్‌లో తలపడిన ఉత్తరాంధ్ర లయన్స్, వైజాగ్ వారియర్స్ జట్లు -మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఉత్తరాంధ్ర లయన్స్ జట్టు బ్యాట్స్మెన్ ఎస్‌వి రాహుల్



విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్‌లోని డాక్టర్ వైయస్సార్ ఏసిఏ విడిసిఏ క్రికెట్ స్టేడియంలో ఏపీఎల్ సీజన్-2 మ్యాచ్‌లు హుషారుగా కొనసాగుతున్నాయి. మ్యాచ్‌ను తిలకించేందుకు రోజు రోజుకూ ప్రేక్షకుల ఆదరణ ఘననీయంగా పెరుగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ వైజాగ్ వారియర్స్ జట్లు తలపడ్డాయి 93 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన ఉత్తరాంధ్ర లయన్స్ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది తొలత టాస్ గెలుచుకున్న వైజాగ్ మిగతా 9లో

# రోటరీక్లబ్ వైజాగ్ డైమండ్స్ రక్తదాన శిబిరం

### 43 యూనిట్ల రక్తం సేకరణ



జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త

రోటరీక్లబ్ వైజాగ్ డైమండ్స్ విశాఖనగరంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. రొటేరియన్లు, రోటరాక్టర్ల సహాయంతో ఆదివారం 43 యూనిట్లును సేకరించింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శశి జైస్వాల్, కార్యదర్శి ఆర్.నీరజ, కోశాధికారి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై చేపట్టే పోరాటంలో సెంట్రల్ కమిటీ సహాయం ఎంతో అవసరం

### సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 20 ప్రభాతవార్త

కెమికల్ మందుల కంపెనీలద్వారా మత్స్యకారులకు తీరని అన్యాయం జరుగుతుందని ఇందుకోస ం చేపట్టే పోరాటంలో సెంట్రల్‌కమిటీ సహాయం ఎంతగానో అవసరమని జాతీయ మత్స్యకారసంఘం ఏపీరాష్ట్రఅధ్యక్షులు మోసాఅప్పలరాజు తెలిపారు. బెంగులూరులో గతరోజు రాత్రి జరిగిన జాతీయమత్స్యకారసంఘం గవర్నింగ్ కౌన్సిల్‌సమావేశంలో జాతీయమత్స్యకారసంఘం నూతన చైర్మెన్‌గా ముంబాయికి చెందిన నందకుమార్‌ను రాష్ట్రఅధ్యక్షులు, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆసంఘం ఏపీరాష్ట్రఅధ్యక్షులు మోసాఅప్పలరాజు హాజరై కెమికల్ కంపెనీల వల్ల మత ్స్యకారులకు ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులను సెంట్రల్‌కమిటీవారికి వివరించి ఇందుకోసం చేపట్టనున్న పోరాటానికి సహాయం అందించాలని సమావేశంలో కోరారు. ఏపీలో మత్స్యకార రెసిడెన్సీ స్కూలు అవసరమని ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి స్కూలు ఏర్పాటుదిశగా కృషిచేయాలన్నారు. అలాగే మత్స్యకారులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించేలా ఏపి ప్రభుత్వంతో చర్చలు జరపాలని, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేవరకూ జాతీయమత్స్యకారసంఘం పోరాటం చెయ్యాల్సిందిగా కమిటీని కోరారు. అనంతరం ఏపిరాష్ట్రంలో మత్స్యకారుల మనుగడ, అభ్యున్నతికోసం అవిరామంగా శ్రమిస్తున్న సేవలపట్ల మోసాఅప్పలరాజును ఘనంగా సన్మానించారు. జాతీయ మత్స్యకారసంఘం నూతన చైర్మెన్ నందకుమార్‌తోపాటు వర్కింగ్‌చైర్మెన్ ప్రభాకరన్,జనరల్‌సెక్రటరీ నగేష్‌బాబు, కమిటీసభ్యులు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నట్లు అప్పలరాజు ఈ సందర్భంగా తెలియచేసారు.

## తగ్గుముఖం పట్టిన టమోటా ధరలు

పాయకరావుపేట, ఆగష్టు 20 ప్రభాతవార్త



గతకొద్దిరోజులుగా కొండెక్కిన టమోటాధరలు నేడు కొనుగోలుదారులకు కాస్తంత అందుబాటులో తగ్గుముఖం పట్టాయి. కిలోరూ 200వరకూ అమ్మకాలు జరిగిన టమోటా ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్‌లో రూ50గానూ రిటైల్‌లో రూ60గా అమ్మకాలు జరుగుతున్నాయి. కిలో రూ200గా ధర ఉన్నసమయంలో టమోటాల వంక సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోళ్ళకు కన్నెత్తికూడా చూడని పరిస్థితులు లేకపోలేదు. చెట్నీలలోనూ, కూరల వంటకాల్లో అత్యవసరంగా వినియోగించే టమోటాధరలు ఎన్నడూ లేనివిధంగా కిలో రూ200లకు పెరగడం ఈఏడాది ప్రత్యక్షంగా కనపడింది. టమోటాలు విరివిగా లభ్యమయ్యే సమయంలో కిలో 50పైసలకు కూడా అమ్మకాలు జరగడం అలాగే నిల్వఉండి పాడైపోయిన టమోటాలను వ్యాపారులు పెంటకుప్పలపై పోసెయ్యడం గతేడాది జరిగింది. కిలో రూ200వరకూ పెరిగి ప్రస్తుతం కిలో రూ50వరకూ ఉన్న ధర ఇంకా తగ్గొచ్చంటూ వ్యాపారులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు.

## ఉచిత మెగా కంటి వైద్యశిబిరం



చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త

చోడవరం గ్రామంలో వున్న స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యంతో కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో మరియు ఎస్‌వీవీసత్యనారాయణ మూర్తి కార్యనిర్వహణ్యాధికారి వారి సహకారంతో వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 118మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 33 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. మరియు కంటి నరాలు చికిత్స కోసం 2, కంటి పైపొర చికిత్స కోసం 1, కంటి నీటి కాసుల చికిత్స క్సోం 2, కంటి రెప్పల చికిత్స కోసం 1, మరియు చిన్న పిల్లల కంటి చికిత్స కోపం 1 వీరిని ప్రత్యేకంగా మా వద్ద వున్న సె ్పషలిస్టులు చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు శిబిరం నుంచి మా వద్దకు రెఫర్ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు, కార్యనిర్వహణాధికారి ఎస్‌వీవీ సత్యనారాయణమూర్తి, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ హరి చందన, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డినేటర్ ఎం.అరుణ్‌కుమార్, సతీష్, ప్రభుత్వ కంటి వెలుగు ఆప్తలమిక్ ఆఫీసర్ నాగలక్ష్మీ, నర్సింగ్ స్టాఫ్ రేణుక మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభ్యాసమే ప్రధానం.. అందుకే ప్రోత్సాహం

### చింతవానిపాలెంలో విద్యార్థులకు 'దుమంతి' విద్యాదానం

కొయ్యూరు, ఆగస్టు20, ప్రభాతవార్త



ప్రతివ్యక్తి జీవితంలో విద్యాభ్యాసమే ముఖ్యఘట్టమని, అది ఎంతోప్రధానమని, ఏఒక్కరు నిరుపేదరికం కారణంగా విద్యాభ్యాసానికి దూరకాకూదన్నదే తనధ్యేయమని రెవెన్యూఉద్యోగి, సంఘసేవకుడు దుమంతిసత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెంలో సుమారు 24మంది పేదవిద్యార్థులకు పలకలు, బలపాలు, అట్టలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల ఉచితంగా అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-విద్య మనిషిజీవితాన్నే మార్చేస్తుందని, అందుకే విద్యాభ్యాసంవైపు తాను తనశక్తిమేర అడవిబిడ్డలకు విద్యాదానం పేరుతో ప్రోత్సా హమిస్తున్నట్టు తెలిపారు. రెండుసంవత్సరాల క్రితం పదోతరగతి ఉత్తీర్ణతపొంది ఆర్ధికస్థోమతలేక ఇంటర్మీడియట్ చదవకుండా ఖాళీగా ఉన్న ఆమూరు రామకృష్ణను చదివించేబాధ్యత తాను తీసుకున్నట్టు దుమంతిసత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి కూనిశెట్టి మల్లిఖార్జున్, దుమంతికిరణ్, దుంపాసతీష్, పొత్తూరుదేముడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా (భారత రత్న) మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి కార్యక్రమం



కశింకోట ఆగష్టు 20, ప్రభాతవార్త

భారత రత్న మాజీ ప్రధానీ రాజీవ్ గాంధీ 79వ జయంతి నిర్వహించిన అనకాపల్లి కాంగ్రేస్ నాయకులు ఆదివారం అనకాపల్లి అసేంబ్లీ కశింకోట మండలం ప్రధాన రహదారిలో వున్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేశారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ మరియు టెలిఫోన్ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి రాజీవ్ అని దేశానికి 6వ ప్రధానిగా అతి చిన్న వయసులో సేవలు అందించారు.దేశ చరిత్రలో అత్యధిక లోక్‌సభ స్థానాలు రాజీవ్ గాంధీ నేతృత్వంలో సాధించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కత్తె ర శ్రీధర్,జిల్లా న్యాయ విభాగ అధ ్యక్షులు సూర శ్రీనివాస్,అనకాపల్లి జిల్లా పరిశోధన సమన్వయకర్త బోయిన భాను మూర్తి యాదవ్,అనకాపల్లి అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు మలపురెడ్డి కోటేశ్వర రావు,కాళ్ళ వెంకట సత్యనారయణ(ఏడు కొండల)సత్యనారాయణ స్వామీ దేవస్థానం మాజీ చైర్మన్ సేనాపతి ఈశ్వర్ రావు (రాజు)కశింకోట మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షులు సూరి శెట్టి ఆది బాబు,జిల్లా మైనారటీ సెల్ నాయకులు అబ్దుల్ హాక్,జిల్లా మురళీ మొదలగు వారు పాల్గోన్నారు.

## స్వయంభూ ఆలయంలో శ్రీలక్ష్మీగణపతి హోమం

చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త



చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర వారి సని ్నధిలో శ్రావణ శుద్ధ చవితి ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సామూహిక లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ప్రధాన అర ్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో అనేకమంది భక్తులు శ్రీ లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొన్నారు. అనంతరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రతి నెల లక్ష్మీ గణప్రతి హోమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.

## రెండు రోజులుగా గిరిజనుడు అదృశ్యం

### అయోమయంలో తల్లి, భార్యా బిడ్డలు

కొయ్యూరు, ఆగస్టు20, ప్రభాతవార్త

మండలంలోని బూదరాళ్లపంచాయితీ, బొడ్డుమామిడి గ్రామానికిచెందిన గిరిజనుడు గెమ్మెలి పరమేష్ రెండురోజులుగా అదృశ్యమయ్యాడని, అతని ఆచూకికై ఆందోళనచెందుతున్నట్టు తల్లి కొములమ్మ, భార్య దేవి వాపోతున్నారు. గూడెంకొత్తవీధిలో చదువుతున్న తన చెల్లెళ్లను చూసివస్తానని చెప్పి ఈనెల19న ఇంటినుండి వెళ్లిన పరమేష్ అటుపై ఇంటికి తిరిగిరాలేదని, ఫోన్‌కూడా స్విఛాప్ చేసి ఉందని లబోదిబోమంటున్నారు. పరమేష్ తండ్రి రామారావు ఇటీవల గంజాయితరలింపు కూలీకనివెళ్లి జైలుపాలయ్యాడని, ఇప్పుడు కొడుకు ఇలా అదృశ్యమయ్యాడని పరమేష్ తల్లి కొములమ్మ, భార్య దేవి విచారం వ్యక్తంచేస్తున్నారు. సోమవారం పోలీసులకు ఫిర్యాదుచేయనున్నట్టు వారు వివరించారు.

## వర్షాలు కోసం గ్రామదేవతలకు పూజలు

రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో ఆదివారం సర్పంచ్ చీడి శివ, గ్రామస్థులు ఐక్యంగా వర్షాలు కురవాలంటూ గ్రామదేవతలకు పూజలను చేసారు. గ్రామ పొలిమేర్లల్లో నీటిని దారగాపోసి పొలిమేరుకట్టు కార్యక్రమాలను చేసారు. గ్రామంలో దుర్గాదేవి ఆలయం, వినాయకుడు గుడి, రామాలయం, పట్టాలమ్మతల్లి, వానాలమ్మతల్లిలకు నీళ్ళతో ఆలయాల శుభ్రం చేసి పసుపు, కుంకుమ, నైవేద్యాలను పెట్టి పూజలను చేసారు. మూడు రోజులు పాటు ఇలా పూజలను చేసిన పిదప గ్రామానికి పడమర దిక్కున ఉన్న పట్టాలమ్మ తల్లి, వానాలమ్మతల్లి ఆలయాల్లో పూజలను చేసి మొక్కులను తీర్చుకుని అక్కడకు వచ్చిన మహిళలకు పసుపు కుంకుమ, గాజులను ఇవ్వడం జరుగుతుందని సర్పంచ్ చీడి శివ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన మునలయ్య, కలవలపల్లి రాంబాబు, కనిగిరి వీరబాబు, కనిగిరి సుబ్రమణ్యం, కంచెం దుర్గ, పాశెం రాజబాబు, పాశెం నూకరాజు, పిల్లి సూరిబాబు, పట్టెం సత్తులు, మసరపు తాతారావు, తోట రమణ, తోట చెల్లారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జెడ్డంగి పిహెచ్‌సి అంబులెన్స్ డ్రైవర్ గుండెపోటుతో మృతి

రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న నీలాద్రి రాజారావు (61) ఆదివారం గుండెపోటుతో స్వగ్రామమైన బడదనాంపల్లి పంచాయతీ చినరెల్లంగిపాడు గ్రామంలో ఇంటి వద్దే మరణించినట్లు పిహెచ్‌సి డా.సుజి తెలిపారు. అంత్యక్రియలు చినరెల్లంగిపాడులో జరిగాయి. గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి పిహెచ్‌సిల్లో అంబులెన్స్ డ్రైవర్‌గా రాజారావు పనిచేసారు. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యసిబ్బంది శ్యామూల్, సత్యనారాయణ, శిరీష, రమణమ్మ, ఫీడర్ అంబులెన్స్ డ్రైవర్ వర్మ, తలారి రాంబాబులు రాజారావు మృతి పట్ల నివాళులను అర్పించి కుటుంబీకులను పరామర్శించారు. రాజారావు మృతి పట్ల బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, బడదనాంపల్లి యంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ , యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, పాశెం శేషగిరి, జెడ్డంగి పిహెచ్‌సి వైద్యులు డా.సుజి, డా.యామిని ప్రియ, వైద్యసిబ్బంది సంతాపం తెలిపారు.

## వైసిపి ప్రభుత్వంలోనే ..అరిల్లోవ రోడ్డు పనులు టెండర్లు..

### అటవీ అనుమతులు తోచ్చాం రోడ్డు వేస్తున్నాం..

### వాస్తవం తెలుసుకో : ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ ఆగస్టు 20, ప్రభాతవార్త



నర్సీపట్నం నుండి ఎఎల్ పురం వరకు రోడ్డు అదునీకరణ పనులు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే టెండర్లు జరిగాయాని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ స్పష్టం చేసారు. అరిలో ్లవ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే అదివారం పరిశీలించి అనతరం మట్లాడుతూ వైఎస్అర్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాకే రెండు విడతలుగా రోడ్డు అదునీకరణ పనులకు టెండర్లు జరిగాయాన్నారు. అయితే మాజీ మంత్రి చింతకాయల అయ ్యన్నపాత్రుడు చేస్తున్న అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని 2018లో కేవలం మంజూరు మాత్రం చేసి ఎన్నికలకు ముందు ఓట్లు రాజకీయం చేసారన్నారు. అప్పటికి టెండర్లు కూడా జరగని పనులకు ప్రభుత్వం ఏర్పాటు తరువాత టెండర్లు పిలిచి రెండు విడతల్లో రోడ్డు పనులు జరిగాయన్నారు. అలాగే రెండు విడతల్లో జరిగిన పనులకు ఇప్పటికే 19కోట్లు బిల్లులు మా ప్రభుత్వంలోనే చెల్లించామన్నారు. అరిల్లోవ రోడ్డుకు అప్పటికే అనుమతులు కోసం బెంగుళూరు పంపించామని చెబుతున్న మాజీ మంత్రి అనుమతులు ఏందుకు తేలేక పోయారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో 2020లో అనుమతులకు ప్రయత్నం చేస్తే 2023లో అటవీ అనుమతులు వచ్చాయన్నారు. ఇలా అసత్య ప్రచారాలు చేయడం అయ్యన్నకే పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా వస్తవాలు తెలుసుకో అయ్యన్న అన్నారు. అలాగే అరిల్లోవ రోడ్డు విస్తరణ పనుల్లో మదాలు నిర్మాణం జరిగని వెంటనే తారురోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి జిల్లా ఎస్‌సి విభాగ అధ్యక్షురాలు లోచుల సుజాత,వైస్ ఎంపిపి సుర్ల అదినారా మణ, పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు,యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డ రామకృష్ణనాయుడు, సర్పంచ్‌లు విజయలక్ష్మీ, పోలిరెడ్డి రాజుబాబు, సత్యంనాయుడు, ముఖ్యనాయుకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## బస్సుయాత్ర ముగిసాక భవిష్యత్ కార్యచరణ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

గొలుగొండ అగస్టు 20, ప్రభాతవార్త



దేశాన్ని రక్షించండి-రాష్ట్రాన్ని కాపాడండి నినాదంతో సిపిఐ అధ్యర్వంలో చేపట్టిన బస్సు యాత్రం అనకాపల్లి జిల్లా ఎఎల్‌పురం అల్లూరి పార్క్కు అదివారం చేరుకుండి. సిపిఐ రాష్ట్ర కార్యదర్సి కే రామకృష్ణ అల్లూరి పార్క్కు చేరుకోని అల్లూరి సీతారామరాజు సమాదులకు నివాళులు అర్పించి అనతరం బస్సు యాత్ర ప్రారంభించారు. అక్కడ నుండే రామకృష్ణ మాట్లాడుతూ దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న మెదీ ప్రభుత్వానికి తగిన గుణపాటం చెప్పాలన్నారు. రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని వైసిపి చేస్తున్న అరాచక పాలనకు చమరగీతం పాడాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ం మరో 25ఏళ్ళ వెనక్కి వెళ్ళిపోయిందని తిరిగి కోలు కోవడాని మరో 25ఏళ్ళు పడుతుందన్నారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలను కలుస్తు ప్రభుత్వ దుర్మార్గాలను వివరిస్తామన్నారు. ప్రజల జీవన విదానంలో వచ్చిన దుర్బర స్ధితిని చూస్తే ఏక్కిడి వెళుతుందో ఈ రాష్ట్రం అనిపిస్తుందన్నారు. దోపిడి దౌర్జన్యాలకు కేరాపు అడ్రస్సుగా వైసిపి ప్రభుత్వం మార్యిందని విమర్సించారు. అలాగే ఇంతటి చీకటి రోజులు మునుపెన్నడు చూడలేదన్నారు. యువత ముందకు వచ్చి ప్రభుత్వం విదాలను ఏండగట్టాలన్నారు. ఇప్పటికే భవిష్యత్ లేని తమన జీవితాల్లో మార్పుకు పోరాటం చేయాని పిలుపు నిచ్చారు. బస్సు యాత్ర ముగింపు నాటిటిక భవిష్యత్ ప్రణాళిక రచిస్తామని అన్నారు. అల్లూరి పార్కునుండి చింతపల్లి మీదిగా బస్సుయాత్ర కోనసాగుతున్నారు. ఈ యాత్రలో సిపిఐ రాష్ట్ర సహయ కార్యదర్సి జెవి సత్యనారాయణ,జిలా ్ల కార్యరద్సి బాలేపల్లి వెంకటరమణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గురిబాబు,మైకా బాస్కరరావు,జిల్లా సహాయకార్యదర్సి మాకిరెడ్డ రామునాయుడు తదితరులు పాల్గోన్నారు.

## వారపుసంతలో పోలీసుల తనిఖీలు

రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఆదివారం వారపుసంతలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో పోలీసులు తనిఖీలను చేసారు. జెడ్డంగి మూడు రోడ్ల కూడలి వద్ధ వాహన తనిఖీలను నిర్వహించారు. వేగ నియంత్రణను ప్రతీ వాహనదారులు పాటించాలని ఎస్ఐ టి.రఘునాధరావు సూచించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు రికార్డులను వెంట ఉంచుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివరామకృష్ణ, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## ప్రపంచ దోమలు దినోత్సవంపై అవగాహన

రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల లాగరాయి గ్రామంలో ఆదివారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా డా.రవీంద్ర సూచనలుతో సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమలు పెరుగకుండా ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుకునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ దోమలు నియంత్రణలో దోమతెరలను వినియోగించాలన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఆర్టీసి బస్సు లోయలో పడిన ప్రమాదంలో

## మృత్యుంజయురాలు ఈనెల రోజులు పాప

పాడేరు,ఆగస్టు 20,ప్రభాతవార్త



పాడేరు ఘాట్ వంజంగికాంతమ్మ వ్యూ పాయింట్ సమీపంలో ఆర్టీసి బస్సు ప్రమాదంలో మృత్యుంజయురాలుగా నెల రోజుల పాప ప్రాణాలతో బయటపడింది.సుమారు వంద అడుగులు లోయలోకి దూసుకువెళ్లిన పాడేరు ఆర్టీసి డిపో చెందిన బస్సు విశాఖపట్నం నుంచి పాడేరు వస్తున్న సమయంలో వంజంగి కాంతమ్మ వ్యూపాయింట్ వద్ద ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి లోయలోకి దూసుకువెళ్లిన బస్సు ప్రమాదంలో తాంగులజ్యోతి తన నెల రోజులు పాపతో పాటు ఈ ప్రయాదంలో ఉన్నారు.అయితే ఈ ప్రమాదంలో తల్లి జ్యోతి కి తలకు తీవ్ర గాయాలు తగలగా చేతిలో పట్టుకున్న ఉన్న తన కుమార్తె నెల రోజుల పాపకు ఎటువంటి గాయం తగలకుండా బస్సు ప్రమాదం నుంచి మృత్యుంజయురాలిగా ప్రాణాలతో బయటపడటం అందరినీ ఆశ్చర్యపరిచింది.ఆర్టీసి బస్సు ప్రమాదంలో పాపకు ఎటువంటి గాయం తగలకుండా బయటపడింది.ప్రమాదం నుంచి బయటపడిన పాప ఆదివారం రోజుకు సరిగ్గా నెల రోజులు కావడంతో గమనార్హం.దేవుళ్ళ చల్లని శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చల్లని ఆశీస్సులతోనే తన పాపకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తలకు తీవ్ర గాయం తగిలి ఉన్న తల్లి జ్యోతి పేర్కొన్నారు.

## తోటలను నరికిన అధికారులపై చర్యలు తీసుకోండి

పాయకరావుపేట, ఆగష్టు 20 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పడాలవాని లక్ష్మీపురంలో గత 25ఏళ్ళుగా పేద దళితులు సాగుచేసుకుంటున్న జీడి, మామిడి తోటలను ఫారెస్టు అధికారులు అక్రమంగా, దౌర్జన్యంగా నరికివేయడం చాలా బాధాకరంగా ఏపిరైతు సంఘం అనకాపల్లిజిల్లా ప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు తెలిపారు. ఆదివారం నరికివేసిన జీడి, మామిడి తోటలను బాధిత దళిత సాగుదారులతో కలిసి అప్పలరాజు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఅధ్యక్షులు ఎంసత్యనారాయణ పరిశీలించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ పేదదళితులు వేలాదిరుపాయలు రుణాలు చేసి పెట్టుబడులు పెట్టి మామిడితోటలను సాగుచేస్తున్నారని సరిగ్గా ఫలసాయం వచ్చే సమయంలో ఫారెస్టు అధికారులు దౌర్జన్యంగా తోటలను నరికి పేద దళితలకు అన్యాయం చేసారన్నారు. ఈ విషయంపై జిల్లాకలెక్టర్, జిల్లాఫారెస్టుఅధికారులు స్పందించి పేద దళితులకు చెందిన తోటలు నరికిన ఫారెస్టుఅధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే నష్టపోయిన దళితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేసారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని అన్నారు. వెంటే ప్రభుత్వం స్పందించి పేద దళితులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బత్తిననాగేశ్వరరావు, ఎలిపేరాజబాబు, ఎలిపేసత్యవతి, సత్యనారాయణ, మోటారురాజు, రవికుమార్, చిన్నఅప్పారావు, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## కొమరాపురంలో దశపర్ణి కషాయం తయారీపై రైతులకు శిక్షణ

రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం కొమరాపురం గ్రామంలో ఆదివారం దశపర్ణి కషాయం తయారీపై ఎపిసియస్ఎఫ్ కొమరాపురం యూనిట్ యంసిఆర్పీ కోసూరకి అప్పలరాజు రైతులకు శిక్షణ ఇచ్చారు. 200 లీటర్ల నీరు, 20 లీటర్ల గోమూత్రం, 2కిలోలు దేశీ ఆవుపేడ, 500 గ్రా.పసుపు, 500 గ్రా.అల్లం, 10 గ్రా. ఇంగువ, కిలో పొగాకు, కిలో పచ్చిమిర్చి, వెల్లుల్లి పచ్చడి, 10 రకాల ఆకులు ఒక్కో రకం రెండు కిలోలు వంతున వేప, సీతాఫలం, గానుగ, బొప్పాయి, ఆముదం, జామ, మునిడి, ఉమ్మెత్తి, తంగేడు, మునగ, పిచ్చితులసి, మారేడు చెట్ల ఆకులన్నీ ఒకే రోజు కలపాలన్నారు. ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం చైవ్యదిశలో తిప్పాలన్నారు. 30 నుండి 40 రోజులు తరువాత ఈకషాయం తయారవుతుందన్నారు. కషాయం మూడు లీటర్లను 100 లీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈకషాయం ప్రకృతి వ్యయసాయంలో అన్ని పంటలకు పిచికారీ చేయడం వలన రశం పీల్చేపురుగులు, సీలింద్రాలు, గొంగళి పురుగులు పంటలకు సోకకుండా నివారణ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీలు లోవరెడ్డి, శ్రీను, ఐబి ఐసిఆర్పీలు వసంతం, నూకరత్నం, రైతులు జె.మంగ, యస్.రాజేశ్వరి, యస్.రాజులమ్మ, సత్యవతి, యం.చంటమ్మ, విఓఏ కన్నబాబు, పి.ఏసమ్మ, సిహెచ్.మహాలక్ష్మి, జి,లక్ష్మి, కె.లక్ష్మి, బాలామణి పాల్గొన్నారు.

## మొహబ్బత్ వయాకామ్ 18 భాగాస్వామ్యంతో విడుదల

### అమిత్ త్రివేది స్లోచీతా పాడిన మూడో ఒరిజనల్

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

బాలీవుడ్ మెలోడిని హిప్-హాప్ ప్రవాహంతో సమి ్మళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్ కు శ్రీకారం చుడుతూ తరాలు నిచిచిపోయే ఒరిజనల్ సౌండ్‌ను తీసుకువస్తోందది రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ సంగీతం అనేది అన్ని వయస్సుల వారిలో భావోదే ్వగాలను రేకెత్తి ్తసు ంది సీగ్రామ్ రాయల్ స్టాగ్‌కు ఇది కీలక పునాదిరాయ. ఈ ఆధునికయుగపు యువ ప్రేక్షకులు ఉత్తేజకరమైన కొత్త సంగీత స్వరూపాలను అన్వేసించడానికి మొగ్గు చూపుతున్నారు. లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని మణిపాల్ భువనేశ్వర్, పుణే, ఇండోర్, డెహ్రాడూన్‌లోని వేలాది మంది సంగీత ప్రియులను తనదైన ప్రత్యేక అనుభూతి కొత్తపాట మొహబ్బత్ మనకు ఇప్పటివరకు తెలిసిన అత్యంత శక్తివంత భావోద్వేగమైన ప్రేమపై మన గురువు పాత్రలో కనిపించే అమిత్ త్రివేది. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ ప్రత్యేకమైన ఫిజిటల్ ఫార్మాట్‌లో భాగంగా వివిధ వేదికల్లో విడుదలవుతున్న మెలోడీ హిప్ హాప్ మ్యూజిక్ ట్రాక్ సిరీస్‌లో ఇది మూడో ఒరిజనల్ సాంగ్.

## చరిత్రపుటల్లో ఉప్పొంగిన దేశభక్తి

### -ఊ...కొట్టించిన కథ, నృత్యరూపకం, బుర్రకథ

### -తలమానికంగా నిలిచిన 'ఇతిహాస్ కె పన్నోంసే'



జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త

దేశభక్తిభావం ఉపొ ్పంగింది.ప్రేక్షకుల్నినవరస రసగోలికల్లో తేలియాడించింది. ఆదివారం సాయంత్రం ఇతిహాస్‌కే పన్నోంసే (చరిత్ర పుటల్లోంచి) అనే శీర్షికన డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ముంబాయికి చెందిన హెరిటేజ్ స్టోరీస్ అండ్ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ (హెచ్‌ఎస్‌పిఎ) సంస్థ తొలిసారిగా ఈ విశేష సంగీత, నృత్య, కథా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ముంబైకి చెందిన సరితానాయర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షక నీరాజనాలందుకుంది. మహా విశాఖ వైభవం పేరిట ప్రఖ్యాత సాంస్కృతిక పాత్రికేయుడు ఎఆర్.జోగారావు రచించిన అదిగో చూడండి మహానగరి దానిపేరు తెల్సుకోండి విశాఖపురి...గీతానికి చక్కటి సమన్వయంతో నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమి విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యరూపకం కార్యక్రమానికి తలమానికంగా నిలిచింది. సంస్థ ప్రిన్సిపాల్ కెవి లక్ష్మి నిర్ధేశకత్వంలో జరిగిన ఈ ప్రదర్శన సూక్ష్మంలో మోక్షంలా విశాఖ చరిత్రపుటల్ని తడిమి వాస్తవాలను ఆవిష్కరించింది. డి.రాజేష్ సమకూర్చిన గీతం ఈ ప్రదర్శన, సాహిత్యానికి గౌరవం పెంచింది. హైదరాబాద్ నుంచి వచ్చిన దీపాకిరణ్, విశాఖపట్నం నుంచి శ్రీకరుణ దేశభక్తి స్ఫోరకంగా దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ వంటి కథనాలతో ప్రేక్షకులను మెప్పించారు. కాకినాడకు చెందిన విభూతిరాజేశ్వరి బృందం అల్లూరి సీతారామారాజు బుర్రకథను జనరంజకంగా ఆవిష్కరించారు. మిర్యాల దుర్గారావు సంగీత సహకారం, శ్రీకరుణ ఆంగ్ల వ్యాఖ్యానం బావున్నాయి.'ఇతిహాస్ కె పన్నోంసే' ఇప్పటికి 70కి పైగా కథలు ఆన్లైన్లో దేశం నలుమూలల నుంచి వచ్చిన కథకులతో చెప్పించిన కథలు ఎంతో సూర్తిదాయకంగా ఉన్నాయని ముఖ్యఅతిథిగా హాజరైన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ డైరెక్టర్ కితాబిచ్చారు.



## మనం జీవితం ఒకరికి ఆదర్శంగా జీవించాలి

జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త



మన జీవితం ఒకరికి ఆదర్శంగా ఉండాలని రాష్ట్రక్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పేర్కొన్నారు.ఆదివారం జిల్లాపరిషత్ జంక్షన్లో గల అమెరికన్ హాస్పిటల్‌లోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఎపి నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కనకల ఈశ్వర్ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ప్రత్యేకమైదనదని అన్నారు. జీవితంలో డబ్బు, బంగారం ఆస్తులు సంపాదన కంటే మనలను ప్రేమించే అభిమానలను సంపాదించుకోవడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్‌జగన్మోహనరెడ్డి ని అనుసరిస్తూ కనకల ఈశ్వర్ ఈ సమాజానికిచేస్తున్న సేవలను కొనియాడారు.అందరూ ఆనందంగా జీవించాలనేది ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇటువంటి పుట్టినరోజులు మరిన్నిచేసుకోవాలని ఆకాంక్షించారు.ఎవరి హృదయంగా పవిత్రంగా ఉంటుందో అటువంటి వారే ఇతరులను ఆకర్షించుకోగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, చిన్ని, నరిర్రసంగ్, నేలపు లక్ష్మి, పల్ల రాధలక్ష్మి, రఘునాధ్, చల్లా నాయుడుగొలగాని వరప్రసాద్, రామకృష్ణ నడిపూడిరాజు, గుర్నాధరావు, శ్రీను, సతీష్,శేఖర్; నర్సింగ్, అధిక సంఖ్యలో వైఎస్సారీ ్సపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుది అభివృద్ధిలో విజన్ అయితే జగన్‌రెడ్డిది అవినీతి అక్రమాలలో విజన్

### -మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించడమే అభివృద్ధి అనుకుంటున్నారు

### -మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



చంద్రబాబునాయుడుది అభివృద్ధిలో విజన్ అయితే జగన్‌రెడ్డిది అవినీతి అక్రమాలలో విజన్ అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. సత్యనారాయణ ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో అన్ని కేసులపై ఉన్న శ్రద్ధ తన బాబాయి వివేకా హత్యకేసులో ఎందుకు లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని జగన్ అండ్ కో చేస్తున్న అన్యాయాలను ప్రచురిస్తున్నారు. అనే రామోజీ రావు మార్గదర్శి పై జగన్ రెడ్డి విషం కక్కుతున్నారని అన్నారు. ఆదివారం అనకాపల్లి పట్టణం, స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపాకి న్యాయ స్థానాల పై గౌరవం లేదని అందుకే న్యాయస్థానాలు వద్దని హెచ్చరించిన మూర్ఖత్వంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ చంద్రబాబునాయుడు లోకేష్‌బాబు పవన్ కళ్యాణ్ లను విమర్శించడమే అభివృద్ధి అనుకుంటున్నారా అని ఎద్దేవా చేశారు వేలది మందికి ఉపాధి కల్పిస్తున్న మార్గదర్శి సంస్థపై ఒక్క చందాదారుడు ఫిర్యాదు చేయకపోయినా ప్రభుత్వం మార్గదర్శి సంస్థలను వేధిస్తుందని ఆరోపించారు. అభివృద్ధిపై జగన్ రెడ్డి విజన్ ఎలాంటిదో రాష్ట్రం నుండి పారిపోయిన పారిశ్రామిక వేత్తలను ఐటీ కంపెనీలను అడిగితే తెలుస్తుందని అన్నారు.

## పొత్తులు మా ముందు చిత్తు...

7వ పేజీ తరువాయి

ఆయన అన్నారు. ఇన్ని పార్టీలు కలిసి మా పార్టీని ఢీకొట్టడానికి సిద్ధమవుతున్నాయంటే జగన్మోహన్‌రెడ్డి అత్యంత శక్తివంతుడు కాబట్టే చంద్రబాబునాయుడు భయపడుతున్నాడని అమర్నాథ్ అన్నారు. మరొక ఎనిమిది నెలల్లో సాధారణ ఎన్నికలు రాబోతున్నాయని 2019 ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని ఇందులో ఎవరికి ఎటువంటి అనుమానాలు అవసరం లేదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

## 93 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన ఉత్తరాంధ్ర లయన్స్

7వ పేజీ తరువాయి

వారియర్స్ ఫీల్డింగ్ ఎన్నుకొని బరిలోకి దిగారు బ్యాటింగ్ తీసుకున్న ఉత్తరాంధ్ర లయన్స్ బ్యాట్స్ మ్యాన్లు 20ఓవర్లలో 5వికెట్లను కోల్పోయి 206పరుగులను సాధించారు. ఓపెనర్‌గా దిగిన బ్యాట్స్ మా న్లు సరికో గుల్నూర్ నిరుత్సాహపరిచినా కె యస్ భరత్, మూడో స్థానంలో దిగిన ఎస్‌వి వి రాహుల్ పార్థసారథి అద్భుతంగా రాణించింది. టీమ్ కెప్టెన్ కె యస్ భరత్ శనివారం నాడు జరిగిన మ్యాచ్ మాదిరే ఆదివారం వీరోచిత ప్రదర్శన కనబరిచాడు 23 బంతుల్లో 4సిక్సర్లు 3 ఫోర్లుతో 45 పరుగులు చేసి అర్ధ సెంచరీకి దగ్గరలో ఓటయ్యాడు. ఎస్‌వి రాహుల్ 36 బంతుల్లో 3సిక్సర్లు 3ఫోర్లు తో 53పరుగులు చేసి అర్థ సెంచరీ పూర్తి చేసి ఓటయ్యాడు వీరిద్దరు పార్టనర్‌షిప్‌లో 59బంతుల్లో 98పరుగులు చేశారు. తరువాత దిగిన మిడిల్ ఆర్డర్ ప్లేయర్స్ పి తపస్వి, 23బంతుల్లో 2 సిక్సర్లు 4ఫోర్లుతో 38పరుగులు చేశారు. యస్ హెచ్ శ్రీనివాస్, 13 బంతుల్లోనే 4 సిక్సర్లు ఒకఫోర్‌తో 33పరుగులు చేశారు.వీరిద్దరు కలిసి 36బంతుల్లో 71పరుగులు వర్షం కురిపించారు. మొత్తం మీద గడిచిన 20 ఓవర్లో 6 వికెట్లు కోల్పోయి 206పరుగులు చేశారు. బ్యాటింగ్ బరిలోకి దిగిన వైజాగ్ వారియర్స్ క్రీడాకారులు 207 పరుగులు టార్గెట్ ను గడిచిన 14.4 ఓవర్లకే ఆల్ ఓట్ అయిపోయి కేవలం 113 పరుగులు చేసి ఓటమిపాలయ్యారు ఓపెనర్ స్థానంలో దిగిన పి ఆర్యన్ బెంచ్మార్ట మూడో స్థానంలో దిగిన డిబి ప్రశాంత్ తప్ప కెప్టెన్‌తో సహ మిగతా వారంతా కొద్ది పాటి పరుగులు చేసి ఉత్తరాంధ్ర లయన్స్ బౌలర్ల చేతిలో ఘోరంగా ఓటమి పాలయ్యారు. బౌలింగ్ లోనూ అద్భుత ఆట తీరును ప్రదర్శించిన ఉత్తరాంధ్ర లయన్స్ బౌలర్లు వై.ప్రత్యు రాజ్ కేవలం 1.4ఓవర్ లో 7పరుగులు మాత్రమే ఇచ్చి 3వికెట్లను సాధించి అద్భుత బౌలింగ్ చేశాడు అదే విధంగా పి తేజస్వి కూడా 4ఓవర్ల లో 29 పరుగులు ఇచ్చి 3వికెట్లను తీసుకున్నారు. మిగతా బౌలర్లు కూడా సమిష్టిగా రాణించి వైజాగ్ వారియర్స్ జట్టును 14.4 ఓవర్లకే ఆలౌట్ చేసి మట్టి కరిపించారు దీంతో ఉత్తరాంధ్ర లయన్స్ టీమ్ వరుసగా మూడు విజయాలను సొంతం చేసుకుంది ఎస్ వి రాహుల్ అద్భుతమైన అర్ధ సెంచరీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

## గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల బీచ్ క్లీనింగ్

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మరియు టాటా గ్రూప్‌తో కలిసి ఆదివారం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ పాల్గొని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సమాజం మరియు ప్రకృతి దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వివిధ గ్రూపులుగా ఏర్పడి ఆర్కేబీచ్‌లో ఉన్న చెత్తను సేకరించి జీవిఎంసీకి అందజేశారు. బీచ్‌లో వ్యర్థాలు మరియు ప్రకృతి వైపరీత్యాలు వల్ల బీచ్‌ను ఏవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలో అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు.

## విజ్ఞాన సంపదను ఎవరూ దోచుకోలేరు

### అమూల్యమైన గ్రంథాలను అందచేసిన రోటరీక్లబ్

జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో బాలల గ్రంథాలయం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 500 పుస్తకాలను ఈనెల 15న అందచేసారు. ఆ పుస్తకాలను ఆదివారం వైస్ఆర్పి అధికారప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ సందర్శించి చిత్రలేఖన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అందచేసారు. ఎందరో మహానుభావుల జీవిత చరిత్ర పుస్తకాలు ఇంగ్లీష్, తెలుగు భాషల్లోన్నో అమూల్యమైన గ్రంథాలను అందచేసిన రోటరీక్లబ్‌కుఅభినందనలు తెలిపారు. విజ్ఞాన సంపదను ఎవరూ దోచుకోలేరని అటువంటి విజ్ఞాన సంపదను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయుడు మ్యూజర్, టిడిపి సెంటర్ ఇన్‌చార్జి ఉమాదేవి, సంస్థవ్యవస్థాపకులు ఎస్.అప్పారావు సభ్యులు ఎస్ఎస్ రమాప్రియ, ఎస్.శ్రీరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త



నగర కాంగ్రెస్ఎస్సీ సెల్ అధ్యక్షుడు కస్తూరి వెంకట్రావు ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు ఆదేశాల మేరకు గిడుగు రుద్రరాజు సూచనల మేరకు స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 79వ జయంతిని 30,36,37 వార్డులలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఒబిసి అధ్యక్షులు మూలవెంకట్రావు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంపగోవింద్‌రాజు రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంతేకాకుండా యువతకు సాంకేతిక రంగం ప్రవేశపెట్టారని కొనియాడారు. నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కస్తూరి వెంకట్రావు మాట్లాడుతూ 1991లో విశాఖ విచ్చేసిన రాజీవ్ గాంధీకి విశాఖతో ఉన్న తీపి జ్ఞాపకాలను గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బమ్మిడిగంగాధర్,సీనియర్‌కాంగ్రెస్ నాయకులు సోడదాశి సుధాకర్,కార్యదర్శి మాడుగుల సత్యనారాయణ నగర బిసి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నబాబు తదితరులు పాల్గొని రాజీవ్‌గాంధీకి ఘన నివాళులర్పించారు.

## అన్నప్రసాదాన్ని భక్తితో స్వీకరించాలి

జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త



భారత్ వికాష్‌పరిషత్ లక్ష్మీభాయి భారత్ వికాష్‌పరిషత్ విశాఖపట్నం శాఖ సంయుక్త ఆద్వర్యంలో వికాష్ సప్తాహాల్లో భాగంగా అక్కయ్యపాలెం వాగ్ధేవి పాఠశాల ఆవరణలో నిరుపేదలకు అన్నప్రసాదాన్ని, దుప్పట్లను నిరుపేదలకు అందచేసారు. ఈ కార్యక్రమాన్ని వ్యాపారవేత్త జి.బ్రహ్మానందకుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తు అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు.అందువల్ల అన్నప్రసాదాన్నిభక్తితోస్వీకరించాలన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ మహిళా సభ్యుల సౌజన్యంతో నిర్వమించిన కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ మహిళా శాఖ అధ్యక్షురాలుసత్యశ్రీ, ప్రోగ్రాం కన్వీనర్ ఎంఎస్ఎల్ శైలజ, ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, బివిపి విశాఖ శాఖ అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జిఎస్‌వి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్మురేపిన కెవిఆర్ ఉత్తరాంధ్ర లయన్స్

## మూడో మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ విజయం

7వ పేజీ తరువాయి

14.4 ఓవర్స్‌కు 10 వికెట్లు కోల్పోయి 114 పరుగులకు పరాజయం చెందింది. అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచి ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాధించినది ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కాయల సూరారెడ్డి, కాయల రవికృష్ణరెడ్డి రామచంద్రరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాలిరెడ్డి, కృష్ణరెడ్డి, వెంకటరెడ్డి, మురళీకృష్ణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి కెవిఆర్ కుటుంబ సభ్యులు అభిమానులు సైతం క్రీడా ప్రాంగనంలో ఆనందంతో కేరింతలు కొట్టారు. క్రీడా ప్రాంగణంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జరగబోయే మ్యాచ్‌కు విజయం సాధించాలని మాట్లాడుకోవడం జరిగింది.

## పాడేరు ఘాట్‌లో లోయలోకి పడిన ఆర్టీసి బస్సు









7వ పేజీ తరువాయి

వ్యూపాయింట్ సమీపంలో పాడేరు నుంచి మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు ద్వీఛ క్రవాహనంలో ఎదురుగా వస్తుండగా ఆ ప్రదేశంలో కొండపై నుంచి ఒక చెట్టు కొమ్మ రోడ్డుకు ఆను కొని పొడవుగా ఉంది. దీంతో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనే అవకాశం ఉండటంతో బైక్‌ను తప్పించినా చెట్టు కొమ్మను బస్సు ఢీ కొనే అవకాశం ఉండటంతో బస్సు డ్రైవర్ కిముడు సత్తిబాబు సడన్‌గా బ్రేకు వేయడంతో రోడ్డు ప్రక్కనే ఉన్న రక్షణ గోడవరకూ బస్సు వెళ్లిపోయింది. దీంతో రన్నింగ్‌లో ఉన్న బస్సు రక్షణ గోడను ఢీకొనడంతో వంద అడుగులు లోయలో దూసుకుపోయింది. విశాఖపట్నం,చోడవరం తదితర మైదాన ప్రాంతాల నుంచి పాడేరు వస్తున్న సుమారు 40 మందికి పైగా ప్రయాణికులు బస్సులో పాడేరు వస్తున్నారు.దీంతో బస్సు లోయలోకి వెళ్లిపోవడంతో ఈ ప్రాద సంఘటనలో సబ్బవరం గ్రామానికి చెందిన నరవ నారాయణమ్మ(55) అలాగే పాడేరు మండలం బర్సింగి కొత్తూ గ్రామానికి చెందిన సీసా కొండన్న(57) అక్కడి క్కడే దుర్మరణం చెందారు. బస్సు లోయలోకి దూసుకువెళ్లిన సంఘటనా సమయంలో







బస్సులో ఉన్న ప్రాయాణికులు ఆర్తనాధలతో పాడేరు ఘాట్ అంతా మారోమోగిపోయిందనే చెప్పాలి. సరిగ్గా ఆదివారం రోజుకు నెల రోజులు పూర్తయిన తాంగుల జ్యోతి కుమార్తె ఈ ప్రమాదంలో ప్రాణాలతో సురక్షితంగా బయటపడింది. ఈ ప్రమాదంలో మాత్రం తల్లి జ్యోతి తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. బస్సు ప్రమాద సంఘటన వార్త సమాచారం తెలుసుకున్న పాడేరు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాడేరు పోలీసులను సంఘటనా స్థలానికి హుటాహుటిన పంపించి గాయాలు పాలైన క్షతగాత్రులను పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి 108 అంబులెన్స్‌ల్లో హుటాహుటిన తరలించి అత్యవసర వైద్యపరీక్షలు అందజేశారు. బస్సు లోయలో పడి మృతి చెందిన నారాయణమ్మ, కొండన్న మృతదేహాలను పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సిబ్బంది,ఆర్టీసి సిబ్బంది సహాయంతో మృతదేహాలను రోడ్డుమీదకు తీసుకువచ్చి పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ఆస్పత్రికి తరలించారు.బస్సు ప్రమాద సంఘటనా ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తదితరులు సందర్శించి ప్రమాదం ఏవిధంగా జరిగిందే పరిశీలించారు. ఇదిలా ఉండగా బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలై పరిస్థితి విషమంగా ఉన్న డ్రైవర్ కిముడు సత్తిబాబును, కిల్లో బోడంరాజు, బుట్టా చిన్నమ్మలను 108 అంబులెన్స్‌లో వివాఖకెజిహెచ్‌కు హుటాహుటిన తరిలించారు.బస్సు ప్రమాదంలో పి.తాతబాబు, (40)వి.కోటి(26), కె.పద్మ(23),జి.వరహాలమ్మ(40), లక్ష్మి(44), జె.సాయి మాధవి(26), బాబురావు(50), గాసన్న(60), వెంకటరమణ(42), సత్తిబాబు(38),రవిబాబు(19), ఎ.అప్పాజీ (52), పి.రఘునాథ్(38), బి.నాగేశ్వరరావు(45), ఎస్.బాబురావు(54), పెంటమ్మ(50), బి.రమణ(8), బి.చిన్న మ్మలు(45), జ్యోతి(1), కె,బోడిరాజు(39), బొంజుబాబు(52), కె.కొండబాబు(26), జిజనాగేష్(23), పి.చిట్టిబాబు(30), బి.రఘునాథ్(35),పి.సింహాద్రి(23),పద్మ(25),పి.దుర్గాభవానీ(14), సుభలక్ష్మణరావు(50), జి.జ్యోతి(28),ఎ.ప్రభ(30),కిముడు చిట్టిబాబు డ్రైవర్ 38) తీవ్ర గాయాలు పాలయ్యారు.దీంతో వీరందరినీ పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి అత్యవసర చికిత్సలు అందజేసారు. క్షతగాత్రులకు అత్యవసర పరిక్షలు అందించే సహాయ కార్యక్రమంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,ట్రైకార్ చైర్మన్ సతకముల్లిబాబు, టిడిపి నాయకులు పాండురంగస్వామి,బాకూరు వెంకటరమణరాజు,ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అత్యవసర సేవలు అందించారు.ఆస్పత్రి ప్రాంగణంఅంతా క్షతగాత్రుల ఆర్తనాధాలు చేశారు. క్షత గాత్రులకు అత్యవసర సేవలలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆరా తీశారు. క్షతగాత్రులకు వైద్య సేవలను అందించే కార్యక్రమాలు పర్యవేక్షణ గిరిజన సంక్షే శాఖ ఉపంచాలకులు ఐ.కొండలరావు,రెవెన్యూ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాడేరు ఘాట్‌లో లోయలోకి బస్సు దూసుకువెళ్లిన సంఘటన ఇదే తొలిసారిగా చెప్పవచ్చు. బస్సు ప్రామాదానికి కారణమైన చెట్టు కొమ్మను అగ్నిమాపక లారీతో సిఐ సుధాకర్,ఎస్ఐ రంజిత్, లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది తొలగించారు.





## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట న్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఏరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

## బస్సు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త



పాడేరు ఘాట్ రోడ్డు వంజంగీ కాంతమ్మ వ్యూ పాయింట్ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాడేరు జిల్లా ఆస్పత్రిలో పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సంబంధిత అధికారులతో మాట్లాడి క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చేలా అన్ని ఏర్పాట్లు చేసినటువంటి శాసనసభ్యులు ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు హాస్పటల్‌కు వెళ్లి స్వయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందొద్దని ప్రభుత్వం అండగా నిలుస్తుందని క్షతగాత్రులకు మనోధైర్యాన్ని నింపారు. ఎమ్మెల్యే వెంట కమీషన్ మెంబర్ లిల్లీ సురేష్ తదితులు పాల్గొన్నారు.

## ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి అమర్నాథ్

### క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి -మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

పాడేరు ఘాట్ రోడ్లో ఆర్టీసీ బస్సు లోయలో పడిన ఘటన ప్రదేశాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును ఆర్టీసీ, పోలీస్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రమాదం ఘటన తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతికి గురై, వెంటనే ఘటన స్థలానికి వెళ్ళమని మంత్రి అమర్నాథ్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాడేరు చేరుకున్న మంత్రి ప్రమాద స్థలాన్ని పరిశీలించి అనంతరం, జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను అమర్నాథ్ కోరారు. అవసరమైతే కేజీహెచ్‌కు లేదా కార్పొరేట్ ఆసుపత్రులకైనా క్షతగాత్రులను తరలించి వారు పూర్తిస్థాయిలో కోలుకునే విధంగా వైద్య సహాయం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖ నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు లోయలో పడిందని, ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని విశాఖ కేజీహెచ్‌కు తరలించామని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారని ఆయన చెప్పారు. అలాగే శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు, గాయపడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు అమర్నాథ్ తెలియజేశారు. పాడేరు ఘాట్ రోడ్డుపై ప్రమాదాలను నివారించేందుకు రవాణా శాఖ అధికారులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రమాద ఘటనపైవిచారణ జరిపిస్తామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవర్‌తో సహా 34 మంది బస్సులో ఉన్నారు. అందులో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన 32 మందిలో ఆరుగురును మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం తరలించారు. మిగిలిన 26 మందిలో 21 మంది పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారందరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం చాలా వేగంగా స్పందించి సహాయ చర్యలు చేపట్టడం అభినందనీయమని, కలెక్టర్, ఎస్పీ, ఎంఎల్ఎ, పోలీసు యంత్రాంగం, డాక్టర్లను మంత్రి అభినందించారు. మంత్రితో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, స్థానిక శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్‌పర్సన్ శతక బుల్లిబాబు, డిఆర్ఓ పి.అంబేద్కర్, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఛలో గాజువాకను జయప్రదం చేయండి

నక్కపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త





చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 27న గాజువాకలో జరిగే ప్రదర్శనకు చేనేత కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ చేనేత కార్మికుల సంఘం అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, జిల్లా అధ్యక్షులు మాడెం సూరి అప్పారావులు పిలు పునిచ్చారు. హక్కుల సాధన సమావేశానికి చేనేత వర్గాలందరూ తరలి రావాలంటూ నక్కపల్లిలో ఆదివారం రాత్రి సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, జిల్లా అధ్యక్షులు మాడెం సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఆందోళన గోడ పత్రికను విడుదల చేసి, ర్యాలీ నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర మంత్రులు, కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. చేనేత వర్గానికి చెందిన వారంతా సభకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. నాయకులు కల్లూరి బాబ్జి, జాగు కొండబాబు, తెడ్లకు బాల, చంటి, మహేష్ మాడెం సూరి బాబు, వరహాలు, కల్లూరి సత్తిబాబు, మహేష్, గుద్దటి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందే : రాష్ట్ర టిడిపి మహిళ నేత అనిత

### -రాజయ్యపేటలో అనితకు స్వాగతం పలికిన మత్స్యకారులు

నక్కపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు బట్టి పేదవాడికి న్యాయం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అనితకు గ్రామ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో హారతులు పట్టి స్వాగతం పలికారు అనంతరం ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారంటీ టిడిపి అంటూ కరపత్రాలను పంచుతూ టిడిపి మేనిఫెస్టో పైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పేదవాడికి తీవ్రమైన నష్టం జరిగిందని ఆ నష్టం పోవాలంటే అదొక చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపైన ఏ వర్గం కూడా సంతోషంగా లేదని రానున్న ఎన్నికల్లో పూర్తిస్థాయిలో మన పిల్లల భవిష్యత్తును ఆలోచించి నిర్ణయం తీసు కోవాలని కోరారు. మత్స్యకారులు ఇప్పుడు ఎప్పుడు కూడా టిడిపితోనే ఉన్నారని అన్నారు. టిడిపి మేని ఫెస్టో వివరాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల పార్టీ నాయకులు లాలం కాసినాయుడు, వినోద్ రాజు, గుర్రం రామకృష్ణ, కురందాసు నూకరాజు, అమలకంటి అబద్ధం, గోసల తాతారావు, శ్రీకాంత్, అయినంపూడి అప్పలరాజు, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, గోనగాల రామకృష్ణ, దేవుడు, మెరుగు నాగేశ్వరరావులతోపాటు గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి గంగరాజు, మాజీ సర్పంచ్ పిక్కి శ్రీను, ఎంపీటీసీ సత్తయ్య, పిక్కి రాంబాబు, పిక్కి కోటేశ్వరరావు, పిక్కి కోదండరావు, వాసుపల్లి శివాజీ, సిరిపిల్లి అప్పలరాజు, వాసుపల్లి రాము తదితరులున్నారు.





## ఎమ్మెల్యే గంటాకు శ్రీ షిర్డీ సాయిబాబా పదవ వార్షికోత్సవ ఆహ్వానపత్రిక అందజేత

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం సోమవరం గ్రామంలో వెలిసియున్న శ్రీ షిర్డీసాయినాథ స్వామి వారి పదవ వర్షాకోత్సవ మహోత్సవంలో 25వ తారీఖున జరుపు సందర్భంగా మాజీ మంత్రి ఉత్తర నియోజవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆహ్వానించిన అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల కొండ ఎన్‌హెచ్-5పై రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొట్టిన ఆటో ... పలువురికి గాయాలు

ఆరిలోవ, ఆగస్టు 20, ప్రభాతవార్త

జూ పార్కు నుండి హనుమంతవాక వైపు వస్తుండగా ఒక కారును వెనుక నుండి ఆటో ఢీకొట్టిన ప్రమాదంలో పలువురు గాయాలపాలయ్యారు. దీనికి సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం జూ పార్కు నుండి హనుమంతవాక వైపు వెళ్తూ కంబాల కొండ ఎదురుగా ఓ కారు ఆగిపోయింది. దీనితో కారు ఎందుకు ఆగిందో చూసేందుకు వెనుక కూర్చున్న వ్యక్తి డోర్ తీసుకుని బయటకు వచ్చి కారును పరిశీలింస్తున్నాడు. ఇంతలో వెనుక వైపు వస్తున్న ఆటో డ్రైవర్ వేగంగా వచ్చి బలంగా ఆ వ్యక్తిని, కారును ఢీకొట్టాడు. దీనితో ఆటో తిరగబడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు, కారు నుండి దిగిన వ్యక్తికి గాయాలు కావడంతో స్థానిక విమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై కుమార్ తెలిపారు. ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా లేదా అనే విషయమై పరీక్షలు చేయాల్సి ఉందని ఎస్.ఐ తెలిపారు.

## భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగికాశీ విశ్వనాథరాజుని కలిసిన తాతపూడి ప్రదీప్‌కుమార్



పీఎం పాలెం, ఆగస్టు 20, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ నూతనంగా బాధ్యత స్వీకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగికాశీ విశ్వనాథరాజుని మర్యాదపూర్వకంగా కలిసి భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు తాతపూడి ప్రదీప్ కుమార్ శాలువాతో సత్కరించి భారతీయ జనతా పార్టీ స్టేట్ బిల్డింగ్ వర్కర్ సెల్ నెంబర్ కోరాడ శంకర్రావు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియపరిచారు. తర్వాత భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడూరు సంజీవరావు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పార్వతి కలిసి బొకే ఇచ్చి దుశ్శాలువాతో సన్మానం చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కనితి విజయలక్ష్మి, కాశీరాజుకి సన్మానం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో రమణ కె.అభిరామ్ పాల్గొన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, ఆగస్టు 20, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం. నుంచి లలిత డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడినవని పరిపాల నాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు- 22 కేసులు నమోదు



మాధవధార, ఆగస్టు 20, ప్రభాతవార్త

నిన్న రాత్రి నుండి ఈరోజు ఉదయం వరకు కూడా కూర్మన్నపాలెం టోల్గేట్ వద్ద ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలను ఉల్లంఘించిన బస్సులపై 22 కేసులను నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఎం.బుచ్చిరాజు మన్మోహన్, రాఖీ మనిషా, సుమన్ కుమార్, లలిత, శిరీష దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని ఉప రవాణా కమిషనర్ టి.రాజారత్నం తెలిపారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియన్స్ మధ్య అవగాహన ఒప్పందం

మాధవధార, ఆగస్టు 20, ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ)లో అంతర్భాగంగా ఏర్పాటైన యంగ్ ఇండియన్స్ సంస్థతో పరస్పర అవగాహన ఒప్పందం సీతం కళాశాల కుదుర్చుకుంది. యంగ్ ఇండియన్ సంస్థకి చెందిన చైర్మన్ సుమిత్ కుమార్, వరుణ్ జామి, నూతన ఆవిష్కరణల చైర్మన్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఇందులో భాగంగా వరుణ్ జామి మాట్లాడుతూ యంగ్ ఇండియన్స్ అనేది ఒక సామాజిక వ్యవస్థాపక వేదిక అని దేశంలోని యువత సామాజిక, సాంస్కృతిక లేదా పర్యావరణ సమస్యలకు అభివృద్ధి, నిధులు, అమలు పరిష్కారాలపై దృష్టి సారించే ఒక సంస్థగా మారడానికి సమావేశమవుతుంది అని తెలిపారు. విద్య, ప్రేరణ, నాయకత్వం, యువత, సమగ్ర అభివృద్ధి, మార్పు తయారీదారులుగా వారికి అవకాశాలను సృష్టించడం వంటి అంశాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పిన సంస్థగా, గుర్తింపు పొందినది, అలాగే సీతం సంస్థ విద్యార్థులు భారతదేశ వృద్ధికి గణనీయమైన సహకారం అందించగలరని భావిస్తున్నామని యంగ్ ఇండియన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. యంగ్ ఇండియన్స్ లక్ష్యాలలో విద్యార్థులను నిమగ్నం చేయడానికి వ్యక్తిగత నాయకత్వం, సామాజిక నాయకత్వం, దేశాభివృద్ధి వంటి ఔత్సాహిక కార్యశాలలను నిర్వహిస్తారు. విద్యార్థులు వాటిలో ఉద్యమ ప్రగతి, సవాళ్లు, అవకాశాలపై పరిజ్ఞానం పొందుతారని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలు చేయగల సామర్థ్యం లభిస్తాయని సుమిత్ కుమార్ అభిప్రాయపడ్డారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సీతంలో ప్రధానంగా ఎం.బి.ఎ, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రయోజనం కోసం పరిశ్రమతో మెరుగైన అనుబంధాన్ని కలిగి ఉండటానికి విజయనగరం ప్రాంతంలోని యంగ్ ఇండియన్స్ సంస్థ నుండి ఈ రకమైన వినూత్న చర్యలో కళాశాల మొదటిది అని అభిప్రాయడ్డారు. ఈ కార్యక్రమంలో సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సి.హెచ్. వెంకట లక్ష్మీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓం వాకర్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం



మాధవధార, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఓం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ సౌజన్యంతో మురళీ నగర్, సెక్టార్-13, బృందావన్ పార్క్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనది. సెవెన్ హిల్స్ హాస్పిటల్ ప్రముఖ హృద్రోగ నిపుణులు డా.ఎల్.హరిత కుమారి, జనరల్ ఫిజీషియన్ డా.అఖిల్ భార్గవ్, మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరంలో 146 మంది అవసరార్థులు పాల్గొనగా రక్తపోటు, మధుమేహం, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు. ప్రాథమిక వైద్యమనంతరం, పలు ఆరోగ్య సలహాల ను వైద్యులు సూచించారు. ఓం వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వి.ప్రమీల నేతృత్వంలో విశేష స్పందన లభించి న ఈ శిబిరంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉప్పలపాటి శుభ ముఖ్యఅతిథిగా పాల్గొనగా వాకర్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కె.ద్వారకానాథ్, కేబినెట్ టీమ్ సిహెచ్.జ్యోతి, చదువుల సరస్వతి, జయ, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరాజు, శ్రీస్టార్ వాకర్స్ అధ్యక్షులు ఆర్.మహేశ్వరరావు, ఓం వాకర్స్ క్లబ్ సభ్యులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, బృందావన్ పార్క్ మురళీ, రాము, వెంకట్, సతీష్, ధనలక్ష్మి, సీతారామరావు, కె.వి.వర్మ పాల్గొన్నారు. వైద్య బృందానికి ప్రమీల ఘనంగా సత్కరించారు.

## 22న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఛలో విజయవాడ కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 20, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కారానికి ఈనెల 22న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఏసుదాసు డిమాండ్ చేశారు. ఆదివారం అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపల్ కార్మికులతో ఏసుదాసు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమస్యలు పరిష్కారానికి 22న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.సూరకాంత సిహెచ్ వెంకటరమణ డి.మహేష్ చంద్రరావు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో అంతిమయాత్ర రథం

యలమంచిలి, ఆగస్టు 20, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో దాతల సహాయంతో అంతిమయాత్ర రథాన్ని ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ వీరయ్య తెలియజేశారు. ప్రజల అవసరాల కోసం అందుబాటులో ఉంచామన్నారు. కీర్తిశేషులు ఆదారి తులసీరావు కుటుంబ సభ్యులు పట్టణానికి చెందిన మరి కొంతమంది దాతల ఆర్థిక సాయంతో దీన్ని సమకూర్చామన్నారు. నామమాత్రం రుసుము చెల్లించి వినియోగించుకోవచ్చని తెలిపారు. సుమారు ఎనిమిదిన్నర లక్షల వ్యయంతో దీన్ని తయారు చేయించామన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వాహనం ఉంటుందని అవసరమైన వారు 961 8496 437 నెంబరు సంప్రదించవచ్చని తెలిపారు.

## రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు...



నక్కపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త

మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. మాజీ జిల్లా అధికార ప్రతినిధి మేడేటి శంకర్ ఆధ్వర్యంలో నక్కపల్లి కాంప్లెక్స్ వద్ద ఆదివారం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శంకర్ మాట్లాడుతూ ఆయన సేవలను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేని, చిరస్థాయిగా గుర్తుండిపోయారని, ఆ స్ఫూర్తితోనే 2024 ఎన్నికల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని మేడేటి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం తరువాత నక్కపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్లకు గ్లూకోజ్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అద్దూరి ఈశ్వర్ రావు, డా.బత్తుల రఘు నీలకంఠ, నక్కపల్లి రాధా రంగ మండల అధ్యక్షులు ముద్ద త్రినాథరావు, మొల్లేటి చిన్ని, దేశెట్టి నాగేశ్వరావు, గంగిశెట్టి గణేష్, ముప్పిని వీరస్వామి సాయి, బల్లింగ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సామూహిక లక్ష్మీ గణపతి హోమం



చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణ శుద్ధ చవితి ఆదివారం సందర్భంగా సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందం హోమాది కార్యక్రమాలు చేపట్టారు. అంతకుముం దు స్వామివారికి ప్రత్యేక పూజలు స్వరాభిషేకం నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాల స్వీకరించి హోమాది కార్యక్రమాలు తిలకించారు.

## విజయవంతమైన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త



చోడవరం శ్రీ స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం. జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యంతో, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్యర్యంలో కార్యనిర్వహణ అధికారి ఎస్‌వివి సత్యనారాయణ మూర్తి సహకారంతో వై.ఎస్.ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 118 మంది నేత్ర రోగులను పరీక్షలు నిర్వహించగా వారిలో 33 మందినీ శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం 2, కంటిపై పొర చికిత్స కోసం 1, కంటి నీటి కాసుల చికిత్స కోసం 2, కంటి రెప్పల చికిత్స కోసం 1, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు)చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి ఆసుపత్రికి తరలించారు. కొడమంచలి చలపతిరావు (ఆలయ అర్చకులు), ఎస్‌వివి సత్యనారాయణ మూర్తి (కార్యనిర్వహణాధికారి), శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ హరి చందన, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో-ఆడినేటర్ ఎం.అరుణ్ కుమార్, సతీష్, గవర్నమెంట్ కంటి వెలుగు ఆప్తలమిక్ ఆఫీసర్ నాగలక్ష్మి, నర్సింగ్ స్టాఫ్ రేణుక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాలమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



మాడుగుల, ఆగస్టు 20, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గత ఏడాది నిర్మించిన గ్రామ దేవత శ్రీ దుర్గాల అమ్మవారి ఆలయ తొలి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వందల మంది ప్రజలు పాల్గొని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి.

## ఈనెల 22న సచివాలయం కన్వీనర్ల సమావేశం

చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలోగల సచివాలయ కన్వీనర్ల సమావేశం ఈనెల 22న ఉదయం 9:30గం.కు చోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు పార్టీ కార్యాలయం శనివారం తెలిపింది. ప్రతి ఒక్కరు తప్పకుండా మీ ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు. ప్రతి కన్వీనర్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పిస్తున్న నేపథ్యంలోపై పత్రాలను తీసుకురాగలరని కోరారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

హుకుంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్, చైర్ పర్సన్, అరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పాచిపెంట శాంత కుమారి ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. 79వ జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి శాస్త్ర సాంకేతిక రంగంలో టెలిఫోన్ ఐ.ఐ.టి. ఎన్.ఐ.టి. కంప్యూటర్ అనేక రకాలైన టెక్నాలజీ అభివృద్ధి దిశగా ఒక విప్లవం తీసుకొచ్చినటువంటి మహానుభావుడని కొనియాడారు. అదేవిధంగా ఓటు హక్కు వయస్సు 21సం. నుండి 18 సం.కి ఓటు హక్కు కల్పించినటువంటి మహానుభావుడు ఆని బడుగు బలహీన వర్గాల వారికి దేశ ప్రజలందరికీ సమాన న్యాయం పరిపాలన చేసిన గొప్ప ప్రధాన మంత్రిగా భారతదేశ కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దామని శాంతకుమారి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి రామారావు, జిల్లా ఉమెన్ రైట్స్ అధ్యక్షులు ఎస్.బంగారు రాజు, హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమర్బ లక్ష్మీనారాయణ పడాల్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సీదరి రాధ లక్ష్మి, బోయి మోహన్ రావు మజ్జి కొండబాబు, కె.కోటేశ్వరరావు, వంతల రామకృష్ణ, అశర అప్పలనాయుడు, కుడా రామలింగం, బకురు ధర్మరాజు, రమేష్, రఘురాం, ఎస్.భగత్రం, పి.గంగాధర్, టి.పర్సురాం, టి.సత్తిబాబు జె.వెంకట్ బాబు, టి.బిమరావు మహిళా నాయకురాలు జి.పద్మ, కె.మితుల, కె.గుల్సన్ సీనియర్ మహిళాలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాదిపదికన రేఖపల్లి నూతన సచివాలయం భవనానికి రోడ్డు నిర్మాణ పనులు



వి.ఆర్.పురం, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయితీ నూతన సచివాలయం భవనానికి సర్పంచ్ పూనెం సరోజిని పర్యవేక్షణలో ఆదివారం యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాన పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజిని మాట్లాడారు. నూతన భవనం ప్రారంభంతో గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలకు సచివాలయం మరింత చేరువ కానుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల నాయకులు సీరపు తాతాబాబు, గుండిపుడి లక్ష్మణారావు, సోడి మల్లయ్య, గ్రామ పంచాయితీ కార్యాదర్శి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సర్వేను ఇంటింటికి పరిశీలించిన తహశీల్దార్


నక్కపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



మండలంలోని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆర్వో రామ లక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటరు ఇంటింట సర్వే కార్యక్రమాన్ని తహశీల్దార్ అంబేద్కర్ ఆదివారం క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని డిఎల్ పురంతో పాటు పలు గ్రామాల్లో పలు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటరులను ఇంటింటికి వెళ్లి కలసి జాబితాలను పరిశీలించారు. వీఆర్వో దేవుడు, పంచాయితీ కార్యదర్శి నరసింగరావు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్‌కి విన్నవించిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు



పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

పాడేరు వ్యూ పాయింట్ వద్ద జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదం జరగడం బాధాకరం అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న అయన హుటాహుటిన జిల్లా జిల్లా ఆసుపత్రికి చేరుకొని, క్షత్రగాతులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి డిఎంహెచ్ఓ విశ్వేశ్వర నాయుడుని కలిసి ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి ప్రమాదంలో మృతి చెందిన వారికీ రూ.10 లక్షలు నష్ట పరిహారం అందించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, గిరిజన మోర్చా పాడేరు మండల అధ్యక్షులు కొండకించింగి అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సైనిక కమాండర్ల సమాధుల ప్రాంతాన్ని చారిత్రాత్మక ప్రాంతాలుగా గుర్తించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



నర్సీపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

బ్రిటిష్ సైనిక కమాండర్ల సమాధుల ప్రాంతాన్ని చారిత్రాత్మక ప్రాంతాలు గుర్తించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. నర్సీపట్నం రోడ్డు భవనాలు అతిథి గృహంకు వెళ్లే మార్గంలో మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న బ్రిటిష్ సైనిక కమాండర్లు హైవర్ట్, కవర్డ్ సమాధులను ఆదివారం పరిశీలించారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి సీతారామరాజు గెరిల్లా దాడిలో వీరు హతమయ్యారు. నర్సీపట్నం ప్రధాన కేంద్రంగా పాలన చేస్తున్న బ్రిటీష్ ప్రభుత్వం నర్సీపట్నంలో వీరి మృతదేహాలను సమాధి చేశారు. సిపిఐ బస్సు యాత్ర ప్రచార జాతరలో భాగంగా నర్సీపట్నం విచ్చేసిన ఆయన ఆదివారం వీరి సమాధులను పరిశీలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రిటీష్ సైనిక కమాండర్ల సమాధుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే కొంతమంది స్వార్థపరులు దానిని స్వప్రయోజనం కోసం వాడుకొని స్థలాన్ని కబ్జా చేయడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నం ఏరియాలో భూకబ్జాలు అధికంగా ఉన్నాయని, దానికి వైసీపీ పెద్దలు కొమ్ము కాయటం నిజంగా సిగ్గుచేటు అన్నారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా వాడుకొని, ప్రజలకు ఉపయోగపడే విధంగా నందనవనంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. 46 సెంట్లు స్థలాన్ని ఇప్పటివరకు కొంతమంది ఉపయోగించుకున్నారని, ఇప్పటికైనా ఈ స్థలాన్ని ఖాళీ చేసి ప్రజావసరాలకి ఉపయోగపడే విధంగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ స్థలం కోసం ఆర్కియాలజీ శాఖకు కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి. సత్యనారాయణమూర్తి, సిపిఐ మహిళా సమాఖ్య స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమల, జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా నాయకులు జి.గురుబాబు, రాజన్న దొరబాబు, ఏఐవైఎఫ్ నాయకులు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేంపాడులో సమామి సాయి శత రుద్రీయం- తరలివచ్చిన సాయి భక్తులు

నక్కపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



సత్యసాయి సేవా కేంద్రం మండలంలోని వేంపాడు భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం సమామి సాయి శత రుద్రీయం కార్యక్రమంలో భాగంగా మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. వ్యాధ్యాయన సాధన రాష్ట్ర సమన్వయ కర్త కే సాయి శ్రీహరి ప్రసాద్ శర్మ సారథ్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలో శోభయాత్రతో ప్రారంభమయ్యాయి. ప్రశాంత పతాకావిష్కరణ, గోమాత పూజ, ప్రేమ తరువు పంపిణీ, అనంతరం రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ శర్మ ఈ రుద్రాభిషేకానికి సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. సత్యసాయిబాబా 100 సంవత్సరాల జన్మదినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పెద్ద ఎత్తున భక్తులతోపాటు జిల్లా వి.కృష్ణంరాజు పర్యవేక్షణలో విశ్వేశ్వరరావు, గీత శైలజాలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### 16 మంది జూదరుల అరెస్ట్ -రూ.56,460లు, 15 మొబైల్స్, 5 ద్విచక్ర వాహనాలు, ప్లేయింగ్ కార్డ్‌లు స్వాధీనం..



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అసాంఘిక శక్తులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల ఆదివారం గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీనగర్ అఫీషియల్ కోలనీ, జాబిలి రెసిడెన్సీలో ఓ ఇంట్లో భారీ ఎత్తున జూదం ఆడుతున్నా రనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాధరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆ ప్రాంతంపై దాడి చేశారు. ఈ మేరకు పదిహేను మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.56,460లు, 15 మొబైల్స్, 5 ద్విచక్ర వాహనాలు, ప్లేయింగ్ కార్డ్‌లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం నిందితులను గాజువాక పోలీసులకు అప్పగించారు.

## ఘనంగా శ్రావణమాస మహోత్సవాలు

చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త



చోడవరం కోపరేటివ్ కాలనీలో వేంచేసియున్న ఆపద హార శ్రీనివాస క్షేత్రంలో శ్రావణమాసం మహోత్సవాలు సందర్భంగా శనివారం సాయం సంధ్య వేళలో మంగళ వాయిద్యాల నడుమ లక్ష్మీ కేశవ జగన్నాథ భజన మండలి వారిచే పురం దాస్ కీర్తనలు అత్యంత వైభవంగా జరిగాయి అలాగే సహస్ర దీపాలంకరణ (ఊంజల్ సేవ) అత్యంత వైభవంగా జరిగింది. లలిత మండలి వారిచే విష్ణు సహస్రనామ పారాయణం లక్ష్మీ కేశవ భజన మండలి వారిచే కీర్తనలు రామిరెడ్డి పాడిన అన్నమయ్య కీర్తనలు పలువురును ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పర్యవేక్షకులు జయదేవ్ ఆలయ కమిటీ చైర్మన్ కందర్ప గౌరీ శంకర్ కార్యనిర్వహణ అధికారి ఎస్‌వివి. సత్యనారాయణ ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు సంతాచార్యులు వెంకటలక్ష్మి నారాయణ ఆచార్యులు అలాగే లలితా మహిళా మండలి శ్రీవారి సేవకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

### ప్రమాద ఘటనపై ఉపముఖ్యమంత్రి రాజన్న దొర ఆరా -మృతుల కుటుంబాలకు సంతాపం -బాధితులకు మెరుగైన వైద్యం అందించండి -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర



పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

పాడేరు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాద సంఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్న దొర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం పాడేరు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌కు ఫోన్ చేసి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. అవసరం అయితే విశాఖపట్నం తరలించి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు.

### బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన

## ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నర్సింగరావు


పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఓ ఆర్టీసీ బస్సు లోయలో పడి ఇద్దరు ప్రయాణికులు మృతి చెందారు. 30 మంది గాయపడ్డారు. వారిలో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని పాడేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నర్సింగరావు తక్షణమే హుటా హుటిగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొన్ని బస్సు ప్రమాద కుటుంబానికి అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా 24గంటలూ ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైద్యులకు నర్సింగరావు సూచించారు. పాడేరు ఘాట్ రోడ్డులో ఈ ప్రమాద ఘటన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణీకులు ఉన్నట్టు తెలియపరిచారు. ఆర్టీసీ బస్సు చోడవరం నుంచి పాడేరు వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పాడేరు ఘాట్ రోడ్డులోని వ్యూ పాయింట్ వద్ద మలుపు తిరుగుతుండగా, బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిందని బస్సు ప్రయాణీకులు తెలిపారు.

## బస్సు ప్రమాద క్షతగాత్రులను పూర్తి స్థాయి వైద్యం అందించాలి

### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని టీడీపీ డిమాండ్



పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం శ్రీ మొదకొండమ్మ తల్లి ఘాట్ వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను తెలుగుదేశం పార్టీ నాయకులు హుటాహుటిన పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేరుకుని పరామర్శించి దగ్గరుండి గాయపడిన వారికీ డాక్టర్‌తో మాట్లాడి స్కానింగ్‌లు చేయించి మెరుగైన వైద్యం అందేలా చూడటం జరిగింది. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని అవసరమైన సీటి స్కానింగ్ చేసేలా చూడాలని అన్నారు. అనంతరం టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతు బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ.25లక్షలు ఎక్షగ్రేషియా ఇవ్వాలని ఆసుపత్రిలో క్షతగత్రులకు అవసరమైన వైద్యం అందించాలని దగ్గరుండి డాక్టర్‌తో మాట్లాడి వైద్యం అందించేలా చూడాలని మృతుల కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని కలెక్టర్‌ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారా యణ, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్జా అచ్చిబాబు, టీడీపీ యువ నాయకుడు త్రినాథ్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మురళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాగ పంచమి విశిష్టత



నాగదేవతను పూజిస్తే.. జీవితంలో అన్ని కష్టాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. పురాణాల ప్రకారం. నాగపంచమి కథ కృష్ణుడితో ముడిపడి ఉంది. శ్రీకృష్ణుడు తన స్నేహితులతో కలిసి బంతి ఆట ఆడుకుంటుండగా.. బంతి నదిలో పడింది. ఐతే ఆ నదిలో కాళీయనాగ్ ఉంటాడు. ఆ విషయం తెలియక శ్రీకృష్ణుడు బంతి కోసం నదిలోకి దూకుతాడు. నదిలోకి వచ్చిన కృష్ణుడిపై కాళీయ నాగుదాడిచేస్తుంది. కానీ శ్రీకృష్ణుడు దానిని ఎదుర్కొని గట్టి గుణపాఠం చెబుతాడు. ఆ తర్వాత కాళీయనాడు శ్రీకృష్ణుడికి క్షమాపణలు చెప్పింది. ఇకపై ఎవరికీ హాని చేయానని హామీ ఇస్తుంది. కాళీయ నాగుపై కృష్ణుడు సాధించిన విజయాన్ని నాగపంచమిగా జరుపుకుంటారు. స్కంద పురాణంలో నాగ పంచమి విశిష్టతను పరమ శివుడు కూడా వివరించాడు ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమని అడుగుతాడట. తాము ఉద్భవించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ఆదిశేషుడు కోరుకుంటాడు. ఆదిశేషుని కోరికని మన్నించిన విష్ణుదేవుడు శ్రావణ శుద్ధ పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారట. అప్పటి నుంచీశ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమిని నాగుల పంచమిగా జరుపుకుంటున్నారు.

**శాస్త్రాల ప్రకారం..** నాగపంచమి నాడు ఉపవాసం చేయాలి. అలాగే నాగ మంత్రాన్ని జపించాలి. ఇలా చేయడం వల్ల రాహు, కేతు దోషాల నుంచి విముక్తి లభిస్తుంది. హిందూ సంప్రదాయాల్లో నాగ పంచమి పండగకు ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత ఉంది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో శుక్లపక్ష పంచమిని నాగుల పంచమిగా జరుపుకుంటారు. నాగపంచమి రోజు మహిళలు నాగదేవత ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తుంటారు. పుట్టలో పాలు పోస్తుంటారు. నాగపంచమి ప్రాముఖ్యతను అనేక గ్రంథాల్లో కూడా వివరించారు. జ్యోతిష్యం దృష్ట్యా కూడా ఈ రోజులకు ఎంతో ప్రత్యేకత ఉంది. నాగపంచమి రోజున పూజలు చేస్తే. కాలసర్ప దోషం తొలగిపోతుందని పురాణాల్లో చెప్పారు. జాతకంలో కాల సర్పదోషం, రాహు దోషాలు ఉన్నవారు. నాగపంచమి రోజు శివాలయానికి వెళ్లి రుద్రాభిషేకం చేస్తారు. శివుడికి అభిషేకం చేసిన తర్వాత..

# మహిళా రైతుల కోసం ప్రత్యేకంగా ఫేస్‌బుక్..

**చదువుకోవాలని ఉన్నా కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహక రించలేదామెకు. తమ్ముళ్ల చదువు కోసం తాను స్కూల్ మానేసింది. అంతలోనే పెళ్లి! వ్యవసాయాధారిత కుటుం బంలోకి అడుగుపెట్టిన ఆమెకు అసలు వ్యవసాయమంటేనే తెలియదు. ఎప్పుడూ పంట పొలాల్లోకి అడుగుపెట్టింది లేదు. అలాంటి పరిస్థితుల నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకొని.. తోటి మహిళా రైతులకు వ్యవసామయ పాఠాలు చెప్పే స్థాయికి ఎదిగింది సవితా దాక్లే. మహిళా రైతుల కోసం ప్రత్యేకంగా ఫేస్‌బుక్ కమ్యూనిటీల్ని ప్రారంభించిన ఆమె. దేశవ్యాప్తంగా సుమారుగా ఏడు లక్షల మంది మహిళా రైతుల్ని సేంద్రియ వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తోంది. ఏదైనా సాధించగలమన్న ఆత్మవిశ్వాసమే మనల్ని ముందుకు నడిపిస్తుందంటోన్న సవిత స్ఫూర్తి గాథ తెలుసుకుందాం.**

**పుస్తకాల కొనలేక...** మహారాష్ట్రలోని పెండ్‌గాన్ అనే గ్రామంలో పుట్టింది సవిత. ఆమెకు ఇద్దరు అక్కలు, ఇద్దరు తమ్ముళ్లు. చదువంటే సవితకు చాలా ఇష్టం. ఈ మక్కువతోనే స్థానిక పాఠశాలలో చేరిన ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించక మధ్యలోనే చదువు మానేయాల్సి వచ్చింది. నాన్న ఔరంగాబాద్‌లోని ఓ కంపెనీలో పనిచేసేవాడు. ఉన్నట్లుండి కంపెనీ మూతపడడంతో నాన్న ఉద్యోగం పోయింది. కుటుంబ భారమంతా భుజాలపై వేసుకున్న అమ్మ కూరగాయలమ్ముతూ ఇల్లు నెట్టుకొచ్చేది. ఓ రోజు టీచర్ నన్ను పిలిచి రూ.వెయ్యి చెల్లించి యూనిఫాం, పుస్తకాలు తీసుకోమంది. అసలే ఇంటి పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇలాంటి స్థితిలో ఈ విషయం ఎవరికీ చెప్పకుండా దాచిపెట్టా. ఆ తర్వాత ఈ విషమయం నాన్నకు తెలిసి ఎంతో బాధపడ్డాడు. పిల్లల్ని చదివించలేకపోతున్నందుకు కుమిలిపోయాడు. అయితే కొన్నాళ్లకు మా ఇద్దరు అక్కల పెళ్లిళ్లయిపోవడంతో అమ్మానాన్న మా ఊరికి వెళ్లిపోయారు. అక్కడే మాకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేద్దామని నిర్ణయించుకున్నారు. ఇక నేను చదువు మానేసి.. తమ్ముళ్ల చదువుకోసం ఓ ఫార్మా సంస్థలో ఉద్యోగంలో చేరాను. సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యాక నా 17వ ఏట నాకు పెళ్లైంది. అప్పటికే నా పెళ్లి ఉరించి ఇరుగుపొరుగు వాళ్ల ఒత్తిళ్లు పెరిగిపోవడంతో వివాహానికి అంగీకరించక తప్పలేదు. అంటూ చెప్పుకొచ్చింది సవిత.

**వ్యవసాయం తెలియదు...** తన ఊరికి చెందిన ఓ వ్యవసాయాధారిత కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టింది సవిత. నిజానికి ఆమెకు వ్యవసాయమంటే తెలియదు. ఎప్పుడూ పంట పొలాల్లోకి అడుగుపెట్టింది లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కచ్చితంగా తమతో కలిసి పొలం పనులు చేయాలని షరతు పెట్టారు అత్తమామలు. పొలాల్లో సరిగ్గా నడవడమే రాని నేను వ్యవసాయమెలా చేస్తాననుకునేదాన్ని. ఈ క్రమంలో పొలం గట్లపై ఎన్ని సార్లు జారిపడ్డానో నాకే తెలియదు. ఇక పొలం పనులు సరిగ్గా చేయకపోవడంతో చాలామంది నన్ను చూసి నవ్వేవారు. మనసుకు బాధనిపించినా ఓర్చుకున్నా. కానీ గట్టి అనుకుంటే ఏదైనా నేర్చుకోగలగడం నా బలం. వ్యవసాయ మెలకువలు నేర్చుకోవడానికీ అంతే ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకున్నా. మావారి ప్రోత్సాహం, సహకారంతో నెమ్మదిగా.. పొలాన్ని సిద్ధం చేయడం, నాట్లు వేయడం, పంటకు నీళ్ల పెట్టడం, ట్రాక్టర్ నడపడం.. ఇలా ఒకొక్కక్కటీ నేర్చుకున్నా. మొదట్లో రోజుకు పది కిలోల పత్తితీసిన నేను..కొన్నాళ్లకు రోజుకు 80 కిలోల పత్తి తీసే స్థాయికి చేరుకున్నా. అంటూ తాను వ్యవసాయ నైపుణ్యాలు ఒంట బట్టించుకున్నా విధానాన్ని వివరించింది సవిత.



**మలుపుతిప్పిన మీటింగ్ ....** అయితే ఓ రోజు ఆ గ్రామంలో 'స్వయం ఉపాధి మహిళా సంఘం ఓ మీటింగ్‌ని ఏర్పాటు చేసింది. గ్రామీణ మహిళల్ని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే దీని ముఖ్యోద్దేశం. ఈ సమావేశం గురించి తెలిసిన సవిత. అందులో పాల్గొనడానికి వెళ్తానంటే అత్తమామలు ససేమిరా అన్నారు. అయినా వారిని ఎలాగోలా ఒప్పించి మీటింగ్ మీటింగ్‌కి హాజర య్యానంటోందామె. ఆ రోజు



కూలీ డబ్బులు రావన్న ఉద్దేశంతో మీటింగ్‌లో పాల్గొంటానంటే మా అత్తమామలు వద్దన్నారు. కానీ మావారు కలగజేసుకొని వారిని ఒప్పించారు. దాంతో ఆ మీటింగ్‌లో పాల్గొన్నా. ఆపై సంస్థలో సభ్యత్వం కూడా లభించింది. ఈ క్రమంలోనే మొబైల్ ఫోన్ల వినియోగం, సోషల్ మీడియా వాడకం.. వంటి అంశాలపై పట్టు సాధించా.ఆ సమయంలో పెళ్లికి ముందు మా నాన్న నాకిచ్చిన జియో ఫోన్ నా వద్ద ఉండడంతో దాంతోనే మరిన్ని సాంకేతిక మెలకువలు నేర్చుకున్నా. అయితే నేను ఇలా ఫోన్లో ఎక్కువ సమయం గడుపుతుంటే చూసేవాళ్లంతా తప్పుగా అర్థం చేసుకునేవారు. కానీ నేను అవేవీ పట్టించుకోకుండా నా పని నేను చేసుకుపోయేదాన్ని.. అంటున్న సవిత. ఈ మీటింగ్‌లో పాల్గొన్నాకే.. తనకున్న వ్యవసాయ పరిజ్ఞానం, సాంకేతిక మెలకువల్ని మరింతమంది మహిళా రైతులకు చేరవ చేయాలన్న ఆలోచన వచ్చిందంటోంది.

**ఫేస్‌బుక్ వేదికగా.....** ఈ ఆలోచనతోనే 2017లో 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' పేరుతో ఓ ఫేస్‌బుక్ కమ్యూనిటీని ప్రారంభించింది సవిత. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా రైతుల్ని ఈ వేదిక పైకి తీసుకురావాలన్న ముఖ్యోద్ధేశంతో దీన్ని ప్రారంభించిన ఆమె.. ఇప్పటివరకు లక్షల మంది మహిళా రైతులకు చేరువైంది. ప్రస్తుతం ఈ ఫేస్‌బుక్ గ్రాప్‌లో 7 లక్షల మంది పైగా మహిళా రైతులు సభ్యులుగా ఉన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా సాధికారత సాధించాలి. నా ఫేస్‌బుక్ కమ్యూనిటీలో భాగమైన మహిళా రైతులకు నేను ఇదే విషయం చెబుతుంటా. ప్రస్తుతం ఈ వేదికగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విభిన్న కాలాల్లో వివిధ రకాల పంటలు పండించడం, కలుపు వేసే పద్ధతులు, పంటకు తగ్గ ధర లభించేలా పలు మార్కెటింగ్ టెక్నిక్స్.. వంటి వాటిపై మహిళా రైతులకు అవగాహన కల్పిస్తున్నా. నా సేవల్ని గుర్తించిన ఫేస్‌బుక్ 2018లో నన్ను గురుగ్రామ్‌లోని వాళ్ల ఆఫీసుకు ఆహ్వానించింది. అప్పుడు మొదటిసారి విమానంలో ప్రయాణించా. ఆ అనుభవాలు ఎప్పటికీ మర్చిపోలేను. వాళ్లు నాకు ఓ స్మార్ట్‌ఫోన్ బహుమతిగా ఇచ్చారు. ఇక నాకున్న సాంకేతిక పరిజ్ఞానంతో బిల్లు చెల్లింపులు కూడా ప్రస్తుతం ఆన్‌లైన్‌లోనే చేస్తున్నా. ఇలా స్మార్ట్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన పలు ప్రాథమిక అంశాల్ని కూడా మా కమ్యూనిటీలోని మహిళా రైతులకు వివరిస్తున్నా. అంటూ చెప్పుకొచ్చింది సవిత. పెద్దగా చదువుకోకపోయినా. దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళల్లో స్ఫూర్తి నింపుతోన్న ఆమె.. తన ఇద్దరు పిల్లలకూ ఆదర్శంగా నిలుస్తోంది.

# చినుకులతో చుండ్రు పెరగకుండా..

**వర్షాకాలంలో వాతావరణంలోని చెమ్మ, తేమ మాడుపై ఉత్పత్తి అయ్యే సహజనూనె సమన్వయాన్ని భంగపరుస్తుంది. మాడును జిడ్డుగా మార్చి మృతకణాలను పెంచి చుండ్రుకు దారితీసేలా చేస్తుంది. పరిష్కారమేంటో తెలుసుకుందాం..**



ఈ సీజన్‌లో తలస్నానం చేసిన మరుసటి రోజుకే మాడు జిడ్డుగా మారుతుంది. శిరోజాల చివర్లు చిట్లుతాయి. అలాకాకుండా ఉండాలంటే వారానికి కనీసం మూడు నుంచి నాలుగుసార్లు కోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. నీళ్ల బాగా వేడిగా ఉంటే మాడుపై సహజనూనెలు దూరమై వెంట్రుకలు పొడిబారతాయి. తలా దురదపెడుతుంది.

2. తలస్నానం చేసేటప్పుడు షాంపూ వ్యర్థాలూ, మృతకణాలు, చుండ్రు వంటివి తల్లో పేరుకోకుండా దువ్వెన లేదా బ్రష్‌తో రుద్దితే సరి. ఇవి తొలగిపోతాయి. రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది.

3. చినుకులకు తడిచినప్పుడు పూర్తిగా ఆరనివ్వండి. మరుసటి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయండి. తర్వాత కుదుళ్ల నుంచి చివర్ల వరకూ కండిషనర్ రాయడం మరిచిపోవద్దు. అప్పుడే శిరోజాలు పొడారకుండా తేమ సమన్వయం చేస్తుంది. అలానే, మాడుపై జిడ్డును పెంచే జెల్, వ్యాక్స్ వంటివి ఈ కాలంలో వినియోగించకపోవడమే మంచిది.

4. కురులు ఆరోగ్యంగా ఉండాలంటే పై పూతల అవసరంతోపాటు పోషకాహారమూ తీసుకోవాలి. ముఖ్యంగా జుట్టు ఎండుగడ్డిలా మారకుండా సరిపడా నీటిని తాగాలి.

5. శిరోజాల చివర్లు చిట్లినట్లు ఉంటే తరచూ ట్రిమ్మింగ్ చేసుకోవడం మంచిది. లేదంటే జుట్టు పెరుగుదల ఆగిపోతుంది. అలాగే తలస్నానం చేసిన తర్వాత డ్రయ్యర్ వినియోగించకుండా సహజంగా ఆరనివ్వాలి. స్ట్రెయిటనర్, కర్లర్ల వాడకం తగ్గించాలి. అప్పుడే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

6. తడి జుట్టుతో ముడులు వేయడం, జడలు అల్లడం వంటి చేయకండి. ఇది తల్లో వాసనకు కారణ మివు తుంది. ఫంగస్ చేరి చుండ్రు ఇబ్బంది పెడు తుంది. ఇక, అలానే బయటకు వెళ్తే వాతావరణంలోని దుమ్ము, ధూళి జుట్టుపైకి తేలికగా చేరతాయి. ఇన్ఫెక్షన్లూ చుట్టుముడతాయి. మరొకరి దువ్వెన, హెయిర్‌బ్రష్, యాక్సెసరీస్ వంటి వినియో గించ కూడదు.

# చక్కని పెయింటింగ్‌తో రాగి





రాగి గ్లాసులో నీళ్లు తాగడం మంచిదని తెలిసినా.. వాటిని మాటిమాటికి శుభ్రం చేసుకోవాలి. లేకపోతే రంగుమారి చూడ్డానికి బాగోవు. ఆ బాధలేకుండా.. ఇప్పుడు రాగి జార్‌లు.. గ్లాసులు చక్కని పెయింటింగ్స్‌తో వస్తున్నాయి.చూడ్డానికి బాగుంటాయి. ఆరోగ్యానికి మంచివి. మీరూ చూసేయండి ఒకసారి.













# పిల్లలు కుయుక్తులు చేస్తున్నారా..

**కొంత మంది పిల్లలు అప్పటివరకు బాగానే ఉంటారు. స్కూల్‌కు టైం అవుతున్నప్పుడు అకస్మాత్తుగా కలుపు నొప్పి అని ఏడుస్తాడు. తీరా స్కూల్ బస్ వెళ్లిన తర్వాత మామూలుగా ఉంటారు. ఇలాంటి ప్రవర్తన వెనుక ఉండే కారణాలను తల్లిదండ్రులు గుర్తించి, పిల్లలెదు ర్కొనే నిజమైన సమస్యలను పరిష్క రించాలని నిపుణులు సూచిస్తున్నారు.**

చదువులో బాగా అలసినట్లు అనిపించినా, పాఠశాలలో అసౌకర్యంగా ఉన్నా, టీచర్లు లేదా సహ విద్యార్థులతో ఇబ్బంది ఎదురైనా పిల్లలు స్కూల్‌కు వెళ్లడానికి ఇష్టపడరు. వారి సమస్యలను చెప్పడం తెలియక అబద్ధం ఆడటానికి ప్రయత్నిస్తారు. ఏది చెబితే అమ్మ ఆగిపోతుందో ఆ దిశగా నటిస్తారు. లేదా ప్రణాళికగా సమయాన్ని చూసి మరీ కొత్త ప్లాన్స్ వేయడానికి సిద్ధపడుతుంటారు. అలా వీరి ప్రవర్తన వెనుక కారణాలను పెద్ద వాళ్లు కనిపెట్టగలగాలి. దానికి తగిన పరిష్కారాన్ని అందిస్తే క్రమేపీ ఈ తరహా ఆలోనల నుంచి పిల్లలు బయటపడతారు.

**నిజమేమో ...** కొన్ని సందర్భాల్లో పిల్లలు ఆరోగ్యపరంగా నిజంగానే ఇబ్బంది పడుతుండొచ్చు. ఇంట్లో ఆహారాన్ని తీసుకోవమే కాదు. స్కూల్‌కు తీసుకెళు



తున్న లంచ్‌ను తింటున్నారా లేదా కనుక్కోవాలి. అలాగే పెద్దవాళ్లకు తెలియకుండా చాక్లెట్స్ వంటి తీపి పదార్థాలెక్కువగా తీసుకున్నా కూడ కడుపునొప్పి రావడం సహజం. ఈ కోణంలో కూడా తల్లిదండ్రుల పరిశీలన చాలా ముఖ్యం. ఆరోగ్యపరంగా వారిలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాతావరణానికి తగిన ఆహారాన్ని అందించాలి. మంచి ఆహారపుటలవాట్లను అలవరచాలి. అప్పటికీ ఈ సమస్య ఉంటే వైద్యులను సంప్రదిస్తే మంచిది.

**స్నేహితులు...** పిల్లల ప్రవర్తన ఇంట్లోలా బయట ఉండకపోవచ్చు. స్నేహితుల ప్రభావంతో వారిలో మార్పు రావడానికి అవకాశం ఉంది. చదువు, క్రీడలపై ఆసక్తి ఉండే స్నేహితులైతే సమస్య లేదు. అలా కాకుండా చదువంటేనే శ్రద్ధలేని పిల్లలతో మీ చిన్నారులు స్నేహం చేస్తే మాత్రం ఆ ప్రభావం వారిని తప్పుదోవ పట్టిస్తుంది. అబద్ధాలు ఆడటం, చదువులో వెనుకబడు తున్న విషయం ఇంట్లో తెలియకుండా ఉండటానికి రకరకాల కుయుక్తులు మొదలు పెడతారు. ఆదిలోనే దీన్ని గుర్తిస్తేనే, పిల్లలను ఇందులోంచి బయటకు తేవొచ్చు. తెలిసీ తెలియని వయసులో వారు వేసే తప్పటడుగులను గుర్తించి, వారిపై కోపాన్ని ప్రదర్శించకుండా, సున్నితంగా మాట్లాడాలి. భవిష్యత్తుపై అవగాహన కలిగించి మార్చడానికి కృషి చేయాలి. అదీ ఒక రోజు రాదు. ఓర్పుతో క్రమంగా వారిలో మార్పు తేవడానికి ప్రయత్నించాలి.

# మిల్క్ మైసూర్ పాక్



**కావల్సినవి :** చిక్కటిపాలు, పుట్నాల పప్పు-2 కప్పుల చొప్పున, పంచాదార - 2 కప్పులు (పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు), జీడిపప్పులు- 10, నెయ్యి - 5 లేదా 6 టేబుల్ స్పూన్లు, ఏలకులు-2 (అభిరుచిని బట్టి.

**తయారీ విధానమిలా :** ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని ఒక పాత్రలో పాలు వేడి చేసుకుని అందులో పుట్నాల పప్పు వేసుకుని గరిటెతో తిప్పుతూ, చిన్న మంట మీద, పాలను ఒక పొంగు రానివ్వాలి. వెంటనే మరోసారి కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. పాలు చల్లారాక ఆ మిశ్రమాన్ని మిక్సీ పట్టుకుని మెత్తగా చేసుకోవాలి. అందులోనే జీడిపప్పు, పంచ దార, ఏలకులు వేసుకుని మరోసారి మెత్తగా చేసుకోవాలి. మిక్సీ చేసుకునేటప్పుడు అవసరమైతే కొద్దిగా పాలు లేదా నీళ్లు పోసుకోవచ్చు. మరోసారి స్టవ్ ఆన్ చేసుకుని.. ముందు వాడిన పాత్రను ఒకసారి క్లీన్ చేసుకుని స్టవ్ మీద పెట్టుకోవాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకుని.. వేడి కాగానే పాలు, పప్పు మిశ్రమాన్ని అందులో వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. మధ్యమధ్యలో నెయ్యి వేసుకుంటూ దగ్గర పడే వరకూ తిప్పుతూ ఉండాలి. దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోఆలి. చివరిగా మిగిలిన కాస్త నెయ్యి కూడా వేసుకుని బాగా కలపాలి. అనంతరం నచ్చిన పాత్రకు కొద్దిగా నూనె లేదా నెయ్యి రాసి, ఈ మొత్తం మిశ్రమాన్ని అందులో వేసి చదును చెయ్యాలి. కాసేపటికి ముక్కలు కట్ చేసుకుని సర్వ్ చేసుకోవచ్చు.

# పాలు సంపూర్ణ ఆహారం



పాలు సంపూర్ణ ఆహారం. మన రోజువారీ అవసరాలకు కావాల్సిన చక్కెర, ప్రొటీన్, కొవ్వులన్నీ దీంతో లభిస్తాయి. బియ్యంలో లేని లైసిన్, ట్రియాన్రైన్ అనే అమైనో ఆమ్లాలూ దీంతో భర్తీ అవుతాయి. చిన్నప్పటి నుంచే పాలు తాగటం అలవాటు చేసుకుంటే జీవితాంతం మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. అయినా మనలో చాలామందికి పాలపై ఎన్నో అపోహలు, భయాలున్నాయి. వీటిని తొలగించుకోవటం మంచిది. పాలు జీర్ణ కావన్నది కొందరి భయం. ఆవు పాలలో ప్రొటీన్ తక్కువగా ఉంటుంది. కాబట్టి తేలికగానే జీర్ణమవుతాయి. గేదె పాలలో ప్రొటీన్ కాస్త ఎక్కువ. అయినా కూడా తేలికగానే జీర్ణమవుతాయి. ఘనాహారం తీసుకోలేనివారికి, ఆహారం సరిగా జీర్ణం కానివారికి పాలు, పెరుగు, మజ్జిగ ఎంతో మేలు చేస్తాయి.

- ప్యాకెట్ పాలు మంచివి కావనేది నిజం కాదు. డెయిరీల్లో పాలను ముందుగానే శుభ్రం చేసి, కొవ్వుశాతం సమానంగా ఉండేలా చేస్తారు. కొద్దిసేపు ఏ అత్యధిక ఉష్ణోగ్రతను గురిచేసి, ఆ వెంటనే చల్లబరుస్తారు. దీంతో బ్యాక్టీరియా వంటివేవైనా ఉంటే చనిపోతాయి. అంటే ప్యాకెట్ పాలు సురక్షతమన్నమాట. పోషకాలేమీ తగ్గవు.
- పాలతో బరువు పెరుగుతామన్నది మరికొందరి అపోహ. మితంగా తీసుకుంటే వీటితో ఇబ్బందేమీ ఉండదు. అయితే చిక్కటి పాలు, గడ్డ పెరుగు వంటివి ఎక్కువెక్కువగా తీసుకుంటూ.. వ్యాయామం, శరీరక శ్రమ చేయకపోతే ఒంట్లో కొలెస్ట్రాల్ పెరిగే ప్రమాదం లేకపోలేదు.
- పాలు తాగితే జలుబు చేస్తుందని అనుకోవటమూ భ్రమే. నిజానికి పాలతో రోగనిరోధక శక్తి ఇనుమడిస్తుంది. ఫలితంగా జలుబు, దగ్గు, జ్వరం, వంటివి వచ్చే అవకాశం తగ్గుతుంది. పాలతో వేడి చేస్తుందనీ కొందరు అనుకుంటుంటారు. ఇందులోనూ నిజం లేదు.

# రాష్ట్రంలో మాతాశిశు రక్షణకు పెద్దపీట




కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- తొలిసారిగా రూ. 52 కోట్లతో మూడు ఎంసిహెచ్‌లు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరుగుతున్న ప్రసవాలు
- గాంధీలో ఎంసిహెచ్ ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (సికింద్రాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** మాతాశిశు సంరక్షణ కోసం దేశం లోనే తొలిసారిగా రూ. 52 కోట్లతో నిర్మించిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు రూ. 8 కోట్లతో 33 నియోనాటల్ అంబులెన్స్‌లను, రూ. 1.2 కోట్లతో అధునీకరించిన డైట్ కిచెన్‌ను ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఎంసీహెచ్ బ్లాక్‌ను ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 3 మదర్ అండ్ చైల్డ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ (ఎంసీహెచ్) నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. టిమ్స్ పరిధిలో భాగంగా ఒకటి నిమ్స్‌లో, రెండవది అల్వాల్‌లో, మూడవది గాంధీలోనని తెలిపారు. మొత్తం 600 పడకలు మాత శిశు సంరక్షణ కోసం అందుబాటులోకి వస్తాయన్నారు. ఈమూడు సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ హాస్పిల్స్‌లో మాతా శిశువులకు అన్ని రకాల మల్టీపుల్ వైద్య సేవలు ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయని చెప్పారు. ప్రసవం సమయంలో, ఆ తర్వాత మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో పాటు అప్పుడే పుట్టిన శిశువు ఆరోగ్య సంరక్షణకు సంబందించిన సేవలు ఈ ఎంసీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో అందుతాయన్నారు. గుండే, కిడ్నీ, కాలేయం, న్యూరో తదితర మల్టీ వ్యాధులతో బాధపడే తల్లులకు పుట్టుకతోనే వచ్చే వివిధ రకాల సమస్యలతో బాధపడే శిశువులకు ఈ మదర్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. గర్భిణులకు డయాలసిస్ అవసరం అయితే ఉన్నచోటనే డయాలసిస్ అందించేందుకు ఎంసీహెచ్ హాస్పిటల్‌లోనే అందుబాటులో ఉంటుదన్నారు. వెంటిలేటర్లు, గుండె పరీక్షల కోసం 2డీఏకో యంత్రాలు, కొల్పోస్కోపి, ల్యాపరోస్కోపి యంత్రాలు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. గాంధీకి పెరుగుతున్న రోగులకు సరిపడే విధంగా పడకలు పెంచుకుంటున్నట్లు వివరించారు. గాంధీలో ఇప్పుడున్న పడకలకు తోడు మరో రెండువందల పడకలు అందుబాటులోకి వచ్చాయన్నారు. నవజాత శిశువులను అత్యవసర సమయాల్లో ఆస్పత్రులకు చేరవేసేందుకు, సకాలంలో వైద్యం అందించేందుకు అవసరమైన 33 నియోనాటల్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవజాత శిశువులను అత్యవసరంగా ఎంసీహెచ్‌లకు తరలించేందుకు, తద్వారా శిశువులను కాపాడేందుకు అత్యవసర పరిస్థితిలో ఈ అంబులెన్స్‌లు ఉపయోగపడతాయన్నారు. జిల్లాకో అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని, అందులో అత్యవసర సేవలైన ఆక్సీజన్, ఆక్సీమీటర్, వెంటిలేటర్ లాంటి మరెన్నో అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దింతో శిశుమరణాల రేటు మరెంతో తగ్గుతుందని చెప్పారు. ఇప్పటికే అమ్మఒడి వాహనాలు, 102 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

### తగ్గిన మరణాల రేటు..

ప్రభుత్వ ఆస్పత్రులలో మరణాల రేటు భారీగా తగ్గుతున్నాయ్నారు. అలాగే డెలివరీలు కూడా నానాటికి పెరుగుతున్నట్లు చెప్పారు. మాతశిశు మరణాల రేటు తగ్గుతుండడంతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెరుగుతోందని వివరించారు. జూలై నెలలోనే 30శాతం నుంచి 72.8 శాతం పెరిగిందన్నారు. అంతేకాకుండా మొదటి సారి గాంధీలో లివర్ రిట్రీవర్ చేసి, ఉస్మానియా పెషెంట్‌కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య బృదాన్ని మత్రి హరీష్‌రావు అభినందించారు. అలాగే క్వాలిటీ మెనేజ్మెంట్, హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్మెంట్‌లో తొలిసారిగా గాంధీ ఆస్పత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని, ఇందులో వైద్యుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీక మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మోతె శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ హేమలత, గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, ఆర్ఎంఓలు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.



## మహిళ కడుపులో 10.5 కిలోల కణితి..

### తొలగించిన నిమ్స్ వైద్యులు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఓ మహిళ కడుపులో 10.5కిలోల బరువున్న కణి తిని శస్త్రచికిత్స ద్వారా నిమ్స్ వైద్యులు తొలగించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కుసునూరు లక్ష్మీ గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. నాలుగు రోజుల క్రితం సమస్య తీవ్రం కావడంతో స్థానికంగా ఉన్న ఓప్రైవేట్ ఆస్పత్రికి కుటింబికులు తీసుకెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం శుక్రవారం పంజాగుట్ట నిమ్స్‌కు తీసుకువచ్చారు. పరీక్షించిన సర్జికల్ అంకాలజీ వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్ ఆధ్వర్యంలోని వైద్యబృందం ఆమెకు ఆపరేషన్ చేసి 10.5కిలోల బరువు ఉన్న కణితిని విజయవంతంగా తొలగించారు.

## ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యు ఆఫీసులో కొత్త ఇఆర్‌సి

### ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణ సాధించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఆరోగ్య రంగంలో అనేక సంస్కరణలను ప్రారంభించడం జరిగిందని ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం వెంగళరావునగర్‌లో ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యు కార్యాలయంలో 108, 104, 102 నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ (ఇఆర్‌సి)ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవలు అనేది మొత్తం ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ముఖ్యమైన భాగమని ఇది తక్షణ సంరక్షణను అందిచడం ద్వారా ప్రాణాలను కాపాడుతుందన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ మెడికల్ సేవలు మెరుగుపరచడానికి ఈ కేంద్రీకృత్ కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని వేరువేరుగా ఉన్న 108,102, 104 హెల్త్ హెల్ప్‌లైన్‌లను ఒకేస్థానంలో నుంచి ఆపరేట్ చేయాలని నిర్ణయించి ఈ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ (ఇఆర్‌సి) ప్రారంభించామని తెలిపారు. 110మందికిపైగా సిబ్బంది ఇక్కడ ఉండి పనిచేస్తారని 24గంటల పాటు నిరంతర సేవలు ఇక్కడ నుంచి ప్రజలకు అందుతాయని అన్నారు.

## నేటి నుంచి గడప గడపకు కాంగ్రెస్

### కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాచైతన్యమే లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలన చైతన్య పరిచి కాంగ్రెస్ వైపు మద్దతు కూడగట్టడానికి కాంగ్రెస్ సోమవారం నుంచి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టనున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి కూడా ప్రజలకు వివరించడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను రాష్ట్రవ్యాప్తంగా సమాయత్తం చేసింది. సోమవారం నుంచి సెప్టెంబర్ 15 వరకు గడపగడపకు కార్యక్రమం వుంటుంది.

రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందస్తు ప్రచారంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకెళ్ళడం ద్వారా ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొనే అవకాశం లభించనున్నది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆర్థిక విధానాలతో దేశంలో పేదరికం పెరుగుతుందని వివరించనున్నారు. భారత సమాజం మధ్య చీలికలు తేవడం మణిపూర్ హింస వంటి హింసను ప్రతి చోట రాజేసే శక్తుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడానికి గడప గడపకు కాంగ్రెస్ శ్రేణులకు దోహద పడుతుంది. శనివారం గాంధీ భవన్‌లో జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ రెడ్డి గడపగడపకు కార్యాక్రమాన్ని చేపట్టాలని కోరారు. తిరుగబడదాం తరిమికొడదాం అన్న నినాదంతో గడపగడపన కాంగ్రెస్ తీసుకెళ్ళడానికి మొదట రాష్ట్రప్రభుత్వం అవినీతిపై క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆయన రేవంత్ సూచించారు. ఓవైపు ఈ కార్యక్రమం జరుగుతుండగానే మధ్యలో ఈనెల 26న చేవెళ్ళలో ప్రజాగర్జన బహిరంగసభ జరుగుతుంది. అందులో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే ముఖ్య అథితిగా పాల్గొంటారు.

ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లు ఆ సభలో విడుదల చేస్తారు. మైనార్టీ డిక్లరేషన్ కమిటీ వేశారు. ఓబిసి, మహిళా డిక్లరేషన్ కమిటీ కూడా ఏర్పాటు చేయడానికి గడప గడపకు కాంగ్రెస్ అనుభవాలు ఉపయోగపడే అవకాశం వుంటఉంది. మహిళా డిక్లరేషన్ ప్రియాంక చేత విడుదల చేయించాలని అనుకుంటున్నారు. సోనియా తో మెనిఫెస్టో విడుదల చేస్తారు. ఏదీ ఏమైనా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్ళడానికి గడప గడపకు కాంగ్రెస్ ఒక గొప్ప అవకాశమే.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

## బిసిలకు 50శాతం టిక్కెట్లు ఇవ్వకుంటే పార్టీ ఆఫీసుల్ని ముట్టడిస్తాం : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని లేకుంటే ఆయా పార్టీ కార్యాలయాలను లక్షలాది మందితో ముట్టడిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో నిర్వహించిన 13 బిసి సంఘాల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీల్లో వివిధ నియోజకవర్గంలో అభ్యర్థులుగా ప్రచారం జరుగుతున్న పేర్లలో బిసి అభ్యర్థుల పేర్లు తక్కువగా వస్తున్నా యన్నారు. డబ్బులు, సర్వే పేర్లతో బిసి నాయకులకు పక్కన పెడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల్లోని బిసిలు పోటీకి అర్హత కలిగిన వారు ఉన్నారని ఆయా నియోజకవర్గాల్లో బిసివాదం సైతం బలంగా ఉంద న్నారు. 119 నియోజకవర్గాలు ఉంటే బిసిలు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారన్నారు.



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం సోమాజిగూడలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, వి హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులు

## బిజెపిది విభజించు పాలించు విధానం

- మిత్రుడైన కెసిఆర్‌కు దోచిపెడుతోన్న పిఎం మోడీ
- రాజీవ్ స్ఫూర్తితో దేశ సమగ్రత కోసం పునరంకితమవుదాం
- రాజీవ్ జయంతి సందర్భంగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బిజెపి దేశంలో విభజించు పాలించు విధానం ఆచరిస్తూ సమాజంను నిట్టనిలువన చీల్చి విద్వేషాలు రగలిస్తున్నదని దేశ సమగ్రతకు దీని వల్ల భంగం కలుగుతుందని రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో దేశ సమగ్రత కాపడేందుకు యువత విద్యార్థులు పునరంకితం కావాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 79వ జయంతి సందర్భంగా సోమాజిగూడలోని రాజీవ్ విగ్రహం వద్ద పార్టీ నేతలతో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ హింసతో మండిపోతున్నా ప్రధానమంత్రి అక్కడి ప్రజలకు భరోసా ఇవ్వడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారను గాని అక్కడ జరిగే హింసను అదుపు చేయడంలేదని ఆయన చెప్పారు. బిజెపి, బిఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధమని అవి రెండు నాణానికి బొమ్మ బొరుసులుగా వ్యవహరి స్తున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను మోది తన మిత్రులకు దోచిపెడితే కెసిఆర్ రాష్ట్ర సంపదను కుటుంబాకి దోచిపెడుతున్నారని విమర్శించారు. మోదీ తన మిత్రుడు కెసిఆర్‌కు కూడా సంపద దోచిపెడుతున్నారని ఆరోపించారు. దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి గ్రామపంచాయతీలకు సర్వహక్కులు అధికారాలు కల్పించారని ఆయన తెలిపారు. మహిళలకు స్థానిక సంస్థలలో 50శాతం రిజర్వేషన్ కల్పించారు. ఐటి టెలికాం రంగంలో సమూల మార్పులు తెచ్చారు. దేశంలోని యువతకు ఆయన ఆదర్శంగా నిలిచాడు. 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించిన ప్రధాని రాజీవ్‌గాంధీ. దేశ సమగ్రత కోసం ఆయన శ్రీలంకలో శాంతి నెలకొల్పేందుకు సైన్యం పంపినారని ఆయన చరిత్రను గుర్తుచేసుకున్నారు. దేశ సమగ్రత కోసం ఆయన తన ప్రాణంను కోల్పోయినారని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సమగ్రత కోసం పునరంకితం అవుదామని ఆయన కోరారు. ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, అంజన్‌కుమార్ యాదవ్, వి హన్మంత రావు, ఎంఎల్ఏ జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాభవన్‌లో రాజీవ్ జీవితంపై డాక్యువమెంటరీ షో ప్రదర్శించారు. మానిక్‌ఠాక్రే, వర్కింగ్‌ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, పాల్గొన్నారు. ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయకుమార్ యువతకు స్పోర్ట్సకిట్ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పంపిణీచేశారు. ఇందులో ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాజీఎంపి పిసిసి ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ రోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. టిపిసిసి డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించారు.

# కవి గాయక వైతాళికుడు గద్దర్

### వామపక్షాల ఆధ్వర్యంలో సంస్మరణ సభ
### హాజరైన తమ్మినేని, కూనంనేని, గద్దర్ కుటుంబ సభ్యులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 20, ప్రభాతవార్త:** అణగారినవర్గాల అభ్యున్నతి కోసం తన పాట ద్వారా పాలకులను గడగడలాడించిన కవిగాయక వైతాళికుడు గద్దర్ అని వక్తల కీర్తించారు. ప్రముఖ వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభ వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేష్, డీజీ.నర్సింహా రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథులుగా సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం, సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ, ప్రముఖ సినీదర్శకులు బి.నర్సింగరావు, ప్రముఖ కవి జయరాజ్, గద్దర్ కుమార్తె వెన్నెల పాల్గొని ప్రసంగించారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యునిజంను నిలబెట్టడమే గద్దర్ ఆశయమని, తాడిత, పీడిత వర్గా అభివృద్ధి జరిగితే గద్దర్‌కు సరైన నివాళి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం వామపక్ష పార్టీలు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కులవ్యవస్థ లేకపోతే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. భారతదేశం అగ్రదేశంగా ఎదగాలంటే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యునిస్టులు అందరూ కలవాలంటే ముందుగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశానికి కమ్యునిస్టుల అవసరం ఏర్పడిందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే విషయంలో తాను నిర్వహించిన పాదయాత్రకు గద్దర్ సంఘీభావం తెలిపారని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మానవత్వం ఉన్న మహనీయుడు గద్దర్ అని అన్నారు. ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగరావు మాట్లాడుతూ గద్దర్ ఆశయ సాధనకు ఆయన ఆశించిన లక్ష్యాలను సాధించేవరకు ప్రతి ఒక్కరు శక్తివంచనలేకుండా కృషి చేయాలన్నారు. జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ గద్దర్ గౌతమ బుద్దనౌక అని కీర్తించారు. ప్రజల్లో విప్లవ భావ వ్యాప్తిని పరిమళింపచేయడానికి ఎంతో కృషి చేశారని, 1948లో రైతాంగ పోరాటంలో తన తండ్రి (సుద్దాల హనుమంతు) తన పాట ద్వారా ప్రజల్లోకి భావాలను తీసుకెళ్లారని, అనం తరం ఈ కాలంలో గద్దర్ తన గళం ద్వారా ప్రజల పక్షాన నిలబడ్డారని అన్నారు. కవిగాయక వైతాళికుడు గద్దర్ అని, ఆయన ప్రజలశిల్పి అని అన్నారు. గద్దర్ ద్వారా తనలాంటి ఎంతో మంది కవులు స్ఫూర్తి పొందారని, అది కొనసాగుతూనే ఉందని అన్నారు. సభలో పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్), విమలక్క, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని, కూనంనేని, సుద్దాల అశోక్‌తేజ, దర్శకులు నర్సింగరావు గద్దర్ కుటుంబ సభ్యులు

## స్వర్ణకారుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు అవసరం

- 50 యేళ్లు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలి
- రాష్ట్ర స్వర్ణకార సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని నేత, గీత కార్మికులాల్లగానే 50ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ అందజేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామిలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్నా ఇప్పటివరకు స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అన్ని వృత్తులకు చేయూతనిస్తున్న ప్రభుత్వం స్వర్ణకారులకు వృత్తిపరమైన, ఆర్థికపరమైన చేయూత అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. పెరిగిన పోతున్న కార్పొరేట్ నగల దుకాణాల వల్ల స్వర్ణకారులు వృత్తిని, ఉపాధిని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. 2017లో రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపట్టగా అసెంబ్లీ సమావేశాల్లో విశ్వబ్రాహ్మణులకు 250 కోట్లు ప్రకటించడం జరిగిందని కానీ ఇంత వరకు ఒక్క రూపాయి విడుదలకు నోచుకోలేదన్నారు. సెప్టెంబర్ 15లోపు తమతో చర్చించి డిమాండ్లు నెరవేర్చాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేస్తామనని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర్‌తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.




సమావవేశంలో అభివాదం చేస్తున్న రాఘువాచారి, వెంకటస్వామి, చంద్రశేఖర్ తదితరులు

## నేడు మద్యం దుకాణాలకు డ్రా

### దరఖాస్తులతో రూ. 2,629.80 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** తెలంగాణలో మద్యం దుకాణాలకు లైసెన్స్ జారీ కోసం సోమవారం డ్రా నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేస్తున్నది. ఆయా జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాలో డ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, ఆగస్టు2న 2023-25 ఎక్సైజ్ సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానంకు నోటిఫికేషన్ వేశారు.దుకాణా కేటాయింపులో గౌడ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఆగస్టు 3న రిజర్వేషన్ కల్పించాల్సిన దకాణాలను కలెక్టర్లు ఎంపిక చేశారు, ఆగస్టు4 నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం ముగిసింది. 2620 దుకాణాలకు గాను 1,31,490 దరఖాస్తులు వచ్చాయి. 2,629.80 కోట్ల ఆదాయం లభించింది. సరూర్‌నగరలో 10908 దుకాణాలు శంషాబాద్‌లో 10811 దరఖాస్తులు వచ్చాయి. గతంలో 2021లో 68691 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈనెల 20న కలెక్టర్లు డ్రా తీసి దుకాణాలు కేటాయిస్తారు. ఈసారి వాక్ ఇన్ దుకాణాలు ఎక్కువగా తెరిచే అవకాశం ఉంది. రెండు లక్షల డిడిలు తీయడానికి రద్దైె రెండువేల నోట్లు బ్యాంకులకు వచ్చి చేరాయి. చివరి రెండు రోజులలో 87 దరఖాస్తులు వచ్చాయి.




కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ. చిత్రంలో రామాంజనేయులు, వనజ, మధురిమ, విజయకుమారి తదితరులు

## డిమాండ్లు అమలు చేసేంతవరకు ఎఎన్ఎంల నిరవధిక సమ్మె

### నేటి నుంచి ఉధృతం: ఎఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న వేలాది మంది రెండువ ఎఎన్ఎంలు ఎఐటియుసి ఆధ్వర్యంలో గత 5 రోజులుగా నిరవధికంగా సమ్మె నిర్వహిస్తున్నారని, సమ్మె చేస్తున్న సంఘాలతో కాకుండా సమ్మె చేయని సంఘాలతో సమ్మె విరమింపజేస్తున్నామని ప్రభుత్వం, ఆ సంఘాలు ప్రకటించడం సిగ్గు చేటని నీతిమాలిన చర్యని రాష్ట్ర సెకెండ్ ఎఎన్ఎంఎస్ యూనియన్ నిశితంగా విమర్శించింది. ఈ మేరకు ఆదివారం ఎఐటియుసి భవన్‌లో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, యూనియన్ సలహాదారు ఎం.నర్సింహ్మా మీడియా సమావేశంలో ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ యూనియన్ ప్రతిపాదించిన డిమాండ్లను అంగీకరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు మీడియా సమావేశంలో తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను, ఉద్యోగులను తప్పదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. అనేక రాష్ట్రాలలో ఎన్‌హెచ్ఎం పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయడం జరిగిందని దీనికి సంబంధించిన సమాచారాన్ని డిహెచ్ గడల శ్రీనివాసరావుకు సైతం అందించడం జరిగిందని, ఎపిలో రెగ్యులర్ ఎఎన్ఎంల పోస్టులను సృష్టించి డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ ద్వారా అందరిని పర్మినెంట్ చేయడం జరిగిందని ఈ విషయాన్ని అధికారులకు వివరించడం జరిగిందన్నారు. సోమవారం ఆందోళన కార్యక్రమాలు ఉదృతంగా నిర్వహిస్తారని ఎం.నర్సింహ హెచ్చరించారు.



# విశాఖ వారాహియాత్ర విజయవంతం

## జనసేన పార్టీ నాయకులు వబ్బిన

శృంగవరపుకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖలో గత పది రోజులుగా జనసేన పార్టీ అదినేత పవన్ కల్యాణ్ నిర్వహించిన వారాహియాత్ర అత్యంత ఘనంగా విజయవంతమైందని ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి ఆరాచక పాలన సాగిస్తుందని ముఖ్యంగా విశాఖలో బారీ ఎత్తున భూ అక్రమణలకు పాల్పడిందని తెలిపారు. విశాఖలో జరిగిన భూఅక్రమణలను మా పార్టీ అధినేత పవన్‌కల్యాన్ వెలికి తీశారని అయితే అదే చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం పవన్ కల్యాణ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న భూకబ్జాలపై ఎవరైనా ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని అలాంటి అరస్టులకు మా నాయకుడు పవన్ కల్యాణ్ భయపడరని వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచక పాలనపై జనసేన పార్టీ ఎప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పవన్ కల్యాణ్ ఏ ప్రాంతంలో పర్యటించినా ప్రజలు ఆయనకు నిరాజనాలు పలుకుతున్నారని అది చూసి వైసిపి ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని అందువల్ల పవన్‌కల్యాణ్ పర్యటనలను అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేనపార్టీ అధికాంరలోకి రావడం ఖాయమని ప్రస్తుతం ఎక్కడ చూసిన వైసిపి ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఆయన తెలిపారు. విశాఖలో జరిగిన వారాహి యాత్రలో పాల్గొని విజయవంతానికి కృషి చేసిన ఎస్.కోట నియోజకవర్గంలో ప్రతీ ఒక్క జనసైనికుడికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకున్నామని ఈ సందర్భంగా వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

# మారిక రోడ్డుకు మోక్షం ఎప్పుడు

## నేతల మాటలు నీటి మూటలేనా : ప్రశ్నిస్తున్న గిరిజనులు



వేపాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త

నేతల మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నా నేటికీ గిరిజన గ్రామాల రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదని తద్వారా గిరిజనుల బతుకులు దుర్భరంగా తయారయ్యా యని మారిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేపాడ మండలం కరకవలస పంచాయతీ పరిధిలో ఎనిమిది కిలోమీటర్లు దూరంలో దట్టమైన అడవుల మధ్య మారిక గిరిజన గ్రామం ఉంది. ఈ గ్రామానికి రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక అవస్థలు పడేవారు. కనీసం నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి కూడా మండల కేంద్రమైన వేపాడ రావాలంటే రెండు రోజులు కాలినడకన రాళ్ళు రప్పలు పొదలు దాటుకుంటూ క్షణక్షణం భయాందోళన చెందుతూ ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో అనేక పూఒరాటాలు నడుమ ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం సడక్‌యోజన పథకం కింద రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరై సుమారు ఎనిమిది సంవత్సరాల కావస్తున్న రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. గిరిజనులు పలుమార్లు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకోవడం, కార్యాలయాల వద్ద నిరసనలు, వంటావార్పు కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా ఉత్పత్తి హామీలు ఇవ్వడమే తప్ప రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. గిరిజనులు పలుమార్లు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు మొరపెట్టుకోవడం, కార్యాలయాల వద్ద నిరసనలు, వంటావార్పు కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా ఉత్తుత్తి హామీలు ఇవ్వడమే తప్ప రోడ్డు నిర్మాణం పనులు మాత్రం పూర్తి చేయడం లేదు. దీంతో గిరిజనులు పడుతున్న పాట్లు వర్ణణాతీతంగా ఉన్నాయి. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తామంటే ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎందుకు ంత అలుసుగా ఉందో అర్థం కావడం లేదని గిరిజనులు నిలదీస్తున్నారు. అత్యవసర సమయాల్లో వైద్య సేవలకు కొండ దిగి వచ్చేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోవడమే తప్ప వైద్యసేవలకు సకాలంలో వెళ్లలేక పోతున్నామంటూ తమ ఆవేదన వ్యకతం చేస్తున్నారు. మైదాన ప్రాంతంలో రోడ్డు వేశారు. ఈ రోడ్డు వేయడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యాపారాలకి తప్ప గిరిజనులకు మాత్రం ఏ మాత్రం ఉపయోగం లేదు. అసంపూర్తిగా ఉన్న రహదారిలో అడవుల్లో ఉనన ముళ్లపొదలు, రాళ్లగుట్టలు తొలగించకుండా విడచి పెట్టడం వల్ల వేపాడ పిహెచ్‌సి సిబ్బంది కొండ వరకు వచ్చి మారిక గిరిజనులకు వైద్య సేవలు కోసం వెళ్లాలా ఆగిపోవాలా అన్న సందిగ్ధంలో కొట్టుమిట్లాడుతున్నారు. అయినా వేరే గత్యంతరం లేక అధికారులు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ప్రాణాలకు తెగించి గిరిజన గ్రామానికి వెళ్ళి వస్తున్నారు. వర్షాలు వచ్చిన క్రూరమృగాలు ఎదురైనా తమ పరిస్థితి ఏమిటి అంటూ వైద్య సిబ్బంది కొండ వద్ద ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా ఉన్న మారిక రహదారి పూర్తి చేసి సహరించాలని గిరిజనులంతా కోరుతున్నారు.



# అమెరికాకు కెబిబివి విద్యార్థిని

కురుపాం, ఆగస్టు 20 ప్రభాతవార్త

కెజిబివి గుమ్మలక్ష్మీపురంలో తొమ్మిదోతరగతి చదువుతున్న కుమారి సామల మనస్విని అమెరికాలో జరగనున్న (యుఎన్ఒ డెలిబ్రేషన్) ప్రోగ్రాంకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం చినమేరంగి క్యాంపు కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మన్యం జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు దంపతులు శాలువతో సత్కరించి అమెరికా వెళుతున్నందుకు గాను ప్రోత్సాహకంగా 50 వేల రూపాయలు నగదు అందజేశారు. సెప్టెంబర్ 15 నుంచి 27వ తేదీ వరకు అమెరికాలో ఐక్యరాజ్యసమితి చర్చలకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పది మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అందులో ఇదేఓట కురుపాంలో జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమావేశంలో మాట్లాడిన విద్యార్థిని మనస్వినిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఎంపిక చేశారు. వీరంత ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొచ్చిన విద్యావిధానంపై ప్రసంగించనున్నారు. ఇలాగే మంచి గుర్తింపు తెచ్చుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, పార్వతీపురం మన్యం జిల్లాకి, కురుపాం నియోజకవర్గానికి, మంచిపేరు తేవాలని కుమారి మనస్విని మన మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి ఆశీర్వదించారు.

# ఎన్‌హెచ్ఆర్ఏను కలిసిన జిల్లా మానవ హక్కుల అధ్యక్షుడు

శృంగవరపుకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త



అఖిల భారత మానవహక్కుల సంఘం వ్యవస్థాపకులు ఎం.ఎ దువ ఎన్‌హెచ్ఆర్ఏ కార్యదర్శి మహమ్మద్ ఖలీద్ పాషాను హైదరాబాద్‌లో జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షుడు కొత్తలి గౌరినాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ మేరకు ఆ విషయాన్ని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అఖిల భారత మానవహక్కుల సంఘంలో నిరంతరాయంగా జిల్లా ప్రతినిధిగా కొనసాగిస్తూ వారు ఆదేశాలు జారీ చేస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారని కొత్తలి తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉండాలని మానవ హక్కులు సద్వినియోగం చేసుకునేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని కృషి చేయాలని వారు సూచించారని తెలిపారు. మానవహక్కుల సంఘం ప్రతినిధులు ఎం.ఎ.దువ మహ్మద్ ఖలీద్‌పాషాకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపామని కొత్తలి గౌరినాయుడు తెలిపారు.

# గుడెం సొసైటీ గొడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన

గుర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త



గుడెం సొసైటీ గొడౌన్ నిర్మాణానికి ఆదివారం సొసైటీ చైర్మన్ రెడ్డి మురళీధరరావు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, డీసీసీబీ చైర్మన్ బంగారునాయుడులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ మేరకు 35లక్షల రూపాయలు మంజూరు కావడంతో గుత్తేదారు నిర్మాణం పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే సొసైటీ అభివృద్ధి వెనుకబడి పోవడంతో ఈ మధ్య కాలంలో పిఎసిఎస్ పక్కా భవనం సుమారు 60 లక్షల రూపాయలతో ఏర్పాటైంది. అనతి కాలంలోనే పక్కా గొడౌన్ మంజూరు కావడంతో దిన దినాభివృద్ధి చెందుతుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలు బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను చొరవతో గుడెం సొసైటీ అభివృద్ధి కృషి జరుగుతుందని తెలిపారు. వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, సొసైటీ డైరెక్టర్లు సూరినాయుడు, సూర్యారావు, నాని, గుజ్జంగి వలస గ్రామ పెద్దలు రెడ్డి అప్పలసూర్యుడు, సూర్యనారాయణ, అట్టాడ అప్పలరాజు పాల్గొన్నారు.

# మనోహర్‌కి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు అభినందన

గరివిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

సాలూరుకి చెందిన గోపిశెట్టి మనోహర్ గ్రూప్ -1 పరీక్షలో అర్హత ఉద్యోగానికి ఎంపికవడం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వి.వి.ఎస్.ఎస్.గుప్తా హర్షం వ్యక్తం చేసి అభినందించారు. మనోహర్ తండ్రి నాగేశ్వరరావు విరివాన్నపారి, విద్యలో మేటిని నిలిచి, పట్టుదల, దృఢ దీక్షతో గ్రూప్-1 పరీక్షలో మనోహర్ అర్హతతో ఎంపికవడం ముదావహం. ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు గోపిశెట్టికి శుభాకాంక్షలు తెలిపారు.

# వసతి గృహం ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగింపు

వేపాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త



బాలికల వసతి గృహం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయడానికి సహకరించిన తెలుగుదేశం నేతలపై వసతిగృహ తల్లిదండ్రులు ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. వేపాడ మండలం బక్కునాయుడుపేట వద్ద గల బి.ఆర్.అంబేడ్కర్ బాలికల వసతి గృహం ఆవరణలో ఉన్న జంగిల్స్ తొలగింపు నేటితో పూర్తి చేశారు. ప్రభుత్వ అధికారులు చేయాల్సిన జంగిల్ తొలగింపు పనులను మానవతా దృక్పథంతో ఎస్.కోట నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ,గొంప వెంకటలక్ష్మి ఆర్థిక సహాయంతో ఆరు రోజులు పాటు జెసిబితో పాటు ఆటస్థలాన్ని క్వార్టర్స్ ఆవరణ,డార్మెటర్ ఆవరణ, మొత్తం ఐదు ఎకరాల 60 సెంట్లు జంగిల్స్, బండరాళ్లు తొలగించారు. వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించినందుకు విశ సర్పాలు బారిన పడకుండా జంగిల్ తొలగించినందుకు వసతిగృహం ప్రిన్సిపల్ టి.ఎం ఫ్లోరెన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



# 25న జిల్లాకు రానున్న సిఎం జగన్

విజయనగరం, ఆగస్టు 20 (ప్రభాతవార్త ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఈ నెల 25వ తేదీన జిల్లా పర్యటనకు రానున్నారు. మెంటాడ మండలంలోని కుంటినవలస గ్రామ సమీపంలో కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సిఎం పాల్గొనున్న సభా స్థలాన్ని, శంకుస్థాపన స్థలాన్ని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, బొబ్బిలి, గజపతినగరం శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య పరిశీలించారు. సిఎం జగన్ పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికా పాటిల్, జేసీ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

పాచిపెంట, ఆగస్టు 20 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంలో అంతర్ పంటలకు రైతులు ప్రాధాన్యత కల్పించాలని మండల వ్యవసాయాధికారి రైతులకు సూచించారు. మండలంలో రీసోర్స్ ర్సన్ కె.ప్రకాష్ ఆదివారం అమ్మవలస గ్రామంలో పొలంబడి, ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కంచె పంటలు ద్వారా రైతులకు అదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రోత్సహించాలని ప్రకృతి వ్యవసాయ క్యాడర్ను ఆదేశించారు. అంతేకాకుండా వ్యవసాయశాఖ సమన్వయం చేసుకుని ప్రకృతి వ్యవసాయాన్ని రైతు ముంగిటకు తీసుకెళ్ళాలని సూచించారు.

### పాంచాలిలో ప్రయోగాత్మక ఏటీఎం మోడల్ కూరగాయల క్షేత్రం

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులకు 365 రోజులు పాటు ఆదాయం వచ్చే విధంగా జీవ వైవిద్యాన్ని పెంపొందింపజేసి కూరగాయల ఏటీఎం నమూనా క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. తక్కువ స్థలంలో ఎక్కువ ఆధాయం వచ్చే విధంగా వంగ బెండ టమాటా ఆకు కూరలు కూరపొదులు, మిరప వంటి రకాలను తక్కువ స్థలంలో ఎక్కువగా సాంద్ర వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తూ భూమి లోపల బయటకు కూడా జీవ వైవిద్యాన్ని పెంచే విధంగా రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ఈ ఏటీఎం మోడల్ ఉపయోగపడుతుందని ప్రయోగాత్మకంగా పాచిపెంట మండలంలో రైతుల కోసం ఈ క్షేత్రం ఏర్పాటు చేయబడిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంటార్ యశోదమ్మ, సిఆర్ పి.తిరుపతినాయుడు, బాలకృష్ణ, ఐసిఆర్పీ రమణ పాల్గొన్నారు.

# దోమల నివారణ చర్యలపై అవగాహన ర్యాలీ



సాలూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.వి. పకీరురాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకుని దోమల నివారణపై పలు సూచనలు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిస్ దోమ మలేరియా వ్యాప్తికి కారణమవుతుందని 1897 ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడే దోమల లార్వా నీటిలో అభివృద్ధి చెందుతుంది కనుక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కువగా ఖాళీ టైర్లు, కొబ్బరి బొండాల్లో, ప్లాస్టిక్ బాటిల్స్, ఫ్రిజ్జులో కూలర్ బ్యాక్‌సైడ్,నీటి కుండీల్లో నీటి నిల్వలు ఏర్పడి అందులో లార్వ అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఆ నాటీని తొలగించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచన చేశారు. రెవెన్యూ ఆఫీసర్ రమేష్, ఆర్ఐ అహ్మద్, యూనిట్ ఆఫీసర్ ఈశ్వరరావు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

విజయనగరం, ఆగస్టు 20 (ప్రభాతవార్త)



మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించింది. ముందుగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విజయనగరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్‌తో పాటు పార్టీ నాయకులు ఎస్.శ్రీనివాస్, షరీఫ్, నుర్జహాన్ బేగం, ఎస్.సన్యాసి నాయుడు, కరీం, చంద్రశేఖర్, రాజేష్ పాల్గొన్నారు.

# ఆంద్ర జలాశయంలో పడి వ్యక్తి మృతి

మెంటాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త



మెంటాడ మండలంలో ఆంద్ర జలాశయంలో ప్రమాదవశాత్తూ జారిపడి లోతుగెడ్డ గ్రామానికి చెందిన ఎలిగారపు నాగరాజు (22) మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది.ఆంద్ర ఎస్.ఐ సిద్దార్థ కుమార్ తెలిపిన ప్రకారం మెంటాడ మండలంలో లోతుగెడ్డ గ్రామానికి చెందిన ఎలిగారపు నాగరాజు శనివారం నుంచి కనిపించడం లేదు. కొడుకు కనిపించడం లేదు తల్లి ఆంద్ర పోలీస్‌స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం మండలంలోని ఆంద్ర పోలీస్టేషన్లో శనివారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం మండలంలోని ఆంద్ర జలాశయంలో యువకుడు మృతదేహం శవమై కనిపించాడు. సమాచారం అందుకున్న ఆంద్ర పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ సిద్ధార్థ కుమార్ తెలిపారు. పెళ్ళి కావాలిసన యువకుడు మృతి చెందడంతో తల్లిని ఓదార్చడం ఎవరుతరం కాలేదు. లోతుగెడ్డ గ్రామంలో విషాదం అలముకున్నాయి.

# సీతం ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియన్స్ మధ్య అవగాహన

విజయనగరం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ)లో అంతర్భాగంగా ఏర్పాటైన యంగ్ ఇండియన్స్ సంస్థకి చెందిన చైర్మన్ సుమిత్ కుమార్, శ్రీ వరణ్‌జామి, నూతన ఆవిష్కరణల చైర్మన్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఇందులో భాగంగా శ్రీ వరణ్ మాట్లాడుతూ యంగ్ ఇండియన్స్ అనేది ఒక సామాజిక వ్యవస్థాపక వేదిక అని దేశంలోని యువత సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ సమస్యలకు అభివృద్ధి నిధులు, అమలు పరిష్కారాలపై దృష్టిసారించే ఒక సంస్థగా మారడానికి సమావేశమవుతుందని తెలిపారు. విద్య,ప్రేరణ, నాయకత్వం, యువత సమగ్రఅభివృద్ధి, మార్పు తయారీదారులుగా వారికే అవకాశాలను సృష్టించడం వంటి అంశాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పిన సంస్థగా, గుర్తింపు పొందినది. అలాగే సీతం సంస్థ విద్యార్థులు భారతదేశ వృద్ధికి గణనీయమైన సహకారం అందించగలరని మేము భావిస్తున్నామని యంగ్ ఇండియన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.యంగ్ ఇండియన్స్ లక్ష్యాలలో విద్యార్థులను నిమగ్నం చేయడానికి వ్యక్తిగత నాయకత్వం, సామాజిక నాయకత్వం దేశాభివృద్ధి వంటి ఔత్సాహిక కార్యశాలలను నిర్వహిస్తారు. విద్యార్థులు వాటిలో ఉద్యమ ప్రగతి, సవాళ్లు, అవకాశాలపై పరిజ్ఞానం పొందుతారని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలు చేయగల సామర్థ్యం లభిస్తాయని సుమిత్‌కుమార్ అభిప్రాయపడ్డారు. సీతం డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ సీతంలో ప్రదానంగా ఎం.బి.ఎ ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రయోజనం కోసం పరిశ్రమతో మెరుగైన అనుబంధాన్ని కలిగి మండటానికి విజయనగరం ప్రాంతంలోని యంగ్ ఇండియన్స్ సంస్థ నుంచి ఈ రకమైన వినూత్నచర్యల్లో కళాశాల మొదటిది అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగదిపతి సి.హెచ్. వెంకటలక్ష్మిత తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నలో శ్రీకాకుళం జట్టుపై ఐదు వికెట్ల తేడాతో విజయనగరం గెలుపు

విజయనగరం రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విజ్జిస్టేడియంలో అండర్ -16 విభాగంలో జరుగుతున్న క్రికెట్ టోర్నిలో విజయనగరం జట్టు తను విజయపరంపర కొనసాగిస్తుంది. వరుసుగా రెండు మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్లు పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. రెండు రోజులుగా విజయనగరం, శ్రీకాకుళం జట్ల మధ్య జరుగుతున్న అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నలో విజయనగరం జట్టు శ్రీకాకుళం జట్టుపై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న విజయనగరం జట్టు, శ్రీకాకుళం జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులకు అలౌట్ చేసింది. అనంతరం ప్రారంభించిన విజయనగరం జట్టు 138 పరుగులు చేసి ఆలౌటైంది. దీంతో విజయనగరం జట్టుకు 22 పరుగుల స్వల్ప అత్యధికం లభించింది. రెండో రోజు ఆదివారం రెండు ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు విజయనగరం బౌలర్లు దాటికి 43 ఓవర్లలోనే 103 పరుగులకు అలౌటైంది. అనంతరం 82 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు ఐదు తన తొలి మ్యాచ్‌లో విశాఖ జట్టుపై విజయం సాధించగా రెండో విజయంతో 12 పాయింట్లు సాధించి నార్త్‌జోన్ టాపర్లగా నిలిచింది. ఈ నెల 23 నుంచి తూర్పుగోదావరి, విజయనరం జట్టు మధ్య మూడో మ్యాచ్ విజ్జిస్టేడియంలో జరగనుంది. విజయనగరం జట్టు విజయనగరం పరంపరను పురస్కరించుకుని జట్టు కెప్టెన్ శ్రీరాం సచిన్, క్రీడాకారులను కోచ్‌లు, అభినందించారు.

# విద్యుత్ సర్వీస్ కలెక్షన్లకు ఆధార్ అనుసంధానం

మక్కువ, ఆగస్టు 20 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు అందరూ తమ విద్యుత్ సర్వీసు కనెక్షన్లు నెంబరుకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని విద్యుత్ శాఖాధికారులు తెలియజేశారు. బిల్లు చెల్లించిన ప్పుడు గానీ, లైన్ మేన్ ద్వారా గాని, సెక్షన్ కార్యాలయంలో గానీ ఆధార్ నెంబర్‌ను అనుసంధా నం తప్పనిసరిగా ఆగస్టు 23లోగా చేసుకోవాలని అన్నారు. వినియోగదారుని విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో మీకు అందుబాటులో ఉన్న గూగుల్ సీ, ఫోన్‌పే, ఇసిడిసిఎల్ ఎస్ ద్వారా చెల్లించి విద్యుత్ సంస్థకు చెల్లించవచ్చని అన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

# చంద్రబాబు కాదు.. చంద్రబాబా!



విజయనగరం, ఆగస్టు 20 (ప్రభాతవార్త ప్రతినిధి)

ప్రజల్ని మోసగించడమే చంద్రబాబు నైజమని, టీడీపీకి ఇవే చివరి ఎన్నికలని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి వ్యాఖ్యానించారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ఉన్న ప్రజాదరణకు తాజాగా జరిగిన పంచాయతీ ఉప ఎన్నికలే నిదర్శనమన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుని చంద్రబాబాగా కోలగట్ల అభివర్ణించారు. చంద్రబాబు కొత్తగా చంద్రబాబా అవతారం ఎత్తి మంత్రించిన తాయత్తులు ఇస్తారట అని, ఆయన తాయత్తులకు అంత బలమే ఉంటే ఆయన గత ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యేవారని ఎద్దేవా చేశారు.

### పొత్తుల్లో ముఖ్యమంత్రి ఎవరు ?

ఒంటరిగా ఎన్నికలకు వెళ్లే సత్తా లేకే చంద్రబాబు అన్ని పార్టీల చుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్నారని కోలగట్ల ఆక్షేపించారు. ఒకప్పుడు ప్రధాని మోడీనే తిట్టి మళ్లీ ఇప్పుడు అదే బీజేపీతో వెళ్ళాలని చంద్రబాబు ఆరాటపడుతున్నారని విమర్శించారు. ఒకవైపు తానే ముఖ్యమంత్రినని పవన్‌కళ్యాణ్ అంటుండగా మరోవైపు తమదే అధికారమని చంద్రబాబు, లోకేష్ అంటున్నారని అపహాస్యం చేసిన కోలగట్ల అసలు వీళ్ల కలిసి పోటీ చేస్తారా లేక విడివిడిగా పోటీ చేస్తారా అని కనీసం ప్రజలకైనా చెప్పాలని డిమాండ్ చేశారు.


# 25న కేంద్ర మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ రాక



విజయనగరం, ఆగస్టు 20 (ప్రభాతవార్త ప్రతినిధి)

కేంద్ర మంత్రి దర్మేంధ్ర ప్రధాన్ ఈ నెల 25వ తేదీన జిల్లాకు రానున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ జిల్లా పర్యటన ఏర్పాట్లను ఆయన ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరతో కలిసి ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికాపాటిల్‌తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ సమయం తక్కువగా ఉన్నందున అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షం పడే అవకాశాలు ఉన్నాయని,దీనిని దృష్టిలో పెట్టుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వేదిక వద్ద, బహిరంగ సమావేశం వద్ద, పార్కింగ్ వద్ద అంబులెన్స్ వాహనాలతో పాటు తాగు నీరు తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఇప్పటికే 30 కోట్ల పరిహారాన్ని యూనివర్సిటీ భూముల కోసం అందజేశామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లాడుతూ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కావాలన్న గిరిపుత్రుల ఆశ ఇన్నాళ్లకు నెరవేరబోతోందన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి బొత్సకు ఈ సందర్భంగా రాజన్నదొర కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ మరడాం వద్ద సీఎం హెలిప్యాడ్ ఏర్పాటు చేశామన్నారు. హెలిప్యాడ్ నుంచి యూనివర్సిటీ వరకు రహదారి క్లియర్‌గా ఉండాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమీక్షలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనర్సయ్య, శంబంగి వెంకట చినఅప్పలనాయుడు తదితరులు కూడా పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన బూసాయివలస యువకుడు



రామభద్రపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండలంలోని బుశాయివలస గ్రామానికి చెందిన మడక కృష్ణమూర్తి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఆయన తల్లిదండ్రులు రామారావు, లక్ష్మిలు వ్యవసాయదారులు. ఎంవిజిఆర్ కళాశాలలో ఎంటెక్ చదివిన కృష్ణమూర్తి విజయవాడలో టెక్నికల్ ఎస్.ఐగా పనిచేస్తూ విశాఖకు గ్రేహాండ్స్ ఎస్ఐగా డెప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. మూడోసారి తన ప్రయత్నంలో గ్రూప్-1 ప్రతిభను చాటుకుని డిప్యూటీ కలెక్టర్‌కు ఉద్యోగం సాధించినట్లు ఆయన మేనమాక కొల్లి సత్యనారాయణ తెలిపారు. బొబ్బిలి మండల చెల్లారపువలసలో తను తాతగారి ఇంట్లో ఎంటూ ప్రాథమిక విద్యనభ్యసించిన కృష్ణమూర్తి రంగారాయపురం యూపీ స్కూల్‌లో, బొబ్బిలి పట్టణంలోని విద్యాలేఖ పాఠశాలలో సెకండరీ విద్యను పూర్తి చేశారు. బొబ్బిలి సత్యసాయి కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. ఆయన బార్యపేరు రేవతి, ఇద్దరి పిల్లలు పేర్లు భహ్యాన్,కావ్యన్స్,కృష్ణమూర్తి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికకావడం వట్ల బూసాయివలస గ్రామంలో సందడి నెలకొంది.

# విలువ కట్టలేనిది స్నేహం : అభినందన ఆత్మీయ కలయిక సభలో మన్యం జిల్లా



## వైకాపా అధ్యక్షుడు పరీక్షత్ రాజు

గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఎవరు విలువ కట్టలేనిది స్నేహం వక్కటేనని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజు స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన ఎల్విన్ పేటలో అభినందన ఆత్మీయ కలయిక సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పరీక్షత్ రాజు మాట్లాడుతూ బాల్యంలో స్నేహితులతో గడిపిన అనుభూతులు, తీపి జ్ఞాపకాలు, మధుర స్మృతులు ఎన్నడూ ఎవరో మరువలేనివని ఆయన గుర్తు చేశారు.ఇతరుల ప్రేమ అనురాగల పొదడం ఎంతో అదృష్టమన్నారు. కురుపాం నియోజకవర్గ ప్రజలతో పాటు ముఖ్యంగా గుమ్మలక్ష్మీపురం మండల ప్రజల ఆదరణ ఆశీస్సులతో మా విజయాలకు కారణమని సంతోషం వ్యక్తం చేశారు. అనతరం పరీక్షత్‌రాజుకు, తోటపల్లి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్టు మెంబర్‌గా నూతనంగా నియమితులైన గౌరీశంకర్ పాత్రోకు మండలానికి చెందిన పలువురు అభిమానులు, గుమ్మలక్ష్మీపురం వర్తక సంఘం నాయకులు, వైకాపా శ్రేణులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సభకు సభాద్యక్షులుగా స్థానిక ఎంపిపి కె.దీనమయ్య వ్యవహరించారు. వైస్ ఎంపిపి ఎన్.శేఖర్, ఏపీ రజక బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జి.గిరిబాబు, అరుకు వైకాపా పార్లమెంటు నాయకులు, ఎన్.గోపాల్, వైకాపా సీనియర్ నాయకులు టి.గోపాల్ పాల్గొనగా ఎల్విన్‌పేట పోలీస్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ షణ్ముఖరావు, రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి జి.ఎస్.రథో, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుడ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

# గ్రూప్-1 విజేత పావని తల్లిదండ్రులకు ఘన సత్కారం

నెల్లిమర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త



గ్రూప్ 1లో డిఎస్‌పి ఉద్యోగాన్ని సాధించిన మండలంలోని అలుగోలు గ్రామానికి చెందిన కెల్ల ఉదయ పావని తల్లిదండ్రులు కెల్ల నారాయణప్పలనాయుడు, భారతిలను టిడిపి సీనియర్ నాయకుడు,సీనియర్ న్యాయవాది సువ్వాడ రవిశేఖర్ సోమవారం అలుగోలు లోని వారి ఇంటికి వెళ్లి ఘనసత్కారం చేశారు.పావని ప్రస్తుతం సివిల్స్ శిక్షణకోసం హైదరాబాద్‌లో ఉండడం వల్ల వారి తల్లిదండ్రులను సత్కరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ ఉదయ పావని తన తెలివితేటలు, కృషితో ప్రతిష్టాత్మక డిఎస్‌పి ఉద్యోగం సాధించడం అభినందనీయమని తఅన్నారు. ఆమె విజయం గ్రామానికి, కుటుంబానికి, ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు పెంచాయని అన్నారు.పావని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకుచేరుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు కురిమినేని దివాకర్, ఆల్తి బాబూరావు, మత్సభోజిచక్రపాణి, కెల్ల రమేష్, వంజరాపు రామారావు, అప్పలనాయుడు, శ్రీను,బమ్మిడి రాము తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు బస్సు ప్రమాద సంఘటన విచారకరం

## ఎపిఎస్‌ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర్సన్ బంగారమ్మ



నెల్లిమర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్‌టిసి బస్సు లోయలో పడిన ఘటన తీవ్ర విచారకరమని ఎపిఎస్‌ఆర్‌టిసి విజయనగరం రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ అన్నారు. ఆమె ఆదివారం ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. మరణించిన ప్రయాణికులకు తీవ్ర సంతాపం తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే గాయపడిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. అధికారులతో వెంటనే తాను మాట్లాడానని,క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించినట్లు వివరించారు. సోమవారం ఉదయం తాను సంఘటనా స్థలానికి వెళ్తానని, అలాగే ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శిస్తానని ఆమె తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని బంగారమ్మ చెప్పారు.

# ర్యాగింగ్‌తో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

గరివిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

సీనియర్ విద్యార్థులు జూనియర్స్ పట్ల స్నేహభావంతో మెరగాలని, ర్యాగింగ్ అనే భూతానికి ఆమడ దూరంలో ఉండాలని చీపురుపల్లి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు మహిళా న్యాయమూర్తి ఎం. విజయరామేశ్వరి విద్యార్థిలోకానికి ఉద్బోదించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధకతపై అవగాహన సదస్సు జరిగింది. న్యాయమూర్తి విజయరామేశ్వరి విద్యార్థులకు ఉద్దేశించి ఉపన్యసించారు. ర్యాగింగ్‌కి పాల్పడి తమ బంగారు భవిష్యత్‌ని ఏ విద్యార్థి నాశనం చేసుకోవద్దన్నారు. ర్యాగింగ్ ద్వారా శిక్ష పడితే ఆ విద్యార్థి జీవితం అంతా చీకటిమయమేనన్నారు. చదివే కళాశాల నుంచి ఉద్వాసన,మరే కళాశాలలో సీటు లభించని దుస్థితి ఏర్పడుతుందన్నారు. లోక్ అదాలత్ సభ్యురాలు బోగాపురపు శ్రీదేవి,కళాశాల వైస్ చైర్మన్ కోఆర్డినేటర్ ఎస్.సత్యం, న్యాయవాదులు రఘుపతినాయుడు, కె.త్రినాధరావు, పాల్గొన్నారు.



# మెగాస్టార్ లేటెస్ట్ లుక్స్ వైరల్

టాలీవుడ్ లెజండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం భోళాశంకర్ విడుదలైన సంగతి తెలిసిందే.. కాగా లేటెస్ట్‌గా తన నుంచి వచ్చిన పలు కొత్త ఫొటోలు, ఫ్యాన్స్‌కు మంచి కిక్‌నిస్తున్నాయి.. ఏటా తన పుట్టిన రోజుకి ముందు మెగాస్టార్ ఓ ఫొటో షూట్ అయితే చేసుకుంటారు. అలాగే ఈసారి కూడ బర్త్‌డేకి ముందే చేసిన షూట్‌కు సంబంధించిన ఫొటోలు ఇపుడు కొన్ని బయటకు వచ్చాయి. వీటిలో మెగాస్టార్ ఎవర్ చార్మింగ్‌గా కన్పిస్తున్నారు. పలు కాస్ట్యూమ్స్‌తో చాలా సింపుల్ లుక్స్‌లో వచ్చిన ఈఫొటోలు అభిమానులకు ఎంతగానో ఆనందాన్ని కల్గిస్తున్నాయి. దీంతో మెగా స్టార్ లేటెస్ట్ లుక్స్ ఫ్యాన్స్‌లో ఇపుడు వైరల్ అవుతున్నాయి.



# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సంగతులు

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్కశెట్టి జంటగా రూపొందుతున్న రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. సెప్టెంబర్ 7న రిలీజ్ కానుంది.. ఈ చిత్రాన్నిప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈసినిమా ట్రైలర్‌ను ఈనెల 21న రిలీజ్ చేస్తున్నట్టు యూనిట్ తెలిపింది. అనౌన్స్ మెంట్ నుంచి అందరిలో ఆసక్తి కల్గించింది.. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈచిత్రాన్ని సెప్టెంబర్ 7న తెలుగు, కన్నడ, తమిళ, మలయాళభాషల్లో విడుదల చేయనున్నారు.



vaartha.com



## సంక్రాంతికే రిలీజ్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన తాజా చిత్రం గుంటూరు కారం.. వర్క్‌ను మళ్లీ ఇపుడు ప్రారంభించారు. మహేష్ బాబుతో స్టార్ డైరక్టర్ త్రివిక్రమ్ కు ఇది మూడవ సినిమా.. మాస్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.. కానీ షూటింగ్ షెడ్యూల్స్‌లో జాప్యం వల్ల ఈ చిత్రం 2024 సంక్రాంతికి విడుకాకపోవచ్చని భావించిన అభిమానులను ఆందోళనకు గురిచేసింది. కాగా ఆదివారం మహేష్‌బాబు ఓ తాజా ఈవెంట్‌లో పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఈసినిమా వాయిదా వేసే అవకాశం ఉందా? అని మీడియా ప్రశ్నించింది. దీంతో ఆయన స్పందిస్తూ ఈసినిమా 2024 సంక్రాంతికి వస్తుందని, అందరినీ సంతోషపెట్టేలా ఉంటుందని మహేష్‌బాబు పేర్కొన్నారు. ఇక అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. మీనాక్షి చౌదరి మరో ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. జగపతిబాబు ఇందులో విలన్‌గా నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# వందకోట్ల క్లబ్‌లోకి



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ప్రధానపాత్రలో అమిత్‌రాయ్ రచన, దర్శకత్వంలో తెర కెక్కిన కామెడీ డ్రామా సినిమా ఓ మైగాడ్2,. ఫస్ట్‌లో పార్ట్ ఓ మైగాడ్ చిత్రం మంచి విజయం సాధించటంతో ఈచిత్రంపై రిలీజ్‌కు ముందు నుంచే భారీ అంచనాలు ర్పడ్డాయి.. రిలీజైన తర్వాత ఈచిత్రం హైప్‌కు అనుగుణంగా బాక్సాఫీసువద్ద దూసుకుపోతోంది. తాజాగా వంద కోట్ల క్లబ్‌లో కి చేరింది. శనివారం 10.53 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టిన ఈచిత్రం మొత్తం 101.6 కట్ల రూపాయల వసూళ్లను అందుకుంది. లాంగ్ రన్‌లో ఈసినిమా మరింత వసూళ్లను రాబట్టే అవకాశంఉందని తెలుస్తోంది.

# మరోసారి ఫ్యాన్స్‌కు అందాల విందు

తెలుగులో తొలిచిత్రం ఏకంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు సరసన నటించే అవకాశం దక్కించుకున్న బ్యూటీ కియారా అద్వానీ.. రెండో సినిమా రామ్‌చరణ్‌తోనటించింది.. హిందీలో ఫగ్లీ మూవీతో అక్కడ తెరంగేట్రం చేసింది.. ఆపై ఎమ్మెస్ ధోనీ బయోపిక్‌లో నటించి ఒక్కసారిగా స్టార్‌హీరోయిన్‌గా మారిపోయింది.. కబీర్‌సింగ్ మూవీతో ఎనలేని క్రేజ్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఈభామ రామ్‌చరణ్‌కు జోడీగా పాన్‌ఇండియా మూవీ 'గేమ్‌ఛేంజర్'లో నటిస్తోంది. ఆమె సినిమా కెరీర్ పక్కనపెడితే గ్లామర్‌షో విషయంలో తగ్గేదేలే అంటూ రెగ్యులర్‌గా హాట్‌ఫొటో షూట్‌లతో అభిమానులకు టచ్‌లోనే ఉంటుంది.. ఇన్‌స్టాగ్రామ్‌లో కియారాకు మిలియన్లలో ఫాలోవర్స్ ఉన్న సంగతి తెలిసిందే. వారిని ఎంటర్‌టైన్ చేయటానికి ఎప్పటికపుడు హాట్ ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది. తాజాగా మరోసారి అదిరిపోయేలా అందాలతో గ్లామర్ ఫొటోలను ఇన్‌స్టాలో అమ్మడు పంచుకుంది.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

# సినిమాటోగ్రాఫర్లకు సత్కారం

తెలుగు సినిమాటోగ్రఫీ అసోసియేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లాంగ్వేజస్ అండ్ కల్చర్ తెలంగాణ ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ సినిమాటోగ్రాఫర్లు ఎస్.గోపాల్‌రెడ్డి (లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు), చోటా కెనాయుడు, కెకె సెంథిల్‌కుమార్, శరత్,కె.రవీంద్రబాబు, సి.రామ్‌ప్రసాద్, హరి అనుమోలు, రసూల్ ఎల్లోర్‌లను ఘనంగా సత్కరించారు..



యువ సినిమాటోగ్రాఫర్లు కార్తీక్ ఘట్టమనేని, ఉదయ్ గుర్రాలను సినిమాటిక్ విజనరీ అవార్డులు, సాయిశ్రీరామ్, దాశరథి శివేంద్ర, నగేష్ బ్యానల్, బాలిరెడ్డిలను సినిమాటిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులతో సత్కరించారు. ఎస్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలో 55 ఏళ్లు పూర్తిచేసుకున్నానని అన్నారు. 1968లో చెన్నై వీనస్ స్టూడియోస్‌లో అప్రెంటీస్‌గా చేరానని, అంచెలంచెలుగా సినిమాటోగ్రాఫర్ అయ్యానని అన్నారు. ఇప్పటికీ యాభై ఏళ్లు అయ్యాయని అన్నారు.. ఇవాళ నా మిత్రులందరి ముందు ఈసత్కారం తీసుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోదండరామిరెడ్డి, వివి వినాయక్, కెఎల్ దామోదర్‌ప్రసాద్, ఇంద్రగంటి మోహన్‌కృష్ణ తదితయలు మాట్లాడారు.

**దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కొత్త'. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. జీస్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం ఆగస్టు 24న విడుదల కానున్న నేపథ్యంలో హీరో దుల్కర్ సల్మాన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



# అరుదైన అవకాశం

**ఈ సినిమా టైటిల్ చాలా వెరైటీగా అన్పిస్తోంది?**

కింగ్ ఆఫ్ కొత్త.. ఇందులో కొత్త అంటే.. మలయాళంలో టౌన్ అని అర్థం.. అదొక ఫిక్షనల్ టౌన్.. అయితే తెలుగులో కొత్త అనే పదానికి కొత్తది.. అనే అర్థం వస్తుంది.. డబ్బింగ్‌లో దానికి కొంచెం భిన్నమైన శబ్దం వచ్చేలా కోత అని చెప్పాం.

**మీ మొదటి గ్యాంగ్‌స్టార్ మూవీ కదా?**

ఇది వరకు నేను గ్యాంగ్‌స్టార్ సినిమాలు చేయలేదు.. స్కేల్ పరంగా ఇది బిగ్గెస్ట్ మూవీ. పాటలు, యాక్షన్ సీక్వెన్స్, ఫుట్‌బాల్ ఇలా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి కాబట్టి సినిమా చేయటం నాకు పూర్తిగా కొత్తగా అన్పించింది..

**ఇందులో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

కథ నాకు బాగా నచ్చింది.. మంచి గ్యాంగ్‌స్టర్ డ్రామా.. ఇందులో ప్రతిపాత్ర కథ, కథనాన్ని ప్రభావితం చేస్తుంది.. నాకు హ్యూమన్ డ్రామా.. సంఘర్షణ ఇష్టం ..అది ఇందులో చక్కగా కుదిరింది.. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. కథ రెండు పీరియడ్స్‌లో ఉంటుంది.

**డబ్బింగ్ అనుభవాలు చెప్పండి?**

నాకు భాషలు అంటే ఇష్టం.. ప్రతి భాషకి ఒక సొగసు ఉంటుంది.. ప్రతి పదం.. శబ్దం ఒక భావోద్వేగాన్ని వ్యక్తపరుస్తుంది.. ప్రతిభాష మాట్లాడటం కొంచెం ఇబ్బంది ఉంటుందేమో కానీ డబ్బింగ్‌లో ప్రతిలైన్ రాసుకుని దాని అర్థం తెలుసుకుని సరైన శబ్దాన్ని వ్యక్తపరచటాన్ని చాలా ఎంజాయ్ చేస్తాను.. గన్స్ అండ్ గులాబ్ సిరీస్‌ను అయిదు భాషల్లో చేశాం.. ప్రతిభాష డబ్బింగ్ నేనే చెప్పాను.. నటుడిగా నాకు దొరికిన అరుదైన అవకాశం ఇది.

**మీరు తెలుగులో కూడ నిర్మాణం చేస్తారా?**

ఇక్కడ మంచి నిర్మాతలు ఉన్నారు. ఇక్కడ అవసరం ఉండదనే భావిస్తాను. అయితే సినిమాను బట్టి, దానికి అవసరమైనపుడు నిర్మాణంలో సపోర్ట్ కావాలంటే మాత్రం చేస్తాను. కాంత నేను, రానా కలిసి చేస్తున్నాం.. సినిమా పట్ల నాకు తకు ఒకేరకమైన లచనలు ఉన్నాయి. లక్కీభాస్కర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నారు.. వారు చాలా మంచిప్రొడ్యూసర్స్. ఇక వైజయంతీ మూవీస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దత్, స్వప్నగారల్లు నాకంటే గొప్పగా ఆలచిస్తారు. నిర్మాతగా నేను వాళ్ల నుంచి మిగతా పరిశ్రమలు నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుని మలయాళంలో వాటిని అనుసరిస్తున్నాను.

# వరల్డ్‌వైడ్‌గా 'నేనేనా' రిలీజ్‌కు రెడీ

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ సినిమాతో తెలుగు సినీరంగంలో అడుగుపెట్టిన రెజీనా కసాండ్ర, తన అందం..అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్స్ ను పెంచుకుంది. ముఖ్యంగా రొటీన్‌లవ్, కొత్తజంట, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చు కుంది.. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్



ప్రొడక్షన్‌లో సూర్పనగై అనే సినిమా చేస్తుంది. తెలుగులో నేనేనా పేరుతో రిలీజ్ చేయనున్నారు. కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో అక్షర గౌడ, ఆలీఖాన్, జైప్రకాష్ నటిస్తున్నారు.. కాగా అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది..

# 'పెద్దహిట్ కావాలని కోరుకుంటున్నాం'...

చంటి, లహరి హీరోహీరోయిన్లుగా అన్నపూర్ణేశ్వరి సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం ఎపి31. కెవిఆర్ దర్శకత్వంలో నారాయణస్వామి.ఎం. ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సలీమ్ మాలిక్ అడిషనల్ స్క్రీన్‌ప్లే అందించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ప్రముఖ నిర్మాత త్రినాధరావు నక్కిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్‌ను బెక్కెం వేణుగోపాల్ విడుదల చేశారు. హీరో చంటి, లహరి, దర్శకుడు కెవిఆర్ తోపాటు యూనిట్



సభ్యులు పాల్గొన్నారు. త్రినాధరావు మాట్లాడుతూ, చిన్న పెద్ద సినిమాలంటూ ఏం ఉండదు సక్సెస్ అయితే చాలు. అని అన్నారు. రీసెంట్‌గా రిలీజైన బేబీ మూవీ మంచి ఉదాహరణ అని అన్నారు. ఈ సినిమా విషయానికొస్తే ఎపి31 అనేది వైజాగ్ బడి ..ఈసినిమాను తెలుగు, తమిళంలో విడుదల చేస్తున్నారని అన్నారు. బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈచిత్రం దర్శకుడు, నిర్మాతలు ఇండస్ట్రీలో నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నాయి. కార్యక్రమంలో రైటర్ భాష్యశ్రీ, హీరో చంటి, చిత్ర దర్శకుడు కెవిఆర్ , లహరి తదితరులు మాట్లాడారు.

# సినీసాహిత్యంలో 'సినారే' ఓ శకం

సినీ సాహిత్యంలో సినారేది ఓ నవ శకం అని అమెరికా నార్త్ కరోలినా చార్లెట్ బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ సాహితీ విశ్లేషకులు పంద్ర రామారావు అన్నారు. ఆకృతి సుధాకర్ తన అమెరికా పర్యటనలో భాగంగా ఆదివారం చార్లెట్ నగరాన్ని సందర్శించారు. ఈసందర్భంగా సినారే 93వ జయంతిని పురస్కరించుకుని రామారావు విశ్లేషణాత్మక ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు..



ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఆయిదు దశాబ్దాల సినీ సాహిత్యాన్ని గులేబకావళి కథ చిత్రం నుంచి అరుంధతి వరకు ఆయన పాటలన్ని మధురిమలను, లాలిత్యాన్ని, సమాజ శ్రేయస్సును విప్లవంగా వివరించారని అన్నారు. సన్నివేశ పరంగా, సహజత్వానికి దగ్గరగా ఆయన పాట రచన సాగేదన్నారు. ఆకృతి సుధాకర్ ప్రసంగిస్తూ, తన ప్రత్యక్ష గురువైన సినారే జయంతిని ఇక్కడ జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా రామారావు, భార్య వి దంపతులను వివాహ రజతోత్సవం కూడ నిర్వహించి సత్కరించారు. చార్లెట్ సిటీలోని పలువురు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న సర్పంచ్ తల్లిని పరామర్శించిన 'కలమట'



కొత్తూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం ఆకులతంపర గ్రామపంచాయతీ సర్పంచ్ నాగళ్ల అప్పన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తన అనుచరులతో కలిసి ఆదివారం ఆకులతంపర గ్రామాన్ని సందర్శించి సర్పంచ్ నాగళ్ల అప్పన్న స్వగృహాన్ని సందర్శించి తల్లి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని సర్పంచ్ అప్పన్నను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమెను చూసి త్వరగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే కలమట ఆకాంక్షించారు. ఆకులతంపర సర్పంచ్ నాగళ్ల అప్పన్న మాతృమూర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి వెంట పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## జీడి ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

పాతపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలోని పెద్దసున్నాపురం గ్రామం నందు వందన వికాస కేంద్రం వారిచే గిరిజన రైతుల కొరకు ఏర్పాటు చేసిన నూతన జీడి ప్రాసెసింగ్ యూనిట్‌ను శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గిరిజన రైతులతో కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

## లక్ష్మినర్సుపేటలో లోతుగెడ్డకి జేజేలు

### -స్థానిక నినాదానికి నాయకులు మద్ధతు
### -అడుగడుగునా తులసీ వరప్రసాదరావుకు జనాలు నీరజనాలు



పాతపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం లక్ష్మినర్సుపేట మండలంలో పాతపట్నం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మద్ధతు తెలిపారు. పాతపట్నం నియోజకవర్గం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. స్థానికేతర పాలనకి స్వస్తి పలికి స్థానిక నాయకత్వానికి స్వాగతంపలుకుతున్నామని ఇకపై లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుతోనే పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని లక్ష్మీనర్సుపేట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో లోతుగడ్డ తులసీవరప్రసాదరావు నుదుటన తిలకాన్ని దిద్ది హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. లక్ష్మీనర్సుపూట స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కోవిలం మాజీ సర్పంచ్‌లు కెల్ల గణపతిరావు, కెల్ల లక్ష్మినారాయణ, శివ్వాల కృష్ణమూర్తి, కోవిలం ఎంపీటీసీ ప్రతినిధి లోచర్ల మల్లేష్, దొంకల బడవింజ పారాశెల్లి గణపతిరావు, గొట్టిపల్లి సిమ్మ సాంబమూర్తి (మాజీ ఎంపీపీ), దొంకల బడవింజ బుడుమూరు యోగి మాస్టర్, తురకపేట కొమనాపల్లి విశ్వనాథం, కొమ్ముvalasa సర్పంచ్ రెడ్డి సీతారాం, పొన్నాడ ధర్మారావు తదితరులు ఉన్నారు.

## సంతబొమ్మాళి రహదారు(ణా)లు

### -గుంతలు, గోతులే దర్శనం
### -చోద్యం చూస్తున్న ఆర్అండ్‌బి శాఖ



సంతబొమ్మాళి ఆగస్టు 20 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో ఏ గ్రామీణ రహదారి చూసిన బురద గుంటలు, గోతులే దర్శనం ఇస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మతులకు నోచుకోని పలు రహదారులు పాదచారులకు సైతం దడ పుట్టిస్తూ దారుణంగా తయారయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే సంతబొమ్మాళి-కోటబొమ్మాళి, వడ్డితాండ్ర-టెక్కలి, బోరుభద్ర-మేఘవరం, ఉదయపురం, నౌపడ-వెంకటాపురం రహదారులు పూర్తిగా పాడయ్యాయి. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రహదారిలో అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. ఈ రహదారిలో బురద గుంటలను తప్పించబోయి వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. కోటబొమ్మాళి చెరువు వద్ద ఈ వర్షాలకు పెద్ద గుంటలు పడి చెరువులను తలపిస్తున్నాయి. అలాగే చిన్న ఖానాల వద్ద, పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రహదారి వెంబడి మూలపేట పోర్టుకు భారీ వాహనాలతో గ్రావెల్, ఇసుక, రాళ్లు తరలిస్తుండడంతో మరింత దారుణంగా తయారయ్యాయి. ఇకపోతే వడ్డితాండ్ర నుంచి రావివలస మీదుగా టెక్కలి వెళ్లే రహదారి గత కొన్నేళ్లుగా మరమ్మతులు లేక పరమ అధ్వానంగా మారింది. అలాగే బోరుభద్ర నుంచి మేఘవరం, ఉదయపురం రోడ్లు బురద గుంటలను తలపిస్తున్నాయి. లక్ష్మీపురం జంక్షన్ నుంచి కాపు గోదాయవలస రోడ్డు నాలుగేళ్లు అయినా నేటికీ పూర్తి కాలేదు. నౌపడ-వెంకటాపురం రోడ్డు, భావనపాడు అడ్డురోడ్డు వరకు పూర్తిగా పాడయ్యింది. రహదారి మధ్యలో పెద్దపెద్ద గోతులు పడి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి వెంబడి బెర్ములు సక్రమంగా లేకపోవడంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇవే కాకుండా ఏ గ్రామ రహదారులు చూసినా వాటి సొగసు చూడతరమా అన్న చందంగా ఉన్నాయి. గ్రామీణ రహదారులు ఇంత దుర్భరంగా ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా పట్టించుకునే నాథుడే కరువయ్యారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బి ఉన్నతాధికారులు చొరవ చూపి పాడైన రహదారులను మరమ్మతులు చేయాలని పలువురు ఆటోడ్రైవర్లు, వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే కళావతి



వీరఘట్టం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఆదివారం మండలంలోని వండువ గ్రామంలో సిఎం సహాయనిధి నుంచి 60వేలు ఆర్థిక సాయం చెక్కును అందించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పాలకొండ బలంకి వీధికి చెందిన గొర్లెసురేష్ కుమారుడు ఇటీవల అనారోగ్యానికి గురైన కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుంచి వచ్చిన 60వేలు చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం చెదోడు వాదోడుగా నేను ఉన్నానంటూ అక్కున చేర్చుకుంటుందన్నారు. ఈ సందర్భంగా అలజంగి జ్యోతి వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ పాట చిరస్మరణీయం

ఆమదాలవలస, ఆగస్టు 20 ప్రభాతవార్త



ఉద్యమ కవి గద్దర్ సంస్మరణ సభ విశ్వసాహితి ఆధ్వర్యంలో జరిగింది. విశ్వసాహితి అధ్యక్షులు పి.వి.ఎన్ మాస్టారు ప్రజాయుద్ధ నౌక గద్దర్ చిరస్మరణీయుడని, తెలుగు సాహిత్యమున్నంత కాలం అతని పాట ఉంటుందని నివాళులు అర్పించారు. కవి బగాది వెంకటరావు మాట్లాడుతూ విప్లవోద్యమంలో గద్దర్ లేని లోటు పూడ్చలేనిదని అతని పాటలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. తమ్మినేని సీతారామాచార్యులు నివాళులు అర్పిస్తూ తెలంగాణ సాధనోద్యమంలో గద్దర్ స్థానం మరువలేనిదన్నారు. ఉపాధ్యాయులు, రచయిత పూజారి సూర్యనారాయణ మాట్లాడుతూ గద్దర్ జీవిత పోరాటం ఆదర్శ ప్రాయమైనదని అతనిపై ఆరోపణలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కుప్పిలి చంద్రమౌళి మాస్టారు, కె.వి.రామారావు, గురుగుబెల్లి కృష్ణారావు, నాయనపాత్రుని చంద్రశేఖరరావు, నాయనపాత్రుని వాసేదేవరావు, మెట్ట తేజేశ్వరరావులు ఘనంగా నివాళులు అర్పించారు.

## భారత రత్న రాజీవ్‌గాంధీ రాజకీయ దార్శనికుడు



రేగిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త

భారతదేశంలో ఇందిరమ్మ ఆశయాలను శతశాతం అమలు చేసిన రాజకీయనాయకులలో రాజీవ్‌గాంధీ ఒకరని అతి చిన్నవయసులోనే భారత ప్రధాని పదవి చేపట్టి చరిత్ర సృష్టించారని దళిత నాయకులు బత్తిన మోహన్ కొనియాడారు. ఈమేరకు ఆయన రాజీవ్‌గాంధీ జన్మదినం సందర్భంగా రాజాం నియోజకవర్గం రేగిడి మండలం సంకిలి గ్రామంలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళితవాడ ప్రజలతో ఇందిరమ్మ హయంలో ఇచ్చిన కాలనీ ఇళ్లలో సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత యువసేన సభ్యులు పొట్నూరు రమేష్, ఎపిఎస్ ఆర్టీసీ యూనియన్ నాయకులు మేరక రమణమూర్తి, బుడుమూరు రవి, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాచ్‌మేట్‌ను ఆదుకున్న పూర్వపు విద్యార్థులు

సంతబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త



ఎప్పుడో కలిసి చదువుకున్నారు. అందులో కొంతమంది సెటిల్ అయిపోయారు. అయినప్పటికీ ఎప్పటికి కూడా బ్యాచ్ మీట్స్ ఎలా ఉన్నారు ఏ స్థితిలో ఉన్నారు. వారి పరిస్థితిని బట్టి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కథ ఇది. వివరాల్లోకి వెళితే సంతబొమ్మాళి మండలం బోరుభద్ర ఉన్నత పాఠశాలలో 2021లో టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తమ తోటి నిరుపేద విద్యార్థి బరిటి మల్లేశ్వరరావు పరిస్థితిని చూసి ఆదుకోవడానికి ముందుకొచ్చారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆటోకోసం 40వేలు సాయం చేశారు. అలాగే ఇటీవల మృతి చెందిన కుమ్మరి పోలారావు కుటుంబం కోసం 10వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు.

## రెడ్డిక సామాజికవర్గం ఏ ఒక్క పార్టీ సొత్తు కాదు

ఇచ్ఛాపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త



రెడ్డిక సామాజికవర్గం ఏ ఒక్కపార్టీ సొత్తుకాదని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి అన్నారు. ఇటీవల రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు చేసిన ప్రకటనను ఖండించారు. అన్ని పార్టీల్లో ఉన్న రెడ్డిక సామాజికవర్గాలు వైఎస్సార్‌పార్టీకి బలపరుస్తున్నట్లు లోకేశ్వరరెడ్డికి ఎవరైనా చెప్పారా అన్నారు. 130 గ్రామాల్లో సామాజిక వర్గం ఉండగా వారి అభిప్రాయ సేకరణ తీసుకోకుండా పది మంది సమావేశం పెడితే ఎలా అవుతుందని అన్నారు. సుమారు 70 వేల మంది రెడ్డిక సామాజికవర్గం ఉన్న నియోజకవర్గంలో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. చైర్మన్ పదవి చేపట్టి నాలుగేళ్లుగా ఏ రెడ్డిక కుటుంబానికైనా నిధులు కేటాయించి అందించారా అని ప్రశ్నించారు. ఇటువంటి ప్రచారాలు మానుకోవాలని చెప్పారు. సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, బోర రామ్మూర్తిరెడ్డి, పి.విశ్వనాధరెడ్డి, ఆశి సత్యంరెడ్డి, హరికృష్ణ, తదితరులు చెప్పారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్న కొత్తూరు ఎస్సై



కొత్తూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త

కొత్తూరు శివారులోని పారాపురం రిజర్వాయర్ గూనభద్ర దరిలో గల బ్రిడ్జిపై ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్సై మురపాక గోఇంద తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఎస్సై గోవింద అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గంలో ప్రయాణిస్తున్న వాహన చోదకులను నిలుపుదల చేసి తనిఖీలు చేపడుతూ ముఖ్యంగా ఆయా వాహనాలకు పెనాల్టీలు పెండింగ్ ఉన్నాయా లేదా పరిశీలించారు. పెనాల్టీలు ఉంటే తక్షణమే చలానా తీయాలని వాహన చోదకులకు సూచనలు అందించారు. లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాటు యువతపై ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు చేపట్టారు. అలాగే అతివేగంతో వాహనాలు నడిపే వారిపైన మరియు నిషేదిత సరుకులు అక్రమ రవాణా చేసే వారిపైన ప్రత్యేక నిఘా వేసినట్లు ఈ సందర్భంగా ఎస్సై గోవింద తెలిపారు. వాహన తనిఖీల్లో ఎస్సై ఎం.గోవింద వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

## జగనన్న కాలనీ పనులు ప్రారంభం

జలుమూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త



మండలంలోని లింగాలవలసలో జగనన్న కాలనీకి పనులు ప్రారంభించినట్లు గృహనిర్మాణ శాఖ పీడీ గణపతిరావు ఆదివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌బాలాజీ లాఠ్కర్ అధికారులకు ఆదేశాలు జారీచేసిన పిమ్మట తక్షణమే లింగాలవలసలో జగనన్న కాలనీ పనులు ప్రారంభించారు. రహదారుల నిర్మాణం, కాలువల నిర్మాణం, విద్యుత్, త్రాగునీరు కాలనీ వాసులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గృహనిర్మాణశాఖ ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యు ఇంజనీరు చైతన్య, ఎఇ ఎలక్ట్రికల్ వారణాశి వెంకటేశ్వరరావు, చల్లవానిపేట వైస్ సర్పంచ్ ప్రతినిధి చిన్నాల మురళి పాల్గొన్నారు.

## 62 మంద్యం బాటిళ్ల స్వాధీనం



నరసన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త

నరసన్నపేట మేజర్‌పంచాయతీ పరిధిలోని పెద్దపేటవీధిలో నిర్వహించిన దాడుల్లో జామి గోవిందరావు వద్ద 62 మద్యం బాటిళ్లు లభించాయని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ ఎఎస్ దొర తెలిపారు. బాటిళ్లను సీజ్ చేసి గోవిందరావును అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్సై సంధ్యారాణి, సిబ్బంది ఎస్.ధర్మరాజు, ఎస్.వి.రమణ, కె.ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త



మాజీ ప్రధాని, భారతరత్న, త్యాగశీలి, శాస్త్ర సాంకేతిక విధాత రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమం టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం బోరుభద్రలో ఆదివారం ఘనంగా జరిగింది. టెక్కలి నియోజకవర్గం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చింతాడ దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు పేడాడ పరమేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరు కాగా నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కోత మధుసూదనరావు, బోరుభద్ర గ్రామ సర్పంచ్ బుసకల అచ్చుమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను ఆయన దూరదృష్టిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అప్పిన వెంకటేశం కూడా ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని రాజీవ్‌గాంధీ సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం బోరుభద్ర గ్రామ మాజీ సర్పంచ్ చింతాడ సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హాజరైన ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## వంతెనల నిర్మాణం కొరకు వినతిపత్రం అందజేత



కోటబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త

మండలం కన్నెవలస, పాకివలస గ్రామాల దరి వంశధార ఎడమ కాలువపై ఉన్న వంతెనలు పూర్తిగా పాడైపోయాయని కొత్త వంతెనలు మంజూరు చేయాలని పలువురు వైసీపీ నాయకులు రాష్ట్రవిద్యాశాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ బొత్స సత్యన్నారాయణకు వినతిపత్రం అందజేశారు. వీరిలో చిన్నసాన సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య, జియ్యన్నపేట పంచాయతీ ప్రతినిధి బలగ సూర్యారావు, సచివాలయ కన్వీనర్ హనుమంతు దాలయ్య, నారాయణ తదితరులు ఉండగా ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

రణస్థలం, ఆగస్టు 20 ప్రభాతవార్త



దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో జెఆర్‌పురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొత్తకోట్ల సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రినాయుడు మాట్లాడుతూ టెలి కమ్యూనికేషన్, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అత్యున్నత మార్పులు చేసిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. దేశం, జాతీ ఐక్యత కోసం రాజీవ్‌గాంధీ ఎంతో పాటు పడ్డారన్నారు. అతి పిన్నవయస్సులో దేశ ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన రాజీవ్‌గాంధీ భారతదేశానికి, భవిష్యత్ తరాలు కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ కె లక్ష్మీ, కె జోగినాయుడు, మీసాల గణేష్, రమణ, వై సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు అంటే అంత చులకనా?

రేగిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త



నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం మినిమం టైం స్కేలు అమలు చేయాలని ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర కోశాధికారి జి.సింహాచలం, జిల్లా చైర్మన్ మజ్జి మహేశ్వరరావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీకాకుళం రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఎన్‌హెచ్‌ఎం జెఎసి జిల్లా ఉద్యోగుల రాష్ట్ర కోశాధికారి జె.సింహాచలం, జిల్లా చైర్మన్ మజ్జి మహేశ్వరరావుల ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో వారి ఉద్యోగ సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, మినిమం టైం స్కేల్ అమలు చేస్తామని, ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతస్థాయి అధికారులు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ప్రతినిధులతో చర్చల్లో ఒప్పందం మేరకు జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచుతూ ఆదేశాలు ఇవ్వడం, 9 రోజుల వ్యవధిలో వేతనాలు తగ్గిస్తూ జీఓ నెంబర్ 64 ఉత్తర్వులు ఇచ్చి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం, వైద్యఆరోగ్య శాఖ ఉన్నతస్థాయి అధికారులు మోసం చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెలా 1వ తేదీన చెల్లించాల్సిన జీతం నేటికి చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గమని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతామని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా జెఎసి అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి మురళీ, సాయిప్రసాద్ మాట్లాడుతూ ఒకే రకమైన అర్హతలు, నియామకపు విధానాలు ద్వారానియమించబడిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఒకే కేడర్, ఒకే జీతం అమలు చేయాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులుపై వివక్ష తగదని, కాంట్రాక్ట్ రెన్యువల్ పేరుతో అనేక షరతులు విధించడం సరైనది కాదని వాటిని సడలించాలని డిమాండ్ చేశారు. సమావేశానంతరం శ్రీకాకుకుళం జిల్లా ఆంధ్రప్రదేశ్ నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఆర్.సురేష్‌బాబు, జిల్లా చైర్మన్ మజ్జి మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జె.నిరూష, కోశాధికారిగా డిఎస్.సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డి.అప్పలనాయుడు, సుమలత, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా ఎల్.జి.ఎస్. శ్రీను, ఎం.స్వాతి, ఎస్.నగేష్‌లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం రిమ్స్ స్టాఫ్‌నర్సులు, యుపిహెచ్‌సి, డిఐసి, రెండవ ఎఎన్ఎంలు, ఆర్‌బిఎస్‌కె, పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఎహెచ్‌డిహెచ్, హాస్పిటల్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





## రానున్న ఎన్నికల్లోను రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీదే హవా

### -అఖండ ఆంధ్ర ప్రజానీకం మొత్తం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంటే
### -పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్

ఆముదాలవలస, ఆగస్టు 20 ప్రభాతవార్త



ఎన్నికలు ఏవి అయినప్పటికీ విజయ దుందుభి మోగించడంలో వైఎస్సార్‌సీపీ ముందంజలో నిలవడం ఖాయమని మరోమారు రుజువైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. శనివారం జరిగిన పంచాయతీ ఉప ఎన్నికలు ఫలితాలే దీనికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కార్ సంక్షేమ రాజ్య యుగపురుషునిగా నిలిచారన్నారు. ప్రజాభీష్టం మేరకే పరిపాలన సాగిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిస్తున్న అతని పరిపాలన ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోను రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ హవా కొనసాగుతుందని ఆయనతేల్చి చెప్పారు. రాష్ట్రంలోని పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల్లో అధికార వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. అత్యధిక స్థానాల్లో వైఎస్సార్ సీపీ మద్ధతుదారులు విజయం సాధించారన్నారు. సిఎం జగన్ సంక్షేమ పాలనకు మద్ధతుగా ప్రజలు వైఎస్సార్‌సీపీ మద్ధతుదారులకు ఘన విజయం అందించారన్నారు. రాష్ట్రంలో మొత్తం 66 గ్రామాల్లో ఎన్నికలు జరిగాయని, వాటిలోని 30 సర్పంచ్ పదవులు ఏకగ్రీవమై వైఎస్సార్ సీపీ మద్ధతుదారుల గెలుపు సాధించారన్నారు. మిగిలిన 34 సర్పంచ్ పదవుల ఎన్నికల్లో 23 చోట్ల వైఎస్సార్‌సీపీ మద్ధతుదారులు విజయకేతనం ఎగురవేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 1,062 వార్డుల్లో 63 స్థానాల్లో ఎన్నికలు జరగకపోగా ఎన్నికలు జరిగిన 243 వార్డుల్లో 149 వైఎస్సార్‌సీపీ మద్ధతుదారులు విజయం సాధించడం గొప్ప విశేషమన్నారు. ఏకగ్రీవాలతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 810 చోట్ల వైఎస్సార్ సీపీ వార్డులను కైవసం చేసుకుందన్నారు. తాజా ఎన్నికల్లో ప్రజలు టీడీపీ మద్ధతుదారులను ప్రజలు చిత్తుగా ఓడించడంతో ప్రజా మద్ధతు ఆ పార్టీకి ఏ మేరకు ఉందో అవగతం చేసుకోవాలన్నారు. సిఎం జగన్ సంక్షేమ పాలనకు ఓటేసిన ప్రజలు ఎన్నికలు ఏవైనా వైఎస్సార్ సీపీ ప్రజా మద్ధతుకు తిరుగులేదని మరోసారి నిరూపితమైందన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విజ్ఞులైన ఓటర్లు భవిష్యత్తు ఎన్నికల్లోనూ ఇదే పంథాలో వ్యవరించాలని సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, గురుగుబెల్లి నీలారావు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.లక్ష విలువ చేసే ఫ్రీజర్ బాక్స్ రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేత

రాజాం, ఆగస్టు 20 ప్రభాతవార్త




రాజాం పట్టణంలో ఆదివారం జెసి క్లబ్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువ చేసే ఫ్రీజర్ బాక్స్‌ను ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ చైర్మన్ కొత్త సాయి మరియు పింకి చైతన్యకుమార్‌కు ప్రెసిడెంట్ బదిరి బాబు, వైస్ ప్రెసిడెంట్ పాలవలస శ్రీనివాసరావు, సెక్రటరీ శెట్టి పోలారావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. రాజాం పట్టణ ప్రజలకు ఈ ఫ్రీజర్ బాక్స్ ఎంతో అవసరం మరియు ఉపయోగకరంగా ఉంటుందని అందుకు జెసి క్లబ్ యాజమాన్యం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నందుకు స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి క్లబ్ యాజమాన్య డైరెక్టర్స్ గంధవరపు వెంకటరావు(బాబు), నారాయణరావు, శ్రీనివాసరావు, బీవీ అచ్యుత్‌కుమార్, కృష్ణమూర్తి, సభ్యులు చీమకుర్తి మోహనరావు, డాక్టర్ కూర్మినాయుడు, డాక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## మహాశక్తితో మహిళల భవిష్యత్తు గ్యారెంటీ

కోటబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో భాగంగా మహిళలకు ముఖ్యంగా మహాశక్తితో మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ అని టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు మరియు హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. ఆదివారం మండలం పట్టుపురం గ్రామంలో మహిళ చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి ప్రతి స్త్రీకి నెలకు 1500రూపాయలు, తల్లికివందనం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి 15వేల రూపాయలు, దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ మండల అధ్యక్షుడు తర్ర రామకృష్ణ, మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు, మహిళా ప్రతినిధులు దేవాది సింహాద్రి, వాన లక్ష్మి, బెండి అన్నపూర్ణ, బాడాన రమణమ్మ, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలు

నందిగాం, ఆగస్టు 20 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో బాడీకేర్ ఫిట్‌నెస్ జిమ్ కోచ్ భాస్కర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పవర్ లిఫ్టింగ్‌పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా పోటీలో 50మంది పవర్ లిఫ్టర్స్ పాల్గొనగా గెలుపొందిన పవర్ లిఫ్టర్స్ మొదటి చాంపియన్ వై.సతీష్, రెండవ చాంపియన్ శ్రీకాంత్‌రెడ్డి, మూడవ చాంపియన్ హనీష్‌రెడ్డికి మెడల్స్ మరియు షీల్డ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోఎన్.జోగారావు మల్లి, వేణురెడ్డి, సోము, గౌతమ్, జీవి వంశీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు శ్రీకాకుళం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

### అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పలాస

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 28-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

### 'వార్త' కార్యాలయము

బైపాస్ జంక్షన్, ఆంజనేయస్వామి గుడి ఎదురుగా... శ్రీకాకుళం
బ్యూరో ఇన్‌చార్జ్ సెల్‌నెంబర్ : 8523837259
సర్కులేషన్ ఇన్‌చార్జ్ సెల్‌నెంబర్ : 9848997281



## ఆసియాకప్ ప్రెజెంటర్‌గా మయంతి లాంగర్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ప్రెజెంటర్స్ జాబితాను బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ ప్రకటించింది. ఈనెల 30నుంచి సెప్టెంబరు 17 వరకూ జరిగే ఈ మెగా టోర్నీకి ఐదుగురు ప్రెజెంటర్స్‌ను స్టార్‌స్పోర్ట్స్ ఎంపికచేసింది. వివరాలను ఆదివారంప్రకటించింది హాట్ యాంకరఖ్స్ మయంతి లాంగర్, జైనాబ్ అబ్బాస్, జైతి ఖేరాతోపాటు జ.తిన్ సప్రు, తాన్య తివారీలకు ఛాన్స్ ఇచ్చింది. బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ కోడలు అయిన మయంతి లాంగర్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. అమె ఆందానికి కోట్లల్లోనే ఫ్యాన్స్ ఉన్నారు. మాజీ క్రికెటర్ సతీమణి అయిన మయంతిలాంగర్ తనకామెంట్రీతో స్టార్ స్పోర్ట్స్ యాంకర్‌గా ప్రీ, పోస్ట్‌మ్యాచ్‌షోలో తనదైన యాంకరింగ్‌తో ఒక విప్లవం సృష్టించింది. గత ఐపిఎల్‌సీజన్‌లో మగబిడ్డకు జన్మనివ్వడంతో ఫ్యాన్స్‌కు దూరం అయింది. ఈ ఏడాదిజరిగిన ఐపిఎల్‌లో మళ్లీ హోస్ట్‌గా పునరాగమనం చేసింది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మయంతి చాలా సన్నబడింది. 19885 ఫిబ్రవరి 8న ఢిల్లీలోజన్మించిన మయంతి స్థానిక హిందూ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసింది. పీజీ చేస్తుండగానే జీస్పోర్ట్స్‌లో యాంకర్‌గా అవకాశం వచ్చింది.

# ఐపిఎల్24కు ఎన్నికల షాక్

### టోర్నీ నిర్వహణకు మూడుదేశాలు ప్రత్యామ్నాయాలు

**ముంబయి:** దేశంలోక్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్‌కు ఉన్న ఆదరణ ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 16 లీగ్‌లు విజయవంతంగా నిర్వహించిన ఐపిఎల్ యాజమాన్యం ఇపుడు రానున్న ఐపిఎల్ 2024ను ఎక్కడ నిర్వహించాలన్నది చర్చిస్తోంది. వచ్చే ఏడాది భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఐపిఎల్ 17వ సీజన్‌ను ఎక్కడ నిర్వహించాలన్న సమస్య వస్తోంది. ఎన్నికల నేపథ్యంలో భారత్‌లోనిర్వహించడం సాధ్యమయ్యేపనికాదు. దుబాయ్‌లోనా లేక మరెక్కడయినా నిర్వహిస్తారా అన్నది తేలాల్సి ఉంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌మేనెలల్లోనే ఎన్నికలు జరిగే వీలుంది. ఎన్నికల సమయంలో ఐపిఎల్‌మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరం అవుతుంది. 2009లో మ్యాచ్‌లు ఎన్నికల తరుణంలో ఐపిఎల్‌లో దక్షిణాఫ్రికా వేదికగా నిర్వహించారు. 2014లో కొన్ని మ్యాచ్‌లు యుఎఇలో కూడా నిర్వహించారు. మిగిలిన వాటిని భారత్‌లోనే నిర్వహించారు. ఇక వచ్చే ఏడాదిజూన్‌ఖుంచి టి20 ప్రపంచకప్, అమెరికా వెస్టిండీస్ సంయుక్త వేదికల్లో జరుగుతుంది. ఇంగ్లండ్‌జట్టు భారత పర్యటనలోభాగంగా చివరి టెస్టు మార్చి 11న ముగుస్తుంది. ప్రపంచకప్ ప్రారంభానికి కనీసం రెండువారాలముందునే ఐపిఎల్‌ను ముగించాలని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో మార్చి 22న ఐపిఎల్ 176వ సీజన్‌నుప్రారంభించి మే 12లేదా మే 19న ముగించాలనిప్రణాళికలు రచిస్తున్నారు. ఇది జరిగితేనే టి20 ప్రపంచకప్ ఐపిఎల్‌లకుమధ్య అడ్డంకులు లేకుండా ఉంటుంది. ఆటగాళ్లకు కూడా తగిన విశ్రాంతి లభిస్తుంది. 2009లో లీగ్‌ను దక్షిణాఫ్రికాలోనిర్వహించారు. 2014లో కొన్నింటిని యుఎఇలో నిర్వహించారు. ఇపుడు బిసిసిఐకి ఈ రెండుదేశాలతోపాటు శ్రీలంకకూడా ప్రత్యామ్నాయంగా కనిపిసెట్టింది. అయితే ఫ్రాంచైజీలకు ఆర్థికభారం మెండుగా ఉంటుంది. ఐపిఎల్ సుమారు రెండునెలలపాటు జరుగుతుంది. కానీ ఈసారి 45రోజుల్లోనే ముగించేలా ప్లాన్‌చేస్తున్నారు. వీలైనన్ని డబుల్‌హెడర్‌మ్యాచ్‌లు షెడ్యూలుకు ఐపిఎల్ మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.





## ఫిఫా మహిళా విజేతగా స్పెయిన్

**న్యూఢిల్లీ:** ఫిఫా మహిళల ఫుట్‌బాల్‌ప్రపంచకప్ 2023 టోర్నీలో స్పెయిన్‌జట్టు విశ్వవిజేతగా నిలిచింది. సిడ్నీ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను 1-0 గోల్స్ తేడాతో మట్టికరిపించి తొలిసారి జగజ్జేతగా నిలిచింది. మ్యాచ్ 20వ నిమిషంలో ఓల్గా క్యార్‌మోనా అద్భుతమైన గోల్‌చేసి స్పెయిన్‌ను గెలిపించింది. ఈ మ్యాచ్‌లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ తమ స్థాయి మేర రాణించలేక ఓటమి పాలయింది. ప్రపంచ కప్ ఫైనల్‌కు తొలిసారి అర్హత సాధించిన స్పెయిన్ టైటిల్‌గెలిచి రికార్డుసాధించింది. మరోవైపు ఇంగ్లండ్‌కు కూడా ఇదే తొలిఫైనల్ కావడం విశేషం. కెప్టెన్ ఓల్గా క్యార్‌మోనా సెమిఫైనల్‌లోను, ఫైనల్‌మ్యాచ్‌ల్లో ఒక్కో గోల్‌చేసి స్పెఇయన్‌ను గెలిపించింది. సెమీఫైనల్‌లోచేసిన గోల్ ఓల్గా క్యార్‌మోనాకు అంతర్జాతీయ కెరీర్‌లో తొలిగోల్‌కావడం విశేషం.

## వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లకు భద్రతపై మీనమేషాలు

### చేతులెత్తేసిన హైదరాబాద్ పోలీసులు.. బిసిసిఐకి హెచ్‌సిఎ సమాచారం

**హైదరాబాద్:** భారత్ వేదికగా వచ్చే అక్టోబరు ఐదునుంచి ప్రారంభం కానున్న వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లను నిర్వహించడం కష్టం అని హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్‌కు పోలీసులు పసమాచారం ఇచ్చారు. ఐదురోజుల వ్యవధిలోనే మూడు మ్యాచ్‌లునిర్వహించడం ముఖ్యంగా 9,10 తేదీల్లో బ్యాక్‌టు బ్యాక్‌మ్యాచ్‌లకు భద్రత కల్పించడం కష్టం అవుతుందని హైదరాబాద్‌పోలీసులు హెచ్‌సిఎ దృష్టికి తీసుకెళ్లారు. అదే విజ్ఞప్తిని హెచ్‌సిఎ బిసిసిఐదృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాద్ వేదికగా అక్టోబరు ఆరున పాకిస్థాన్ నెదర్లాండ్స్, అక్టోబరు 9న న్యూజిలాండ్‌నెదర్లాండ్స్, అక్టోబరు పదిన పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్యమ్యాచ్‌లున్నాయి. స్వల్ప వ్యవధిలోనే మ్యాచ్‌లకు పూర్తిస్థాయి భద్రత కల్పించడం కష్టంగా మారుతుందని పోలీసులు చెప్పారు. తొలుతప్రకటించిన షెడ్యూలు ప్రకారం అయితే మ్యాచ్‌లమధ్య గ్యాప్ వీలైనంతగా ఉంది. అయితే భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌ను ఒకరోజు ముందు నిర్వహించాలని నిర్ణయించడంతోనే సమస్యలు వచ్చాయి. అక్టోబరు 12న జరపాలని భావించిన పాక్ శ్రీలంక మ్యాచ్‌ను అక్టోబరు పదిన నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇది అసలు సమస్యకు కారణం అయింది. భద్రతా సమస్యపై హైదరాబాద్‌పోలీసులు హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిపై బిసిసిఐ, ఐసిసి ఏవిధంగా స్పందిస్తాయో వేచిచూడాల్సిందే. మ్యాచ్‌ల రీషెడ్యూలుపైనే ఇపుడు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మ్యాచ్‌ల టికెట్లకోసం రిజిస్ట్రేషన్‌ప్రక్రియ ఇప్పటికే బిసిసిఐ ప్రారంభించింది. మూడు వరల్డ్‌కప్‌మ్యాచ్‌లకు హైదరాబాద్ వేదిక కాన్ను నేపథ్యంలో తక్కువ వ్యవధిలో మూడు మ్యాచ్‌లకు భద్రత కల్పించలేమని హైదరాబాద్‌పోలీస్, ఇటు హెచ్‌సిఎలు కూడా స్పందించడంపై ఇపుడు బిసిసిఐ నిర్ణయం కీలకం కానుంది.




## రాంచి వ్యవసాయ క్షేత్రంలో ధోనీ సేద్యం



**రాంచి:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తనకు నచ్చినపని చేసేందుకు వెనుకంజవేయడు. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినతర్వాత అనేక వ్యాపారాలుచేసిన ధోనీ సతీమణిసాయంతో అన్ని రంగాల్లోకి వెళ్లాడు. చివరకు సినిమారంగంతోపాటు వ్యవసాయం కూడా వదిలిపెట్టలేదు. తనకున్న 40 ఎకరాల ఫామ్‌హౌస్‌లో వ్యవసాయం చేయడంప్రారంభించాడు. స్వయంగా తానే పొలం దున్నాడు. కడక్‌నాథ్‌కోళ్లపెంపకం, డైయిరీ,స్ట్రాబెర్రీ,కాలిఫ్లవర్, వరి వంటి పంటలను పండించిన ధోనీ వ్యవసాయం అలాగే కొనసాగిస్తున్నాడు. వ్యవసాయంపై ఉన్న మక్కువతోనే ఈ పనిచేస్తున్నట్లు ధోనీ స్వయంగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. చిన్నప్పటినుంచి వ్యవసాయం చేసేవారిని చూస్తూ పెరిగానని, మొక్కలు, చెట్లు అంటే ఎంతో ఇష్టమని చెప్పాడు. కరోనాతో చాలా సమయం లభించిందని, అప్పటికే రాంచీలో 40 ఎకరాల భూమి ఉందని, అందులో నాలుగైదు ఎకరాల్లో మాత్రమే వ్యవసాయం చేసేవారని కరోనా సమయంలో దొరికిన సమయం పూర్తిగా వ్యవసాయానికి కేటాయించానని అన్నాడు. వ్యవసాయంలో ఓనమాలు నేర్చుకుని ఇపుడు 40 ఎకరాల్లో పంటలు పండిస్తున్నట్లు ధోనీ చెప్పుకొచ్చాడు.



## ఆసియా వర్సిటీ పోటీల్లో స్వప్నికకు గోల్డ్

**హైదరాబాద్:** అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌పోటీల్లో తెలంగాణ అమ్మాయి రంగు విరించి స్వప్నిక స్వర్ణపతకం సాధించింది. షార్జాలో జరిగిన ఏసియన్ యూనివర్సిటీ కప్ టోర్నీలో స్వప్ననక ఈ ఘనత సాధించింది. జగిత్యాల జిల్లాలోని ధర్మపురికి చెందిన స్వప్నిక జూన్‌లో రాంచీలో జరిగిన ఆలిండియా వర్సిటీ పవర్‌లిఫ్టింగ్‌పోటీల్లో ట్యాలెంట్‌చూపించింది. ఏసియా యూనివర్సిటీ టోర్నీకి ఎంపికయింది. భారత్ తరపున ఐదుగురు పాల్గొనగా స్క్వాడ్, బెంచ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్ అనే మూడు విభాగాల్లో స్వప్పిక సత్తాచాటింది. మూడు విభాగాల్లో వేరువేరుగా గోల్డ్ మెడల్స్ సాధించింది. క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్‌లోకూడా గోల్డ్ కొట్టేసింది. స్వాప్నిక ధర్మపురి ఎస్సారార్ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతోంది.

# 4 బ్యాంకులకు ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశంలోనే కేంద్ర బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 4 బ్యాంకులకు షాకిచ్చింది. నిబంధనల



అతిక్రమణ ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఆర్డినెన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీ ప్రారంభిక సహకారి బ్యాంకు, విశ్వనాథ్ రావు పాటిల్ ముర్గుడ్ సహకారి బ్యాంకు, శిబ్‌పూర్ కోఆపరేటివ్ బ్యాంకు, చిప్లున్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు అనే వాటిపై ఆర్‌బిఐ జరిమానా విధించింది. ఆర్డినెన్స్ ఎక్విప్‌మెంట్ ఫ్యాక్టరీ ప్రారంభిక సహకారి బ్యాంకుపై ఆర్‌బిఐ రూ.3 లక్షల జరిమానా వేసింది. కాన్పూర్ కేంద్రంగా ఈ బ్యాంకు సేవలు అందిస్తోంది. ఈ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కన్న ఎక్కువ వడ్డీ అందిస్తోంది. సూపర్‌వైజరీ యాక్షన్ ఫ్రేమ్‌వర్క్ రూల్స్‌ను ఈ బ్యాంకు అతిక్రమించిందని ఆర్‌బిఐ తెలిపింది. అలాగే విశ్వనాథ్ రావు పాటిల్ ముర్గుడ్ సహకారి బ్యాంకుపై అయితే రూ.లక్ష జరిమానా పడింది. మహారాష్ట్ర కేంద్రంగా ఈ బ్యాంకు సేవలు అందిస్తోంది. ఎక్స్‌పోజర్ నామ్స్ అండ్ స్టట్యుటరీ అదర్ రిస్ట్రిక్షన్స్ రూల్స్ అతిక్రమించడం ఇందుకు కారణం. అవసరాల కోసం కస్టమర్లకు రుణాలు జారీచేయడం వల్ల బ్యాంకు రూల్స్‌ను బ్రేక్ చేసింది. ఇక శిబ్‌పూర్‌కోఆపరేటివ్ బ్యాంకుపై రూ.10 వేల జరిమానా విధించింది. ఇంటర్ బ్యాంకు ఎక్స్ పోజర్ నిబంధనల అతిక్రమణ వల్ల ఈ బ్యాంకుకు జరిమానా పడింది. అలాగే చప్లున్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుపై రూ.2లక్షల జరిమానాపడింది. లిమిట్‌కు మించి ఈ బ్యాంకు గోల్డ్ లోన్స్ జారీచేసింది. అందుకే జరిమానా పడింది. అంతేకాకుండా సేవింగ్స్ బ్యాంకు అకౌంట్లపై మినిమమ్ బ్యాలెన్స్ కలిగి లేకపోవడం వల్ల ఈబ్యాంకు ఫిక్స్‌డ్‌రేటుతో ఛార్జీలువసూలు చేసింది. ఇది కూడా రూల్స్‌ను బ్రేక్‌చేయడమే. అందుకే ఆర్‌బిఐ ఈరూల్స్ అతిక్రమణ నేపథ్యంలో పెనాల్టీ వేసింది. కాగా ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు బ్యాంకులపనితీరును గమనిస్తూ వస్తుంది. ఏమైనా తప్పులు జరిగితే ఇలా పెనాల్టీ విధిస్తుంది.

## పెట్టుబడుల విత్‌డ్రాతో భారీ రాబడులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఈ యేడాది పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు ఆశాజనకంగా లేవని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ రంగ ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రక్రియ ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడం ఇందుకు కారణమని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ఐడిబిఐ బ్యాంకు, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, లాజి స్టిక్స్ సంస్థ కంటెయినర్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియాలలో వాటా విక్రయ ప్రక్రియ వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే ఉండే అవకాశం ఉంది. పెట్టుబడుల ఉపసంహరణ ప్రయత్నాలు నెమ్మదించాయని, ఐడిబిఐ బ్యాంకు విక్రయంలో జాప్యం కారణంగా అనుకున్న ఆదాయం రాలేదని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఐడిబిఐ బ్యాంకులో వాటావిక్రయం ద్వారా దాదాపు రూ.15వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావించింది. దీంతో పాటు కాంకర్, షిప్పింగ్ కార్పొరేషన్‌లలో వాటా విక్రయంలో కూడా ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొంటోంది. దానివల్ల మొత్తం పెట్టుబడుల ఉపసంహరణ ఆదాయంపై ప్రభావం చూపుతోంది. పెద్ద వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణలు ఏమీ ఉండక పోవచ్చు. చిన్న మొత్తంలో ఇప్పటికీ జరుగుతున్నాయి. డివిడెండ్ల ద్వారా ఆదాయాన్ని పొందడంపై దృష్టిసారించినట్లు అధికారి పేర్కొన్నారు. కాగా ఇప్పటి వరకు ప్రభుత్వం డివిడెండ్లతో సహా మొత్తం రూ.1,917 కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ నుంచి వచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.51వేల కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను నిర్దేశించింది.




## ఆఫీసులకు రాకుంటే ఇక ఇంటికే..మెటా వార్నింగ్

**వాషింగ్టన్, ఆగస్టు 20:** కరోనా సమయంలో మొదలైన వర్క్ ఫ్రమ్ హోం వాతావరణం నుంచి ఇంకా కొందరు ఉద్యోగులు బయటకు రావడం లేదు. వారానికి మూడు రోజులు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని ఇప్పటికే పలు సంస్థలు సూచిస్తున్నా పట్టించుకోవడం లేదు. దాదాపు అన్ని కంపెనీల్లో ఇలాంటి పరిస్థితే నెలకొంది.




ఈ నేపథ్యంలో మార్క్ జుకర్ బర్గ్‌కు చెందిన మెటా సంస్థ ఉద్యోగులకు వార్నింగ్ ఇంచ్చింది. వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాలని సూచించింది. ఒకవేళ నియామవళిని ఉల్లంఘిస్తే ఇంటికెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. సెప్టెంబరు 5 నుంచి వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వచ్చి పనిచేయాల్సిందేనని ఉద్యోగులకు జారీచేసిన నోటీసులో మెటా పేర్కొంది. ఒకవేళ పదే పదే నియమాలను ఉల్లంఘిస్తే ఉద్యోగాలు తొలగిపోయే ప్రమాదమూ ఉంటుందని హెచ్చరించింది. కార్యాలయాలకు వస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయాలని మేనేజర్లకు సూచించింది. ఉద్యోగుల మధ్య బంధాలు బలోపేతం చేయడానికి, టీమ్ వర్క్‌కు ఈ నిర్ణయం దోహదపడుతుందని నోటీసులో పేర్కొంది. అయితే ఈ నిర్ణయం నుంచి రిమోట్ ఉద్యోగులను మెటా మినహాయించింది. ఆఫీసులో ఉంటూ పనిచేస్తేనే మంచి పురోగతి సాధించగలుగుతాం. ఇంట్లో ఉంటూ వర్క్ చేసే వారి కంటే ఆఫీసుకు వచ్చి పనిచేసే వారే మంచి ఫలితాలను పొందుతున్నారు అని జుకర్‌బర్గ్ గతంలోనే ఓ సందర్భంలో ఉద్యోగులతో అన్నారు.

## ఎసిసి బ్యాటరీ మార్కెట్ 50% వార్షిక వృద్ధి: సిఐఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశీయంగా అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి) బ్యాటరీ డిమాండ్ 2030 నాటికి యేటా 50 శాతం వృద్ధితో 220 గిగావాట్ అవర్‌కు పెరుగుతుందని అంచనా. స్థానికంగా బ్యాటరీ తయారీ పరిశ్రమ అభివృద్ధ చెందుతుండడం, పటిష్టమైన స్థానిక సరఫరా వ్యవస్థ ద్వారా వృద్ధికి మద్దతు లభిస్తుందని సిఐఐ తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలకు బ్యాటరీ కీలకమైన ముడిసరుకు. మెరుగైన పనితీరు కలిగిన ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధికి బ్యాటరీ టెక్నాలజీ మరింత పురోగతి సాధించిన కీలకమని ఫ్యూచర్ మొబిలిటీపై సిఐఐ జాతీయ కమిటీ చైర్మన్ విపిన్ సోంధీ అన్నారు. భారత్ స్థానిక బ్యాటరీ ముడి పదార్థాలు, తయారీ సెట్-అప్‌ను బలోపేతం చేయడమే కాకుండా ఈ విభాగంలో చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కొనేందుకు అధిక-నాణ్యత, వినూత్న బ్యాటరీ పదార్థాల సరఫరాదారుగా ప్రపంచానికి తెలియ చేయాలని ఆయన పేర్కొన్నారు.



## వాణిజ్యం

## కిసాన్ క్రెడిట్ కార్డుదారులకు గుడ్‌న్యూస్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఆర్‌బిఐ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బిఐహెచ్) ప్రవేశపెట్టిన పిటిపిఎఫ్‌సి (పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫాం ఫర్ ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్) ప్లాట్‌ఫాం కింద ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు రెండు కొత్త రుణ సాధనాలను అందుబాటులోకి తెచ్చింది. దీని కింద రూ.1.6 లక్షల వరకు పరిమితితో కిసాన్ క్రెడిట్ కార్డులు (కెసిసి) లఘు, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్‌ఎంఇ) రూ.10 లక్షల వరకు రుణాలను అందించనుంది. కెసిసిలను పైలట్ ప్రాతిపదికన ముందుగా మధ్యప్రదేశ్‌లో ప్రవేశపెట్టనుంది. వీటిని పూర్తిగా డిజిటల్‌గానే జారీ చేయనున్నామని, కస్టమర్లు ప్రత్యేకంగా ఏ డాక్యు మెంట్లను సమర్పించాల్సిన అవసరం లేదని యాక్సిస్ బ్యాంకు డిప్యూటీ ఎండి రాజీవ్ ఆనంద్ తెలిపారు. పాన్ ధృవీకరణ, ఆధార్ ఇకెవైసి, ఖాతా అగ్రిగేటర్ డేటా, స్థల రికార్డులు మొదలైనవన్నీ పిటిపిఎఫ్‌సి ప్లాట్‌ఫాంలో అధికారికంగా అందుబాటులో ఉండడం వల్ల రుణాల మంజూరీ వేగవంతం కాగలదని పేర్కొన్నారు.

రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు అధిక వడ్డీరేట్లతో అప్పులు చేయకుండా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తాయి కిసాన్ క్రెడిట్ కార్డులు. భారత ప్రభుత్వం 1998లో రైతుల కోసం ఈ కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని స్వల్పకాలిక అధికారిక రుణాన్ని అందించే లక్ష్యంతో ప్రారంభించింది. వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో రైతులు, అవసరమైన పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చులకు స్వల్పకాలిక రుణాన్ని పొందొచ్చు.



## కొత్తగా 50వేల కొలువులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** త్వరలో పండుగ సీజన్ ప్రారంభం కానుంది. ఈ తరుణంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బిఎఫ్‌ఎస్‌ఐ) రంగాలు ఇప్పటికే క్రెడిట్ కార్డు అమ్మకాలు, పర్సనల్ ఫైనాన్స్ అండ్ రిటైల్ బీమాలలో పెరుగుదలను ఆశిస్తున్నాయి. దీంతో కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని నివేదికలు చెబుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ యేడాది ద్వితీయార్థంలో దాదాపు 50 వేల తాత్కాలిక ఉద్యోగాలు రానున్నట్లు అంచనా వేస్తున్నారు. సంస్థలు కూడా కొత్త ఉద్యోగులను చేర్చుకోవడానికి ఆసక్తిచూపుతున్నాయి. మునుపటి యేడాది కంటే కూడా ఈ సారి ఈ రంగాల్లో ఉద్యోగాలు 15శాతం పెరగనున్నట్లు తెలుస్తోంది. క్రెడిట్ కార్డ్ లావాదేవీలు పెరగడం, పర్సనల్ ఫైనాన్స్ అప్లికేషన్లు పెరగడమే కాకుండా రాబోయే 5లేదా 6 నెలల్లో డైనమిక్ జాబ్ మార్కెట్‌కు సిద్ధంగా ఉన్నామని టీమ్‌లీజ్ సర్వీస్ వైస్ ప్రెసిడెంట్ వెల్లడించారు. పండుగ సీజన్‌లో తాత్కాలిక ఉద్యోగుల డిమాండ్ అహ్మదాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతా వంటి టైర్1 నగరాల్లో మాత్రమే కాకుండా టైర్ 2 అండ్ టైర్ 3 నగరాలైన కొచ్చి, వైజాగ్, మధురై, లక్నో, చండీగఢ్, అమృత్‌సర్, భోపాల్, రాయ్‌పూర్‌లలో కూడా ఎక్కువగా ఉండనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.